
www.andhrajyothy.com srikakulam

ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY

శ్రీకాకుళం 16

బుధవారం 9 ఆగస్టు 2017




సదస్సుకు వస్తున్న మహిళా రైతు

సాగులో నూతన పద్ధతులు అవలంబించడం... యాంత్రీకరణ, సేంద్రియ ఎరువుల వాడకంతో మెరుగైన దిగుబడులు సాధించడం... వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చుకునే ప్రయత్నం... ఎంతో ముఖ్యమని కలెక్టర్ ధనుంజయరెడ్డి జిల్లా రైతులకు పిలుపునిచ్చారు 'ఏబీఎన్-ఆంధ్రజ్యోతి', జిల్లా వ్యవసాయ శాఖ, ఆత్మ ఆధ్వర్యంలో మంగళవారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో నిర్వహించిన రైతు సదస్సులో ఆయన మాట్లాడారు. పుష్కలంగా ఉన్న జల వనరులను సద్వినియోగం చేసుకుని...అధిక దిగుబడులు సాధించడంలో గోదావరి జిల్లాల స్థాయికి ఇక్కడి రైతులు చేరుకోవాలని కలెక్టర్ ఆకాంక్షించారు. భారీగా తరలివచ్చిన రైతులకు సాగులో ఆధునిక మెలకువలను నిపుణులు వివరించారు.



వేదికపై కలెక్టర్ ధనుంజయరెడ్డి, ఎమ్మెల్యే గుండ లక్ష్మీదేవి, డీసీసీబీ చైర్మన్ దోల జగన్, వ్యవసాయశాఖ జేడీ రామారావు, 'ఆంధ్రజ్యోతి' బ్రాంచ్‌మేనేజర్ సోమశంకరరావు తదితరులు



యంత్రమే.. మంత్రం!

(శ్రీకాకుళం, ఆంధ్రజ్యోతి)

ఆరుగాలం శ్రమించే అన్నదాతకు ఏటా అప్పులే మిగులుతున్నాయి. గుండె బరువై బతుకుభారమై ప్రకృతి వైపరీత్యాలకు చిక్కి అలసిపోతున్నాడు. స్వేదం చిందించి సేద్యం చేస్తున్నా నిరాశ, నిస్పృహే కనిపిస్తోంది. ఈ తరుణంలో అన్నదాతకు అండగా నిలిచి... సాగులో సరికొత్త విధానాలు వివరించి... వ్యవసాయాన్ని లాభాలబాట పట్టించడం ఎలాగో దిశానిర్దేశం చేసేందుకు - మిగతా 14లో

- అధిక దిగుబడిపై దృష్టి పెట్టండి
- వచ్చే ఏడాదికి జిల్లాలో రెండు పంటలు
- గోదావరి జిల్లాల స్థాయికి సిక్కోలు ఎదగాలి
- కలెక్టర్ ధనుంజయరెడ్డి
- 'ఏబీఎన్-ఆంధ్రజ్యోతి' రైతు సదస్సు విజయవంతం
- భారీగా తరలివచ్చిన రైతులు
- సాగుపై అవగాహన కల్పించిన నిపుణులు


హాజరైన అధికారులు, రైతులు


ట్రాక్టర్‌పై కలెక్టర్ ధనుంజయరెడ్డి

ఆక్సిజన్ అందించడమే తప్ప హాని తలపెట్టని పచ్చని చెట్టులాంటి మనస్తత్వం. పాపం...పుణ్యం... ప్రపంచ మార్గం తెలియని తత్వం... ప్రకృతితో మమేకం. నిలువెత్తు అమాయకత్వం. ఐకమత్యమే బలంగా సాగే పయనం... విశిష్ట సంప్రదాయాల సమాహారం... విభిన్న కళల వినూత్న ప్రపంచం... అక్కున చేర్చుకొని అనాదిగా ఆదరిస్తున్న అడవి తల్లిపై వీడని మమకారం... అచ్చమైన పల్లెటూళ్లకు ఆలవాలం... ఇదీ ఆదివాసీల జీవన చిత్రం.



మనసులు మకరందం... మనుషులు బంగారం

నేడు ఆదివాసీల దినోత్సవం 2లో



పోలీస్ పహారాలో...

- వంశధార పనులు ప్రారంభం
- ప్రత్యేక డ్రోన్‌తో పర్యవేక్షణ

6లో


కుళ్లిన కోడి గుడ్ల సొన



బాబోయ్ కేక్!

అద్దాల వెనుక అందమైన రంగుల్లో మెరిసిపోయే కేకులు... మన ఆరోగ్యాన్ని హరిస్తున్న విష గుళికలు. బేకరీల నిర్వాహకుల మోసాలకు ప్రతీకలు. నిత్యం వందల మంది కేకుల రూపంలో అనారోగ్యాన్ని కొని తెచ్చుకుంటున్నారు. పిల్లల ప్రాణాలను పణంగా పెడుతున్నారు. బేకరీలకు రూ.లక్షల్లో ఆదాయాన్ని సమకూరుస్తూ... తమంత తాముగా జనం విషవలయంలో చిక్కుకుంటున్నారు. కేకుల తయారీలో కుళ్లిన కోడిగుడ్లను వాడుతున్నట్టు అధికారుల దాడుల్లో వెల్లడి కావడం...విస్తుగొల్పుతోంది.

(అరసవల్లి)

ఆరోగ్యమే మహాభాగ్యం... ప్రస్తుత రోజుల్లో ఆరోగ్యం కోసం చాలా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. అయితే ఆహార పదార్థాల కల్తీని నియంత్రించడంలో మాత్రం చకితిల పడుతున్నారు. పైకి నాణ్యత కలిగిన పదార్థాలుగా కనిపిస్తున్నా....వాటి తయారీ తెలిస్తే అటువైపు చూడటానికి కూడా వెళ్లరు. ప్రస్తుతం పుట్టిన రోజు, పెళ్లి రోజు, చిన్న చిన్న పార్టీలు, ఏదైనా శుభకార్య క్రమమైతే ముందుగా గుర్తొచ్చేది కేక్. జనాదరణ చూసి రకరకాల కేక్‌లు అందుబాటులోకి - మిగతా 14లో

- కుళ్లిన కోడి గుడ్లతో తయారీ
- ప్రజారోగ్యంతో ఆడుకుంటున్న బేకరీలు
- శ్రీకాకుళంలో జోరుగా కల్తీ వ్యాపారాలు
- బయటపడుతున్న బాగోతం



● ఆకట్టుకునేలా గిరిజన సంప్రదాయాలు ● అందని అభివృద్ధి ఫలాలు..
● కానరాని మౌలిక సదుపాయాలు ● నేడు ప్రపంచ ఆదివాసీ దినోత్సవం

మనసులు మకరందం.. మనుషులు బంగారం!



మైదాన ప్రాంతాలకు దూరంగా... కొండలపై జీవనం సాగించే గిరిజనుల జీవనం విభిన్నమైంది. వారి చూపుల్లో అమాయకత్వం, వారి మాటల్లో నిజాయితీ ఎవరినైనా ఇట్టే ఆకట్టుకుంటారు. వీరి ఆచార వ్యవహారాలు, సంప్రదాయాలు ఆసక్తి కలిగిస్తుంది. కట్టూ, బొట్టూ వింతగొలుపుతాయి. అయితే వీరు కూడా ఎన్నో కష్టాలు పడుతూ జీవనం సాగుస్తున్నారు. కనీస మౌలిక వసతులు కూడా లేకపోవడం వల్ల గిరిజనులు అష్టకష్టాలు పడుతున్నారు. ప్రభుత్వం వీరి అభివృద్ధి కోసం ఏటా కోట్లాది రూపాయలు కేటాయిస్తున్నా ఆశించిన ఫలితం రావడం లేదు. దీంతో గిరిజనుల బతుకుల్లో మార్పు రావడం లేదు. నేడు ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భగా 'ఆంధ్రజ్యోతి' కథనం...

- (సీతంపేట)



మారుమూల గిరిజన గ్రామాల్లో, కొండలపైన నివసిస్తున్న గిరిజనుల జీవనం విభిన్నమైనది. వారు సంప్రదాయ, ఆచారాలకు అధిక ప్రాధాన్యం ఇస్తారు. కంప్యూటర్ యుగంలో కూడా అత్యధికంగా గిరిజనులు అటవీ ఉత్పత్తులేనే ప్రధాన జీవనాధారంగా జీవిస్తున్నారు. కనీస సౌకర్యాలైన విద్య, వైద్యం, రోడ్లు వీరికి ఎప్పుడూ దూరం. గిరిజన ప్రాంతాల అభివృద్ధి కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తున్నా ఆశించిన ఫలితాలు రావడం లేదు. ప్రభుత్వం మంజూరు చేస్తున్న నిధుల్లో 60శాతం సద్వినియోగమైనా గిరిజన ప్రాంతాలు ఇప్పటికే అభివృద్ధి బాటలో ఉండేవి. ఐటీడీఏలు ఏర్పడిన తర్వాత కూడా గిరిజన ప్రాంతాల అభివృద్ధి ఆశించిన స్థాయిలో జరగడం లేదన్నది జగమెరిగిన సత్యం. అభివృద్ధి పనుల్లో అవినీతి రాజ్యమేలుతోంది. ప్రశ్నించేవారు లేకపోవడంతో తూతూ మంత్రంగా పనులు చేస్తూ చేతులు దులుపుకుంటున్నారు.

గిరిజన ప్రాంతాల్లో విద్యాభివృద్ధికి ప్రభుత్వం కోట్లాది రూపాయాలు ఖర్చు చేస్తున్నా అక్షరాస్యత అంతంత మాత్రంగానే ఉంది. చాలా గిరిజన గ్రామాల్లో పాఠశాలలు ఎప్పుడు తెరుస్తారో, ఎప్పుడు మూస్తారో తెలియని పరిస్థితి. అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో ఆయా ప్రాంతాల్లోని ఉపాధ్యాయులు ఆడిందే ఆట.. పాడిందే పాటగా సాగుతోంది.

వివాహం వింతగానే...



గిరిజన ప్రాంతాల్లో వివాహ ఆచారం వింతను గొలుపుతుంది. మైదాన ప్రాంతంలో వరకట్న ఆచారం ఉంది. దీనికి భిన్నంగా ఏజెన్సీలో పెళ్లి కుమారుడు పెళ్లి కుమార్తె కుటుంబానికి ఓలీ (కట్నం) ఇస్తారు. ఇది స్వల్పమే అయినా ఇందులో కుల ఆచారానికి కొంత భాగం, వివాహ ఖర్చులకు కొంత మొత్తాన్ని ఖర్చు చేస్తారు. అలాగే గిరిజన యువకుడు గ్రామంలో తనకు వరుసైన యువతిని రెక్కపడితే పెళ్లి అయిపోయినట్టే భావిస్తారు. మైదాన ప్రాంతాలతో ఆటాచ్‌మెంట్ ఉన్న గిరిజన గ్రామాల్లో మాత్రం ఈ ఆచారం అంతంతే. మారుమూల కొండ శిఖర గ్రామాల్లో ఇదే కొనసాగుతుంది. వీరి వివాహాల్లో, పండుగల్లో సారా ప్రధాన పాత్రగా సాగుతుంటోంది.

ప్రత్యేకంగా అలంకరణ...

గిరిజనుల్లో వస్త్రధారణ, అలంకరణ అనాథగా వస్తున్న సంప్రదాయం నేటికీ కొనసాగుతుంది. లుంగీ గుడ్డతో మొత్తం ఒళ్లంతా కప్పుకునే విధంగా అడ్డుగుండారు కడతారు. ముక్కు, చెవులు, జుత్తుకు అలంకరణ వస్తువులు భిన్నత్వం ఉంటాయి. గిరిజనులకు వారపు సంతలే సూపర్ మార్కెట్లు. దీన్ని గుర్తించిన జీసీసీ డీఆర్ డిపోలను వారపు సంతల్లో ఏర్పాటు చేసింది.



సంప్రదాయాలకు పెద్దపీట..

ఆదిమ మానవుడే గిరిజన వాయిద్యాలకు నాంది పలికాడన్నది చరిత్ర చెబుతుంది. ఆదిమ మానవుడు వివిధ వాయిద్య పరికరాలు నేటికీ గిరిజన గ్రామాల్లో దర్శనమిస్తుంటాయి. ఇటుక పండుగ, కందికత్తుల పండుగ వంటి సందర్భాల్లో గిరిజన వాయిద్యాల ప్రాముఖ్యత కన్పిస్తుంటుంది. గిరిజన వాయిద్య పరికరాల ఆధారంగా అధునాతన ఎలక్ట్రానిక్ వాయిద్య పరికరాలు మైదాన, పట్టణ ప్రాంతాల్లో దర్శనమిస్తున్నాయి. గిరిజన గ్రామాల్లో ఆచారాలకు అనుగుణంగా పండుగలు నిర్వహిస్తుంటారు. ఈ పండుగల్లో తుడుం, డప్పు, సన్నాయి వాయిద్యాలకు ప్రత్యేకం ఉంది. అడవిలో లభ్యమయ్యే ముడి పరికరాలతో వీటిని తయారు చేసుకుంటారు. గిరిజనోత్పత్తులు లభ్యమయ్యే సీజన్లకు అనుగుణంగా ఈ పండుగలు నిర్వహించుకుంటారు. పంట సీజన్ ప్రారంభమయ్యే ముందు వివిధ జాకర్ల, అమ్మతల్లుల పూజలు నిర్వహిస్తారు. కందులు, ఉలవలు, సామలు, ఊదలు, కొర్రలు, గంటెలు, జునుములు, ఉలిసీలు ఇలా వివిధ రకాల పంటలు సాగుచేస్తుంటారు. ఈ పంటలు చేతికి అందిన సమయంలో కంది కొత్తల పండుగ జరుపుకుంటారు.



మూడున్నర దశాబ్దాలైనా...

సీతంపేట ఐటీడీఏ స్థాపించి మూడున్నర దశాబ్దాలు కావస్తున్నా చాలా గిరిజన గ్రామాల్లో కనీస మౌలిక సదుపాయాలు కానరావడం లేదు. ఏటా ఉప ప్రణాళిక నిధులు కోట్లాది రూపాయలు ప్రభుత్వం కేటాయిస్తున్నా.. అవి గిరిజనుల దరిచేరడం లేదు. సబ్‌ప్లాన్ నిధులు గిరిజనుల కోసం కచ్చితంగా ఖర్చు చేయాల్సి ఉన్నా నిబంధనలను తుంగలో తొక్కుతున్నారు. ఐటీడీఏ పరిధిలోని 212 గిరిజన గ్రామాలకు ఇప్పటికీ రహదారులు లేవంటే ఆశ్చర్యపోనావసరం లేదు. ఏటా ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకలు అట్టహాసంగా నిర్వహిస్తున్నా క్షేత్రస్థాయిలో అభివృద్ధి కనిపించడం లేదు.

సుమారు 100 ప్రాథమిక పాఠశాలలను రేషనలైజేషన్ పేరుతో మూతపడ్డాయి. ఇప్పటికే అంతంత మాత్రమే ఉన్న విద్య... ప్రభుత్వ చర్యలతో చాలా గ్రామాల పిల్లలకు చదువు దూరం కానుంది. తాగునీటికి ఇబ్బందుల తప్పడం లేదు. ఇప్పటికైనా గిరిజనుల అభివృద్ధికి అధికారులు క్షేత్రస్థాయిలో అవసరమైన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

నేడు పాతపట్నంలో వేడుక

సీతంపేట : ప్రపంచ ఆదివాసీ దినోత్సవం వేడుకలు బుధవారం పాతపట్నంలో యూత్ ట్రైనింగ్ సెంటర్ (వైటీసీ)కి దగ్గరలో గల మార్కెట్ యార్డులో నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేసినట్టు ఐటీడీఏ పీవో ఎల్.శివశంకర్ మంగళవారం తెలిపారు. ఈ కార్యక్రమం ఉదయం 8గంటల నుంచి సాయంత్ర 4 గంటల వరకు సాగుతుందన్నారు. ముఖ్యఅతిథులుగా మంత్రులు అచ్చెన్నాయుడు, కళా వెంకటరావు, ఎంపీలు, ఎమ్మెల్యేలతోపాటు కలెక్టర్ ధనుంజయరెడ్డి హాజరవుతున్నారన్నారు. ఈ వేడుకులకు ఐటీడీఏ పరిధిలోని గిరిజన ప్రాంతాల నుంచి దాదాపు రెండు వేలమంది హాజరవుతున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని పాతపట్నం నీలమణి దుర్గ అమ్మవారి ఆలయం నుంచి గిరిజన సంప్రదాయ బద్దంగా ప్రారంభించనున్నట్టు చెప్పారు.

పశుపు.. శుద్ధితో మెరుపు



పసుపు శుద్ధి చేస్తున్న గిరిజనులు

సీతంపేట రూరల్ : ఏజెన్సీలో పోడు వ్యవసాయంతో విరివిగా సాగు చేస్తున్న పసుపును శుద్ధి చేయడానికి నానా ఇబ్బంది పడుతుంటారు. ముందుగా సేకరించిన పసుపును ఉడకబెట్టి వాటిని బాగా ఎండబెడతారు. వాటిపై ఉన్న పొట్టును శుభ్రం చేయడానికి పది మంది వరకు గిరిజనులు ఒక్కటై పసుపును పోగు చేసి వాటి చుట్టూ కూర్చొని కాళ్లతో శుద్ధి చేస్తారు. వాటి నుంచి వచ్చిన పొట్టును వేరు చేసి మూడు భాగాలుగా పసుపు గ్రేడింగ్ చేస్తారు. ఈ ప్రక్రియ అంతా వారం రోజులు పడుతుంది. పసుపుశుద్ధి చేయడం శ్రమతో కూడుకున్న పని అని ఉడకబెట్టడానికి అధికంగా కట్టెలు ఉపయోగించాలని, బాగా ఉడకబెడితే మంచి రంగు వస్తుంది. అందుచే ఏజెన్సీ పసుపునకు మైదాన ప్రాంతాల్లో అధికంగా డిమాండ్ ఉంది. వాస్తవానికి పసుపు శుద్ధి శ్రమతో కూడిన పనికారణంగా ఏజెన్సీలో పసుపుసాగు తగ్గిపోతుందని గిరిజనులు చెబుతున్నారు. గతంలో పదివేల ఎకరాల్లో పసుపు సాగు జరిగేదని, ఇప్పుడు సగానికి పడిపోయింది. గతంలో ప్రభుత్వం దృష్టికి ఐటీడీఏ యంత్రాల సరఫరా చేసిందని, యంత్రాలు అంతగా వినియోగంలోకి రాకపోవడంతో వృథాగా పడేశారు. పసుపు బాయిల్డ్ విధానం అమలు చేసి యంత్రాలు సరఫరా చేసినట్టయితే కట్టెల ఇబ్బంది తగ్గి పనిభారం కూడా తగ్గుతుందని గిరిజనులు అభిప్రాయపడుతున్నారు.



పసుపును ఉడకబెడుతున్న దృశ్యం



షాపుముందు ఆందోళన చేస్తున్న మహిళలు

మద్యం దుకాణం తొలగించాలి

బారువలో మహిళల ఆందోళన..15రోజుల్లో తొలగిస్తాం: ఎక్సైజ్ సీఐ

బారువ (సోంపేట) : బారువ ఆర్‌టీసీ కాంప్లెక్స్ వద్ద ఉన్న ఆలయం సమీపంలో ఉన్న మద్యంషాపును వెంటనే మూసివేయాలంటూ స్థానిక మహిళలు మంగళవారం ఆందోళన చేపట్టారు. ప్రభుత్వం గుడికి, బడికి సమీపంలో మద్యంషాపు ఉండకూడదని నిర్ణయం తీసుకుందని, ఇక్కడ ఆలయంవద్దే మద్యం షాపు ఏర్పాటుచేయడం దేనికి సాంకేతమని నినదించారు. షాపుఏర్పాటుచేసి నెలరోజులపైనే అవుతున్నా అధికారులు ఎందుకు పట్టించుకోవడంలేదని ప్రశ్నించారు. ఈవిషయమై గతంలో ఎంపీడీవో కార్యాలయంలో జరిగిన గ్రీవెన్స్‌లో ఫిర్యాదుచేశారు. అయినప్పటికీ స్పందించకపోవడంతో మంగళవారం పెద్దసంఖ్యలో మహిళలు షాపువద్దకు చేరి ఆందోళన చేశారు.

ఇక్కడ షాపు తొలగిస్తేనే ఇక్కడినుంచి కదులుతామని భీష్మించుకొని ఉండిపోయారు. దీంతో చేసేదిలేక సోంపేట ఎక్సైజ్‌సీఐ అబ్దుల్ కలీమ్ ఆధ్వర్యంలో మహిళలతో చర్చలు జరిపారు. 15రోజుల్లో మద్యంషాపును ఇక్కడినుంచి తరలిస్తామని ఎక్సైజ్ సీఐ హామీఇవ్వడం ఆందోళన ముగించారు.





సీజ్ చేసిన కొడెక్స్ తరహా సిరప్ మందులు, కొరసవాడలో తనిఖీ చేస్తున్న అధికారులు

ఔషధ దుకాణాల్లో తనిఖీలు

కొడెక్స్ తరహా సిరప్‌లు సీజ్

టెక్కలి: ఔషధ దుకాణాల్లో ఎటువంటి బిల్లులు లేకుండా మత్తును కలిగించే మందులు అమ్మకాలపై డ్రగ్ఇన్‌స్పెక్టర్లు కొరడా ఝులిపించారు. రెండురోజులుగా టెక్కలి, పాలకొండ డివిజన్లలో ఆయా డ్రగ్ఇన్‌స్పెక్టర్లు వివిధ ఔషధ దుకాణాలను తనిఖీచేశారు. కొడెక్స్ తరహా సిరప్‌లను గుర్తించి సీజ్‌చేశారు. మత్తు పదార్థాలున్న 196 బాటిళ్లను కొరసవాడలో ఎం.తేజేశ్వరరావు నివాసం వద్ద స్వాధీనం చేసుకున్నారు. సోమవారం టెక్కలి డివిజన్ కొరసవాడలో డ్రగ్ ఇన్‌స్పెక్టర్లు సీహెచ్.లావణ్య, ఎ.కృష్ణ ఆధ్వర్యంలోనూ, మంగళవారం పాలకొండ డివిజన్ కొత్తూరు ప్రాంతాల్లో 120 ఈ తరహా బాటిళ్లను స్వాధీన పర్చుకున్నట్లు మంగళవారం డ్రగ్ఇన్‌స్పెక్టర్లు 'ఆంధ్రజ్యోతి'కి తెలిపారు. ఔషధ దుకాణాలతో పాటు అనుమానిత ప్రాంతాలను కూడా తనిఖీ చేస్తున్నామన్నారు. ఎక్కడైనా అనుమతులు లేకుండా ఈ తరహా మందులు ఉంటే ఆ దుకాణాలు సీజ్‌చేస్తామన్నారు. అలాగే కాల పరిమితికి మించిన తర్వాత మందులు అమ్మినా, ఫిజీషియన్స్ శాంపిల్స్ అమ్మకాలు చేపట్టినా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఔషద దుకాణాలపై తమ శాఖ నిఘా ఎల్లప్పుడు ఉంటుందన్నారు.

రాఖీ కట్టించుకొని వస్తూ..

● అదుపు తప్పిన ద్విచక్రవాహనం ● యువకుడి దుర్మరణం

కొర్లకోట(ఆమదాలవలస): సోదరితో రాఖీ కట్టించుకునేందుకు విజయవాడ వెళ్లి తిరిగి వచ్చిన అతడు విశాఖ నుంచి స్వగ్రామం కొర్లకోటకు ద్విచక్రవాహనంపై బయలుదేరాడు. విజయనగరం జిల్లా భోగాపురం మండలం పోలిపల్లి సమీపంలోకి వచ్చేసరికి వాహనం అదుపు తప్పింది. డివైడర్‌ను ఢీకొనడంతో అక్కడికక్కడే మృతిచెందాడు. ఆమదాలవలస మండలం కొర్లకోట గ్రామానికి చెందిన దువ్వారపు రాజశేఖర్(22) విజయవాడలో ఉంటున్న అక్క ఇంటికి వెళ్లి తిరిగి విశాఖపట్నం చేరుకుని తండ్రిని ముఠా పనులకు తీసుకుని వెళ్లడానికి స్వగ్రామం వస్తుండగా ఈ సంఘటన చోటు చేసుకుందని బంధువులు చెబుతున్నారు. తండ్రి సూర్యనారాయణ, తల్లి లక్ష్మీ ముఠాపనులతో జీవిస్తున్నారు. తండ్రి సూర్యనారాయణను విశాఖపట్నం పనిని మిత్తం తీసుకు వెళ్లడానికి వస్తుండగా ఈ ప్రమాదం సంభవించిందని, ఇతడి మృతితో ఇంటికి ఆధారం లేకుండా పోయిందని కుటుంబ సభ్యులు భోరున విలపిస్తున్నారు. రాజశేఖర్ మృతితో గ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి



మృతిచెందిన రాజశేఖర్



రోదిస్తున్న బంధువులు

ట్రాక్టర్ బోల్తా - ఒకరి దుర్మరణం

అడ్డంగి (కొత్తూరు): గొట్టిపల్లి పంచాయతీ అడ్డంగి గిరిజన గ్రామానికి రాయిలోడుతో వెళ్తున్న ట్రాక్టర్ ప్రమాదవశాత్తు బోల్తాపడిన సంఘటనలో ఉర్లాపు చిన్నయ్య (46) అక్కడికక్కడే మృతి చెందాడు. మంగళవారం హిరమండలం మండలం తులగాం నుంచి అడ్డంగి గ్రామానికి ట్రాక్టర్‌పై రాయిలోడు తీసుకువెళ్తున్న సమయంలో అడ్డంగి వద్ద ట్రాక్టర్ బోల్తాపడటంతో డ్రైవర్ చిన్నయ్య మృతి చెందాడు. ట్రాక్టర్‌లో ప్రయాణం చేస్తున్న బలగ తిమ్మడు, ఉర్లాపు ప్రసాద్‌లకు తీవ్ర గాయాలు కావడంతో చికిత్స నిమిత్తం కొత్తూరు ఆసుపత్రికి తరలించారు. మృతి చెందిన ఉర్లాపు చిన్నయ్య హిరమండలం మండలం తులగాం గ్రామానికి చెందినవాడు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.



కోటబొమ్మాళి ఐసీడీఎస్ కార్యాలయంలో విచారిస్తున్న అధికారులు


సీడీపీవో తీరుపై విచారణ

కోటబొమ్మాళి : స్థానిక ఐసీడీఎస్ సీడీపీవోగా 2009 సంవత్సరంలో విధులు నిర్వహించిన ఎస్.శార్వాణి అవినీతి ఆరోపణలపై మంగళవారం జి.కిరణ్మయిదేవి దర్యాప్తు నిర్వహించారు. ఈమేరకు కార్యాలయంలో రికార్డులతో పాటు పలువురు అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలను ఆమె ప్రశ్నించారు. ఈ సందర్భంగా అప్పట్లో శార్వాణి విధులు నిర్వహించిన తీరు, రికార్డులన్నింటినీ పరిశీలించారు. సంబంధిత నివేదికలను ప్రభుత్వానికి అందజేస్తామని ఆమె తెలిపారు. ఆమెతో పాటు ప్రొసీడింగ్ ఆఫీసర్ పి.శోభారాణి, చార్జర్ ఆఫీసర్ శార్వాణి తదితరులున్నారు.

వివాహిత అదృశ్యం



పోలాకి: పోలాకి బీసీ కాలనీకి చెందిన వమరవల్లి నీలవేణి అనే వివాహిత ఐదురోజులనుంచి కనిపించడం లేదని తండ్రి నర్సింహులు మంగళవారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. శ్రావణ శుక్రవారం రోజున తెల్లారుజామునే ఆలయానికి వెళతానని చెప్పి తిరిగి రాలేదని, తన కుమార్తె ఆచూకీ తెలపాలని తండ్రి ఫిర్యాదులో పేర్కొన్నారు. నీలవేణికి దుర్గారావుతో రెండు సంవత్సరాల కిందట వివాహమైంది. ఏ కారణంగా అదృశ్యమైందో తెలియడంలేదని భర్త, తండ్రి ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కేసునమోదు చేస్తున్నట్టు హెచ్‌సీ ధర్మారావు తెలిపారు.



వరిపొలాల్లో ఏనుగుల అడుగులు



ఏనుగుల ఆనవాళ్లను పరిశీలిస్తున్న అటవీశాఖ

వీడని ఏనుగుల భయం

హరిపురం: మందస పరిసర ప్రాంతాలకు ఏనగుల భయం వీడటంలేదు. నాలుగురోజులుగా హంసరాళి సమీపంలోని కొండల్లో తిష్ఠవేసిన ఏడు ఏనుగుల గుంపు సోమవారం రాత్రి చినబరంపురం, హంసరాళి పంటపొలాల్లో సంచరించాయి. వరినారు, నాట్లువేసిన వరిపొలాలను ధ్వంసం చేశాయి. దీంతో ఆయా ప్రాంత ప్రజలు తీవ్ర భయాందోళన చెందుతున్నారు. ఎప్పుడు ఏ గ్రామంపై దాడిచేస్తాయోనని వారంతా ఆందోళన చెందుతున్నారు. కాగా ఆయా ప్రాంత గ్రామాలను అటవీశాఖ అధికారులు డీఆర్వో పీవీ శాస్త్రి ఆధ్వర్యంలో ప్రజలను చైతన్య పరుస్తున్నారు. ఎలాంటి కవ్వింపు చర్యలు చేపట్టవద్దని హెచ్చరించారు.

ANDHRA JYOTHI AJC CLASSIFIEDS
ఆంధ్రజ్యోతి

LOANS

● అపరిమిత రుణాలు!!! ఆస్తిపై విద్యార్థులకు, రైతులకు, కొత్తవ్యాపారులకు, ప్రైవేట్ మరియు ప్రభుత్వ ఉద్యోగులకు 1 లక్ష నుండి 10 కోట్ల వరకు రుణం ఇవ్వబడును. ఏజెంట్లు అవసరం. గమనిక: CIBIL బ్యాంక్ తిరస్కరించబడిన దరఖాస్తుదారులు దరఖాస్తు చేసుకోవచ్చు. UNLIMITED FINANCIAL LTD. ఫోన్: 8054949494, 8054959595. AJH-277

BUSINESS OFFER

★ మీ ఇంట్లోనే ఉంటూ రోజుకు రూ. 1000/- నుండి 1500/- ఎల్.ఈ.డి, పేపర్ ప్లేట్స్, క్యాండిల్స్, సాక్స్ మిషన్స్ మొ॥వివరాల కొరకు మీ పేరు అడ్రస్ SMS చేయండి. కల్పన ఎంటర్‌ప్రైజెస్ ఫోన్: 8510998157/315 AJH-11692

LOANS

★ DHILLON HERE PURCHASE PVT. LTD. నాన్ బ్యాంకింగ్ ఫైనాన్స్ కంపెనీ (R.O.C. & RBI అప్రూవ్డ్) ద్వారా అన్ని రకముల లోన్స్ తక్కువ వడ్డీతో పొందగలరు.బ్యాంక్ రిజక్ట్ చేసిన / సివిల్ ప్రాబ్లమ్స్ వారికి కూడా లోన్స్ ఇవ్వబడును. Ph: 8054189600 AJH-278

ఆంధ్రజ్యోతి

అచిరకాలంలో అశేష ప్రజాదరణ చూరగొన్న ఆంధ్రజ్యోతికి చందాదారులుగా చేరాలనుకుంటున్నారా! అయితే దిగువ పేర్కొన్న ఫోన్ నెంబర్లలో ఏ నెంబరు కైనా ఫోన్ చేసి చెపితే చాలు మా సిబ్బంది తక్షణం వచ్చి మీకు పత్రిక అందే ఏర్పాటు చేస్తారు. అంతేకాదు, పత్రిక పంపిణీలో మీరు ఏమైనా అసౌకర్యం ఎదుర్కొంటున్న యెడల నిస్సంకో చంగా ఫోన్ చేసి చెప్ప వచ్చు. మా సిబ్బంది సదా మీ సేవకు సిద్ధంగా ఉంటారు.

ఫోన్ నెంబర్లు
ACM : 99854 11514
CO : 99854 00079
ACO : 99854 11535
Office : 08942 - 281995

పాఠకులకు సూచన:

క్లాసిఫైడ్ ప్రకటనలకు స్పందించే ముందు పూర్తిగా విచారించి తగిన నిర్ణయం తీసుకోగలరు. ప్రకటనదారు ప్రకటిస్తున్న లేదా చేసుకుంటున్న క్లయిమ్‌లతో మా పత్రికకు ఎటువంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.
- మేనేజర్

క్లాసిఫైడ్స్ సంప్రదించాల్సిన నెంబర్లు:
శ్రీకాకుళం: 9985465497
నరసన్నపేట: 9985425891
టెక్కలి: 9949607029
పలాస: 9985411524
సోంపేట: 9989281099
రాజాం: 9573179776

చిరంజీవిరావు కుటుంబానికి పరామర్శ

హరిపురం:బీజేపీ జిల్లా బీసీసెల్ అధ్యక్షుడు రౌతు చిరంజీవిరావు తండ్రి చంద్రశేఖరం(70) మంగళవారం గుండెపోటుతో మృతిచెందారు. ఆయన కుటుంబానికి బీజేపీ జిల్లా అధ్యక్షుడు కె.నారాయణరావుతో పాటు కె.వెంకటరావు, ఎ.ప్రసాదరావుపరామర్శించారు.చంద్రశేఖరం పార్థివదేహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఆయనతోపాటు బీజేపీ నాయకులు కె.సురేష్‌కుమార్, డి.పున్నయ్య, బావన రంగారావు, బి.కుర్మారావు, పి.జోగారావు పాల్గొన్నారు.

నేడు ఆదివాసీ దినోత్సవం

మందస:పాతపట్నం మార్కెట్ యార్డులో బుధవారం ఆదివాసీ దినోత్సవం జరుగుతుందని ఎంపీడీవో చంద్రకుమారి తెలిపారు. ఈ వేడుకలకు హాజరయ్యే గిరిజనులకు ఆర్టీసీ బస్సులు ఏర్పాటుచేశారని, కార్యక్రమానికి హాజరుకావాలని కోరారు.

హెచ్చరిక బోర్డులు లేక ప్రమాదాలు


చిక్కిడిగాం వద్ద ప్రమాదకరమైన మలుపు

మందస:మందస నుంచి హంసరాలి మీదుగా చిక్కిడిగాం-సింగుపురం రోడ్డులో గల మలుపుల వద్ద తరచూ ప్రమాదాలు సంభవిస్తున్నాయి. ఈ రోడ్డు గుండా ఆర్టీసీ బస్సులు, ద్విచక్రవాహనాలు నిత్యం సింగుపురం, ఒడిశా సరిహద్దుల వరకూ రాకపోకలు సాగిస్తుంటాయి. సుమారు ఎంఎం రోడ్డు నుంచి బుడంబో వరకూ 20 మలుపులు ఉన్నా ఒక్క మలుపు వద్దనైనా హెచ్చరిక బోర్డులు లేకపోవడంతో ప్రమాదాలు సంభవిస్తున్నాయని పలువురు చెబుతున్నారు. రాత్రివేళల్లో ఈ రోడ్డుపై ప్రయాణం చేయాలంటే ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని ప్రయాణం సాగించాల్సివస్తోందని వాపోతున్నారు. ఇటీవల కురిసిన వర్షాలకు రోడ్డ శివార్లు కోతకు గురై ప్రమాదాలకు జరుగుతున్నాయి. ఇప్పటికైనా ఆర్అండ్‌బీ అధికారులు స్పందించి ప్రమాదకర రోడ్డు మలుపుల వద్ద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని స్థానికులు, ప్రయాణికులు కోరుతున్నారు.

రుబెల్లా, తట్టు టీకాలు తప్పనిసరి


హుకుంపేటలో విద్యార్థులకు టీకా వేస్తున్న వైద్యసిబ్బంది

హుకుంపేట(పూండి):రుబెల్లా, తట్టు వ్యాధుల నిర్మూలనకు తప్పనిసరిగా టీకాలు వేయించుకోవాలని వజ్రపుకొత్తూరు పీహెచ్‌సీ వైద్యాధికారి మద్దిలి సంపతిరావు పిలుపునిచ్చారు. మంగళవారం హుకుంపేట మంచినీళ్లపేట, పల్లివూరు, దున్నవానిపేట పాఠశాలల విద్యార్థులు 680 మందికి రుబెలా, తట్టు వ్యాధుల నిర్మూలనకు టీకాలు వేశారు. కార్యక్రమంలో వజ్రపుకొత్తూరు ఆరోగ్యకేంద్రం కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ జామిశ్యామలరావు, హెల్త్‌సూపర్‌వైజర్ దుంపల ధర్మారావు, ఏఎన్ఎంలు యశోద, వనజాక్షిమ, కృష్ణవేణి, పల్లివూరు సర్పంచ్ దున్న ధర్మారావు, గుల్ల చిన్నారావు, ఎంపీటీసీ సభ్యుడు సూరాడ వెంకటరత్నం, ఆశా కార్యకర్తలు, హుకుంపేట హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు పైల రమేష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

శిథిలావస్థలో అదనపు భవనం

మందస: మందస మండల పరిషత్ కార్యాలయానికి చెందిన అదనపు భవనం శిథిలావస్థకు చేరుకుంది. పెంకులు ఊడిపోవడంతో వర్షం పడితే భవనమంతా కారుతోంది. ఏళ్ల తరబడి కనీసం భవనం ఎటువంటి మరమ్మతులకు నోచుకోవడంలేదు. దీంతో పురాతన పద్ధతిలో నిర్మించిన భవనం పైకప్పు, పెంకులు ఊడిపోయి నిరుపయోగంగా తయారైంది. ఇప్పటివరకు ఈ భవనంలో గ్రామీణ ఉపాధి హామీపథకం కార్యాలయం నిర్వహించేవారు. ప్రస్తుతం శిథిలావస్థకు చేరుకున్న భవన సముదాయంలో చీకటిపడితే అసాంఘిక కార్యకలాపాలకు వేదికగా మారుతున్నాయని పలువురు చెబుతున్నారు. భవనానికి ఆనించి అదనపు గది ఉండడంతో సర్పంచ్‌ల సమావేశానికి కేటాయించాలని కోరినా ఇంతవరకూ కేటాయింపునకు నోచుకోలేదు. ఇప్పటికైనా అధికారులు స్పందించి భవనాన్ని మరమ్మతులు చేయించి వినియోగం పడేలా చర్యలు తీసుకోవాలని సర్పంచ్‌లు కోరుతున్నారు.


శిథిలావస్థకు చేరిన పాత ఎంపీడీవో భవన సముదాయం

చెరువులు కలుషితం

అల్లుకున్న గుర్రపుడెక్క

హరిపురం:నియోజకవర్గంలో చెరువులు, గెడ్డలు గుర్రపుడెక్క అల్లుకొని కలుషితమవుతున్నాయి. మందస, పలాస, వజ్రపుకొత్తూరు మండలాల్లో 416 సాగునీటి చిన్న తరహా చెరువులున్నాయి. వీటితో పాటు పలు గ్రామాల్లో మంచి నీటి కోనేరులు 128 వరకుఉన్నాయి.వీటిలో సగానికి పైగా చెరువులు గుర్రపు డెక్క మొక్కలతో పేరుకుపోయింది. వీటితోపాటు మహేంద్రతనయానది, సునాముది కాలువలతోపాటు ప్రధాన సాగునీటి వనరులు గుర్రపు డెక్కతోనిండి కలుషితమవుతున్నాయి.దీంతో నీటి నిల్వస్థాయితగ్గడంతో శివారు ఆయకట్టుకు నీరందని దుస్థితి నెలకొంది. మందస మండలంలోని జెన్నా చెరువు, పెద్ద చెరువు, మంచినీటి కోనేరు, మధ్య చెరువు, జెన్నాసాయి, సంకుజోడి,పలాస మండలంలోని బొడ్డపాడు, లక్ష్మీపురం,గరుడఖండి వద్ద చెరువులతోపాటు వజ్రపుకొత్తూరు మండలంలోని నగరంపల్లి, పూండి తోపాటుబెండిగెడ్డ, సునాముది, మహేంద్రతనయా నదుల్లో సైతం గుర్రపుడెక్క పేరుకుపోయింది.


మందస జెన్నా చెరువులో అల్లుకున్న గుర్రపుడెక్క

చెరువులో నీరు...


చెరువుల్లో నీరు తేటదనం వస్తుందని చెబితే ఒకటిరెండుమొక్కలు వేసే సరికి ఇప్పుడు చెరువంతా అల్లుకొని కనీసం నీటిలో దిగుదామన్నా స్థలంలేని దుర్భర పరిస్థితి నెలకొంది. .

-తమిరి భాస్కరరావు, సర్పంచ్, హంసరాళి

సాగునీటికి ఇబ్బంది..


చెరువులో నీరున్నా గుర్రపుడెక్కతో ప్రయోజనం లేకుండాపోతోంది. దమ్ములుజోరుగా సాగుతుండగా..సాగునీటికి ఇబ్బందులు ఎదురవుతున్నాయి.

-కనగల జగ్గారావు, రైతు, హరిపురం

నదులు, గెడ్డల్లోనూ..


చెరువుల్లోనే కాదు, నదులు, గెడ్డల్లోనూ గుర్రపుడెక్క అల్లుకొని రైతులు ఇబ్బందిపడుతున్నారు.చెరువుల్లో గుర్రపుడెక్క అల్లుకోవడంతో నీరకలుషితమవుతోంది. దీంతో యువత తొలగించి చెరువులను శుభ్రపరుస్తున్నారు.

-దల్లి జానకిరావు, మాజీ సర్పంచ్, పొత్తంగి

అధికారుల సాయంతో..


చెరువులు, గెడ్డలు, నదుల్లో గుర్రపుడెక్క గుర్తించి నిర్మూలించేందుకు అధికారులు,ప్రజాప్రతినిధులు సహకారం తీసుకుంటాం. గుర్రపుడెక్క నుంచి పూర్తిస్థాయిలో విముక్తి లభిస్తుంది.

-పినకాన రాజు, నీటిసంఘం అధ్యక్షుడు, దేవుపురం

అభివృద్ధి లేనిది ఎక్కడో చూపించండి

ప్రతిపక్షాలకు సవాల్ విసిరిన టీడీపీ జిల్లా అధ్యక్షురాలు శిరీష

వజ్రపుకొత్తూరు: జిల్లాలో ఇప్పటికే ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించామని, పలాస నియోజకవర్గంలో వందల కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేశామని, అయినా ప్రతిపక్షాలు పనిగట్టుకొని విమర్శలు చేస్తున్నాయని జిల్లా టీడీపీ అధ్యక్షురాలు గౌతు శిరీష తెలిపారు. వజ్రపుకొత్తూరు టీడీపీ కార్యాలయంలో మంగళవారం ఆమె విలేఖరులతో మాట్లాడుతూ ప్రతిపక్ష నాయకులు తమ ఉనికి కోసమే ప్రకటనలు చేస్తున్నారని విమర్శించారు. అభివృద్ధి ఎక్కడ జరగలేదో చూపిస్తే తాము పనులు చేసేందుకు సిద్ధంగా ఉన్నామని సవాల్ విసిరారు. సీఎం చంద్రబాబునాయుడు ఎన్నికల్లో ఇవ్వని హామీలను కూడా అమలు చేసి చూపించారన్నారు. మూడేళ్ల పాలనలో ఎన్నో అభివృద్ధి పనులు చేశామని తెలిపారు.నువ్వలరేవు వంతెన, కిడ్నీ వ్యాధిగ్రస్తులకు పింఛన్లు, రూ.రెండుకే శుద్ధజలాలు, అన్ని గ్రామాలకు సిమెంట్ రోడ్డు, రైతు రుణమాఫీ, రూ.1000 పింఛన్ వంటి కార్యక్రమాలు అమలుచేశామని తెలిపారు. అభివృద్ధిపై మాట్లాడేందుకు తాము సిద్ధంగా ఉన్నామని సవాల్‌విసిరారు. రానున్న రెండేళ్లలో మరిన్ని అభివృద్ధి పనులు చేస్తామన్నారు. కేవలం పత్రికల్లో ప్రకటనల కోసం ఆరోపణలు చేయవద్దని, వాస్తవాలు చూసి మాట్లాడాలని హితవుపలికారు. ఎన్ని విమర్శలు చేసినా ప్రజలు వైసీపీని నమ్మే ప్రసక్తే లేదన్నారు. 2019 ఎన్నికల్లో టీడీపీ అఖండ విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తంచేశారు. అంతకుముందు వజ్రపుకొత్తూరులో గల వజ్రపువారి చెరువును పరిశీలించారు. ఈ చెరువును మినీపార్కుగా చేసేందుకు కృషి చేద్దామన్నారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పీరుకట్ల విఠల్‌రావు, ఎంపీపీ వసంతరావు, టీడీపీ మండలాధ్యక్షుడు గోవిందు పాపారావు, టీడీపీ నాయకులు ఇరోతు హేమంతరాజు, నెయ్యిల సూర్యనారాయణ, నర్తు లక్ష్మీనారాయణ, రెయ్యి నాగార్జున పాల్గొన్నారు.

మూడునెలలుగా మూతపడిన ఏటీఎం

అవస్థలకు గురవుతున్న ఖాతాదారులు

హరిపురం:మందస మండలంలోని హరిపురం ఎస్‌బీఐ ఏటీఎం మూడునెలలుగా మూతపడడంతో బ్యాంకు ఖాతాదారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. హరిపురంలో బ్యాంకు బ్రాంచి వద్ద ఏర్పాటు చేసిన ఏటీఎం మూతపడింది. మొయిన్‌రోడ్డులో మరో ఏటీఎం ఏర్పాటుకు సన్నాహాలు చేస్తున్నారు. ఉన్నది పనిచేయక కొత్తది ప్రారంభంకాక ఖాతాదారులు తీవ్ర ఇక్కట్లకు గురవుతున్నారు. కాగా హరిపురంలో కొత్త ఖాతాలకు ఏటీఎం కార్డులు అందిస్తున్నా.. పాస్‌వర్డ్ మాత్రం ఏటీఎంల్లో ఖాతాదారుడే క్రియేట్ చేసుకోవాల్సిఉంది. స్థానికంగా ఏటీఎంలు లేక.. పలాస, మందస వెళ్లినా అక్కడా పనిచేయక ఏమిచేయలో పాలుపోక ఇక్కడి ఖాతాదారులు ఆందోళన చెందుతున్నారు. ఏటీఎం కార్డు మంజూరు చేసి మూడు నెలలలోపలే పాస్‌వర్డ్ క్రియేట్ చేసుకోవాలి. లేదంటే కార్డు వినియోగంలోకి రాదని బ్యాంకుసిబ్బంది చెబుతున్నారని హరిపురానికి చెందిన ఖాతాదారుడు పి.వాసు ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు. ఇదే పరిస్థితి ఎదుర్కొంటున్నామని వందలాది ఖాతాదారులు వాపోతున్నారు. తక్షణమే ఆ బ్యాంకు అధికారులు స్పందించి ఏటీఎం సౌకర్యం కల్పించాలని పలువురు కోరుతున్నారు.



హరిపురంలో మూతపడిన ఎస్‌బీఐ ఏటీఎం

చంద్రన్నబీమా పేదలకు వరం

హుకుంపేట(పూండి): పేదలకు చంద్రన్నబీమా వరమని పల్లివూరు ఎంపీటీసీ సభ్యుడు సూరాడ వెంకటరత్నం తెలిపారు. మంగళవారం వజ్రపుకొత్తూరు మండలంలోని హుకుంపేటలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన వంక లక్ష్మమ్మ భర్త వంక రాజులుకు రూ.ఐదు వేల నగదు అందజేశారు. కార్యక్రమంలో స్వయంశక్తి సీఏప్ మైలపల్లి భానుమతి, గ్రామాభివృద్ధి కమిటీ అధ్యక్షకార్యదర్శులు మైలపల్లి కోదండరావు, వంక నీలయ్య, బీమామిత్ర ప్రసన్నలక్ష్మి, వెంపల్ల కాళి, వంక జోగులు, మోహనరావు పాల్గొన్నారు.


నగదు అందజేస్తున్న వెంకటరత్నం

డంపింగ్‌యార్డు ఆధునికీకరిస్తాం



డంపింగ్ యార్డును పరిశీలిస్తున్న చైర్మన్ కోత పూర్ణచంద్రరావు

పలాస:మున్సిపాల్టీ డంపింగ్ యార్డును ఆధునికీకరించి ఆదాయం తెచ్చే విధంగా ప్రయత్నిస్తామని చైర్మన్ కోత పూర్ణచంద్రరావు తెలిపారు. మంగళవారంకోసంగిపురం వద్ద ఉన్న డంపింగ్ యార్డు పరిశీలించారు.ప్రతిరోజు 34టన్నులకుపైగా చెత్తవస్తున్నా ఆదాయం వచ్చే దిశగా ప్రయత్నాలు సాగడంలేదని, దీనికి ప్రత్యేక నిధులు వెచ్చించి సంపద సృష్టిస్తామని తెలిపారు. ఆయన వెంట బల్లయ్య, బల్ల శ్రీను ఉన్నారు.



మాట్లాడుతున్న డాక్టర్ సీదిరి అప్పలరాజు

నంద్యాలలో విజయం తథ్యం

వైసీపీ నియోజకవర్గ సమన్వయకర్త అప్పలరాజు

రోటరీనటర్(పలాస):నంద్యాల ఉప ఎన్నికల్లో వైసీపీ విజయం తథ్యమని ఆ పార్టీ పలాస నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ సీదిరి అప్పలరాజు తెలిపారు.ఈ ఎన్నికలు రానున్న సార్వత్రిక ఎన్నికలకు సెమీఫైనల్స్‌గా తమ పార్టీకి ఉపయోగప డతాయని చెప్పారు. మంగళవారం 15 వార్డు రోటరీనగర్‌లో ఆ పార్టీ బూత్ కమిటీ సమావేశం పట్టణ అధ్యక్షుడు దువ్వాడ శ్రీకాంత్ అధ్యక్షతన జరిగింది.ఈ సందర్భంగా అప్పలరాజు మాట్లాడుతూ రాష్ట్రంలో అరాచక పాలన కొనసాగుతోందని, టీడీపీ పాలనపై ప్రజలు విసిగి చెందారని, రానున్న ఎన్నికల్లో తమ పార్టీ విజయం ఖాయమన్నారు. ఈ సందర్భంగాబూతు కమిటీ ఏర్పాటుచేశారు. కార్యక్రమంలో నాయకులు డబ్బీరు భవానిశంకర్, సన్యాసి అప్పో, రాపాక శ్రీనివాసరావు, కాళిదాసు, అంబటి ఆనందరావు, బతకల పులిరాజు పాల్గొన్నారు.

రోడ్డుకు ఇరువైపులా....

మొక్కలు నాటేందుకు చర్యలు

పలాస మండల ప్రత్యేకాధికారి శ్రీరామచంద్రమూర్తి



మాట్లాడుతున్న శ్రీరామచంద్రమూర్తి

సాయికాలనీ(పలాస):మండలంలో గ్రామీణ ప్రాంతాల్లో రోడ్డుకు ఇరువైపులా 5200 మొక్కలు నాటేందుకు ప్రణాళిక సిద్ధం చేశామని జిల్లా వెలుగు జాబ్‌మేనేజర్, పలాస మండల ప్రత్యేకాధికారి వి.శ్రీరామచంద్రమూర్తి తెలిపారు.స్థానిక సాయికాలనీలో ఉన్న వెలుగు కార్యాలయంలో ఆయన విలేఖరులతో మాట్లాడుతూ మండలంలో ప్రస్తుతం 1,706 మొక్కలు నాటేందుకు గుంతలు తవ్వామని చెప్పారు. 95 ఎకరాల్లో పశుగ్రాస క్షేత్రాలు ఏర్పాటు చేసేందుకు భూములు సేకరించగా 80 ఎకరాలను రైతుల నుంచి లీజుకు తీసుకున్నామని తెలిపారు.వృథాగా ఉన్న భూములు గుర్తించి, అందులో పండ్ల తోటలు పెంచేందుకు మండలంలో 17 ఎకరాలు గుర్తించామని, అందులో 10 ఎకరాల్లో మొక్కలు నాటేందుకు గుంతలు తవ్వామని చెప్పారు. ఆ భూముల్లో జీడి, మామిడి, కొబ్బరి మొక్కలు వేస్తామని, ఆ మొక్కలను కడియం నుంచి రప్పిస్తున్నామని తెలిపారు.మొక్కలు నాటే కార్యక్రమంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సమావేశంలో వెలుగు ఏపీఎం జాంబవతి, సీసీలు రేణుక, సాయి పాల్గొన్నారు.

ఉన్నత లక్ష్యాలు అలవరచుకోండి

పలాస:విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను అలవరచుకోవాలని వైద్యుడు ఎం.మల్లేశ్వరరావు తెలిపారు. స్థానిక ఎస్‌పీఎస్ జూనియర్ కళాశాల మంగళవారం నిర్వహించిన ఫ్రెషర్స్ డేలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ పి.విఠల్‌రావు, కామర్స్ లెక్చరర్ బి.అచ్యుతం, ప్రిన్సిపాల్ పి.రామకృష్ణశర్మ పాల్గొన్నారు.

జీఎన్‌ఎంలో ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానం

కలెక్టరేట్:జీఎన్‌ఎం మూడున్నర సంవత్సరాల కోర్సులు ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు డీఎంహెచ్‌వో ఎస్.తిరుపతిరావు తెలిపారు. అడ్మిషన్లు పొందే అభ్యర్థులు ఈ ఏడాది డిసెంబర్ 31 నాటికి 17 సంవత్సరాలు నిండి, ఇంటర్ ఉత్తీర్ణులై ఉండాలని పేర్కొన్నారు.సెప్టెంబర్ ఒకటో తేదీలోగా రిజిస్ట్రేషన్ ఫీజు చెల్లించాలని, ఈనెల మూడో తేదీ నుంచి సెప్టెంబర్ ఒకటో తేదీలోగా ఆన్‌లైన్ చేసుకోవాలని పేర్కొన్నారు. ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకుని డౌన్‌లోడ్‌కాపీని సెప్టెంబర్ రెండోతేదీ సాయంత్రం ఐదుగం టల్లోగా జిల్లా వైద్య శాఖా కార్యాలయానికి అందజేయాలని, వివరాలకు హెచ్‌టీటీపీ://డీఎంఈ.ఏపీ.ఎన్ఐసీ.ఇన్ పరిశీలించాలని కోరారు.

త్వరలో ఫ్లైఓవర్ నిర్మాణం

రూ.36.25 కోట్లతో బ్రిడ్జి, నిర్వాసితులకు పరిహారం: ఆర్‌అండ్‌బీ చీఫ్ ఇంజినీర్



సీఈ సుబ్బారావుతో మాట్లాడుతున్న శిరీష



తమ సమస్యలు శిరీషకు వివరిస్తున్న నిర్వాసితులు

పలాస: కాశీబుగ్గ ఎల్‌సీగేటు వద్ద అసంపూర్తిగా నిర్మాణంలో ఉన్న ఫ్లైఓవర్ బ్రిడ్జి పనులు త్వరలో చేపట్టనున్నట్లు ఆర్‌అండ్‌బీ చీఫ్ ఇంజనీర్ సుబ్బారావు తెలిపారు. బ్రిడ్జి నిర్మాణానికి, నిర్వాసితులకు నష్టపరిహారం ఇవ్వడానికి ప్రభుత్వం రూ.36.25కోట్లు మంజూరు చేసిందని చెప్పారు. మంగళవారం ఎల్‌సీగేటు వద్ద నిర్మాణంలో ఉన్న ఫ్లైఓవర్‌బ్రిడ్జిని జిల్లా టీడీపీ అధ్యక్షురాలు గౌతు శిరీషతో కలిసి సుబ్బారావు పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన విలేఖరులతో మాట్లాడుతూ 2011లో కాంట్రాక్టర్లతో రూ.28కోట్లతో బ్రిడ్జి నిర్మాణం, నష్టపరిహారం కోసం అంగీ కారం కుదిరిందని తెలిపారు. అయితే పరిహారం వ్యవహారంలో ఇంతవరకూ ఎటువంటి చెల్లింపులు లేకపోవడంతో ఆ అంచనా పెరిగిందని చెప్పారు. దీంతో నిర్మాణం కూడా అర్థాంతరంగా నిలిచిపోయిందని తెలిపారు. ఈక్రమంలో ప్రభుత్వం స్పందించి రివైజ్డ్ అంచనాలు వేయగా రూ.36.5కోట్లకు వచ్చిందన్నారు. నష్టపరిహారం రెట్టింపయ్యిందని తెలిపారు.దీనిని సాధ్యమైన త్వరలో పూర్తిచేసి బ్రిడ్జినిర్మాణం పునఃప్రారంభిస్తామని చెప్పారు.

నష్టపరిహారం చెల్లించిన తర్వాతే..

నష్టపరిహారం పూర్తిగా చెల్లించిన తర్వాతే బ్రిడ్జి నిర్మించాలని టీడీపీ జిల్లా అధ్యక్షురాలు గౌతుశిరీష అధికారులకు స్పష్టంచేశారు. అధికారులు, టీడీపీ నాయకులు పర్యటిస్తున్నారని తెలిసి నిర్వాసితులు వారిని కలుసుకున్నారు. ఇక్కడ ఇళ్లు పూర్తిగాతొలగిస్తే తాము రోడ్డున పడతామని, కనీసం ఉండడానికి కూడా నివాసాలు లేవని వాపోయారు. దీనిపై శిరీష స్పందిస్తూ నష్టపరిహారం పూర్తిగా చెల్లిస్తామని, నిర్వాసితులకు ఉన్న సమస్యలు తన తండ్రి, ఎమ్మెల్యే శివాజీతో మాట్లాడి పరిష్కరిస్తామని హామీఇచ్చారు. శంకుస్థాపన జరిగి తొమ్మిదేళ్లయినా బ్రిడ్జి నిర్మాణం పూర్తి కాకపోవడం దురదృష్టకరమని విలేఖరులతో తెలిపారు.ఇక్కడున్న ప్రత్యేక పరిస్థితులపై తాను మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడుతో మాట్లాడిన తర్వాత సమస్యల పరిష్కారం కోసం సీఈని ఇక్కడకు పంపించారని తెలిపారు. ఆమె వెంట ఎస్‌ఈ వి.రామచంద్ర,ఈఈ ఎస్.రామినాయుడు,డీఈఈ ఎస్.రామచంద్రరావు, జేఈలు జగన్మోహనరావు, శ్రీనివాసరావు, టీడీపీ పట్టణాధ్యక్షుడు లొడగల కామేశ్వరరావుయాదవ్, కార్యదర్శి బడ్డ నాగరాజు, వైస్ చైర్మన్ గురిటి సూర్యనారాయణ, కౌన్సిలర్లు రాంబాబు, కె.సురేష్‌కుమార్, టీడీపీ నాయకులు చంద్రశేఖర్‌త్యాడి, పుట్టాలోకనాథం పాల్గొన్నారు.

కంప్యూటర్‌పై పట్టు సాధించండి: ఆర్డీవో

కుంటికోట(హరిపురం): ప్రతి ఉద్యోగి కంప్యూటర్‌పై పూర్తిస్థాయిలో పట్టు సాధించాలని టెక్కలి ఆర్డీవో ఎం.వెంకటేశ్వరరావు తెలిపారు. మందస మండలంలోని కుంటికోట యువజన శిక్షణ కేంద్రం(వైటీసీ)లో రెండు రోజుల శిక్షణ కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఆయన మాట్లాడుతూ ప్రతి ఉద్యోగి తన విధి నిర్వహణను కంప్యూటర్‌పైనే చేపట్టాలని సూచించారు.ఈ ఆఫీస్‌లో వివిధ అవసరాలు, నిర్వహణ, వంటి వివిధ అంశాలపై కలెక్టరేట్ ఈడీఎం పి.ఇంద్రశేఖర్, ఈ ఆఫీస్ ఫైల్‌క్రియేషన్‌పై టెక్నికల్ అసోసియేట్ పి.గణేష్ శిక్షణ ఇచ్చారు. కార్యక్రమంలో జిల్లా హెచ్‌ఆర్‌డీ మేనేజర్ ఎం.మోహనరావు, వైటీసీ మేనేజర్ రామునాయుడు, ఆర్ఐ అమర్‌నాథ్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఆర్డీవో వెంకటేశ్వరరావు

సమరయోధులను స్ఫూర్తిగా తీసుకోండి

పలాస:స్వాతంత్ర్య సముపార్జనలో దేశం కోసం పోరాటం సాగించిన సమరయోధులను స్ఫూర్తిగా తీసుకోవాలని పలాస ప్రభుత్వ జూనియర్ కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ పి.గోవిందరావు తెలిపారు. క్విట్‌ఇండియా ఉద్యమం జరిగి 75 సంవత్సరాలు పూర్తికావడంతో కళాశాల చరిత్ర అధ్యాపకులు కొం డల మధుబాబు ఆనాటి విశేషాలను విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో అధ్యాపకులు చింతాడ శరత్‌బాబు, శిష్టు రామకృష్ణ, బెలగాన ప్రసాదరావు,కె.కేశవరావు, తపన్‌కుమార్ జెనా పాల్గొన్నారు.



మాట్లాడుతున్న గోవిందరావు

తెప్పలకు లయన్స్ క్లబ్ సన్మానం

పలాస: లయన్స్ జిల్లా 324ఎఐ పోర్ట్‌బ్లేయర్ (అండమాన్) లయన్స్‌క్లబ్ రజితోత్సవం, క్లోజ్డ్ ఇన్‌స్టాలేషన్ కార్యక్రమంలో జనజాగృతి సంస్థ అధ్యక్షుడు తెప్పల కృష్ణమూర్తిని సన్మానించారు.అక్కడి టీఎస్‌జీఎమరాల్డ్ హోటల్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో పలాస నుంచి వెళ్లిన కృష్ణమూర్తికి సత్కరించారు. కార్యక్రమంలో ప్రస్తుత, మాజీ అధ్యక్షులు సోమసుందర్, టిఆర్ .మురుగేషన్, ఉపగవర్నర్లు ఎ.ఘులాహుసేన్,కె.జగన్నాథన్,చార్టెడ్ అకౌంటెంట్ ఎ.మాణిక్యం పాల్గొన్నారు.



కృష్ణమూర్తిని సన్మానిస్తున్న లయన్ క్లబ్ సభ్యులు

10న విద్యాసంస్థల బంద్

పలాస: విద్యారంగ సమస్యల పరిష్కారానికి ఈనెల పదోతేదీన రాష్ట్రవ్యాప్తంగా విద్యాసంస్థల బంద్‌కు పిలుపునిచ్చినట్లు పీడీఎస్‌యూ రాష్ట్ర సహకార్యదర్శి ఎం.వినోద్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ హాస్టళ్ల మూసివేత, మాతృభాషలోనే బోధన, ప్రభుత్వ విద్యాసంస్థల్లో ఖాళీ పోస్టుల భర్తీ, విశ్వవిద్యాలయాల అభివృద్ధికి అధిక నిధులు, కార్పొరేట్ విద్యా సంస్థల్లో ఫీజుల దోపిడీ వంటి అంశాలు పరిష్కారానికి బంద్ చేస్తున్నామని పేర్కొన్నారు.

సినిమాలు

పలాస- కాశీబుగ్గ

హరిశంకర్--ఫిదా

రవిశంకర్-నక్షత్రం

భాస్కరరామ-నిన్నుకోరి

శ్రీవెంకటేశ్వర-దర్శకుడు

అన్నపూర్ణ-గౌతమ్‌నంద

మందస

మహేంద్ర...నక్షత్రం

మహారాజశ్రీ సోంపేట సీనియర్ సివిల్ జడ్జి కోర్టు వారి దివ్యసముఖమునకు
I.A.222/2016 in O.S. 16/2011

Cheekati Urmilamma
Maddu Kantamma(died) etc ... Plaintiffs.
Vs.
Gunti Seshamma etc. ... Defendants.
To
R.2 Gunti Bhaskara Rao, S/o late Rama Rao, Aged about 39 years, R/at: Vonkaluru Village & P.O., Vajrapukotturu Mandal, Srikakulam Dist.
R.3 Gunti Subrahmanyam, S/o late Rama Rao, Aged about 34 years, R/at: Vonkaluru Village & P.O., Vajrapukotturu Mandal, Srikakulam Dist.
R.4 Jogi Prabhavathi, w/o Purushottam, Aged about 38 years, R/at: Vonkaluru village & P.O., Vajrapukotturu Mandal, Srikakulam Dist.

Notice to Respondents 2 to 4

పై నెంబరు పాయింపు దావాలో, ఫైనల్ డిక్రీ జారీ చేయించగోరి దాఖలు చేసిన, పై పిటీషనులో కోర్టు వారు మీకు ఎన్ని పర్యాయములు నోటీసులు పంపించిననూ మీకు ఉద్దేశ పూర్వకంగా నోటీసులు పుచ్చుకొనక తప్పించుకొను చున్నందున, యీ పేపరు ప్రచురణ మూలంగా మీకు తెలియజేయునది ఏమనగా తే 18-08-2017 దీన ఉదయం 10-30 గంటలకు మీరు స్వయంగా గాని లేక వకీలు గారి ద్వారా గాని పై కోర్టులో హాజరై పై నెంబరు పిటీషనులో మీకు గల ఆక్షేపణలు తెలియజేసుకో వలయును. లేని పక్షమున సదరు పిటీషను మీ పరోక్షమున తీర్మాణించబడును.

కె.గోవర్ధనరావు,అడ్వకేటు,
సోంపేట-532 284,శ్రీకాకుళం జిల్లా

ఒడిశా

ఆలయాల్లో సంప్రోక్షణ

పర్లాకిమిడి:పర్లాకిమిడిలోని జగన్నాథ తదితర ఆలయాలు మంగళవారం వేకువజామున సంప్రోక్షణచేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.చంద్రగ్రహణం పురస్కరించుకొని సోమవారం మధ్యాహ్నం నుంచి ఆలయాలను మూసివేశారు. సోమవారం రాత్రి 10.40 గంటల నుంచి 12.40 గంట వరకూ గ్రహణం సంభవించింది. పొడుగు, పాతవెంకటేశ్వరాలయం, రామమందిరం, శివాలయాలు సంప్రోక్షణ అనంతరం పూజలు నిర్వహించారు.

సంఘ సేవకురాలి మృతికి సంతాపం

పర్లాకిమిడి:ప్రముఖ సంఘ సేవకురాలు వైశ్యరాజు అన్నపూర్ణమ్మ (86) మంగళవారం మృతిచెందారు. ఆమె రోటరీ మహిళా విభాగం సేవకురాలు గతంలో సేవలందించారు.ఆమె పెద్దకుమారుడు వీఎస్ఎన్.రాజు పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా,రెండోకుమారుడులోకనాథరాజు జిల్లా అదనపు వైద్యాధికారిగా ఉన్నారు. ఆమె మృతిపై పలువురు సంతాపం తెలిపారు.

రోడ్డు నిర్మాణానికి భూమిపూజ

పర్లాకిమిడి:పర్లాకిమిడి రాజవీధిలో గల మూడురోడ్ల జంక్షన్ నుంచి డోలో చెరువు వరకూ రోడ్డు నిర్మాణానికి మున్సిపల్ అధికారులు మంగళవారం భూమిపూజ చేశారు. కాంగ్రెస్ నాయకుడు రామస్వామి, బీజేడీ నాయకుడు కృష్ణపనులను ప్రారంభించారు. ఈ రోడ్డు పూర్తయితే డోలో చెరువు నుంచి రాజవీధి వైపు వెళ్లే వాహనచోదకుల అవస్థలు తీరనున్నాయి.





కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న, గ్యాస్ దిమ్మలతో ధర్నాచేస్తున్న బీజేడీ నాయకులు

వంట గ్యాస్ సబ్సిడీ ఎత్తివేతపై నిరసన

కలెక్టరేట్ వద్ద బీజేడీ నిరసన

పర్లాకిమిడి:కేంద్ర ప్రభుత్వం వంట గ్యాస్‌పై సబ్సిడీ ఎత్తివేయాలని నిర్ణయించడం సరికాదని బీజేడీ నాయకులు ఆరోపించారు. ఈ మేరకు మంగళవారం పర్లాకిమిడిలోని కలెక్టరేట్ వద్ద బీజేడీ మహిళా నాయకులు కేంద్రంలో మోడి ప్రభుత్వం వంటగ్యాస్‌పై సబ్సిడీ ఎత్తివేసేందుకు చేసిన ప్రకటనకు నిరసనగా ధర్నా నిర్వహించారు. తొలుత పర్లాకిమిడి పట్టణంలో ర్యాలీ నిర్వహించి కలెక్టరేట్‌కు చేరుకొని ధర్నా జరిపారు. ఈ సందర్భంగా మోహన ఎమ్మెల్యే బసంతిమల్లిక్ మాట్లాడుతూ 2014 ఎన్నికల సమయంలో బీజేపీ ఇచ్చిన వాగ్దానాలను తుంగలోకి తొక్కి ప్రజల నెత్తిన భారం మోపిందని ఆరోపించారు. వంట గ్యాస్‌పై సబ్సిడీ ఎత్తివేసి సిలిండర్‌పై ప్రతినెలా రూ.నాలుగు పెంచేందుకు తీసుకున్న నిర్ణయంతో సామాన్యులకు భారమవుతుందని తెలిపారు. ప్రజావ్యతిరేక నిర్ణయాన్ని కేంద్ర ప్రభుత్వం వెంటనే విరమించుకోవాలని డిమాండ్‌చేశారు. అనంతరం జిల్లా అధికారులకు బీజేడీ నాయకులు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో బీజేడీ జిల్లా అధ్యక్షుడు ప్రదీప్‌నాయక్ , నాయకులు కృ ష్ణ, జమేదార్‌పట్నాయక్, బబులపట్నాయక్,బప్పి, గుసాని సమితి అధ్యక్షురాలు చాపర తారకేశ్వరి, సమితులకు చెందిన అధ్యక్షులు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

మద్యం దుకాణం తొలగించండి

పర్లాకిమిడి: గ్రామానికి ఆనుకొని ప్రభుత్వం రోడ్డుపక్కనే ఏర్పాటుచేసిన మద్యం దుకాణం తొలగించాలని కొరసండ గ్రామస్థులు కలెక్టరేట్ వద్ద మంగళవారం ధర్నా నిర్వహించారు. దుకాణం ఏర్పాటు చేయడం వల్ల మహిళలు, విద్యార్థులకు ఇబ్బందులకు గురవుతున్నారని వాపో యారు. మద్యం దుకాణం తొలగించాలని సర్పంచ్ మోహనరావు ఆధ్వర్యంలో జిల్లా అధికారులకు వినతిపత్రం అందజేశారు.



కలెక్టరేట్‌లో ధర్నాచేస్తున్న కొరసండ గ్రామస్థులు

అల్లాడలో కలెక్టర్ వినతుల స్వీకరణ

పర్లాకిమిడి:గజపతి జిల్లా కాశీనగర్ సమితి అల్లాడలో కలెక్టర్ సుధామ్సుమోహన్‌శామల్ వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా లిడన్‌గుడ, తాబేలుగూడ, గోదర గ్రామస్థులు సమస్యలను కలెక్టర్‌కు వివరించారు. కార్యక్రమంలో బీడీవో మనోరంజన్‌సాహుతో పాటు పలువురు అధికారులు పాల్గొన్నారు.

మోహన సమితిలో బంద్ ప్రశాంతం



ర్యాలీ నిర్వహిస్తున్న నవనిర్మాణ మంచ్ నాయకులు

పర్లాకిమిడి:తమ గ్రామాల్లో విద్యుత్ సరఫరా కల్పించాలని, రోడ్డు పనులు నిర్వహించాలని, విద్యా తదితర మౌలిక వసతులు కల్పించాలని మోహన సమితి కేంద్రంలో నవనిర్మాణ సమితి మంగళవారం నిర్వహించిన బంద్ ప్రశాంతంగా ముగిసింది. సమితికి చెందిన అన్ని గ్రామాల ప్రజలు బంద్‌లో పాల్గొన్నారని నవనిర్మాణ సమితి సభ్యులు ఎన్.సహని తెలిపారు. సమితిలో సౌకర్యాలు మెరుగుపరచకపోతే రానున్న రోజుల్లో ఉద్యమం ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

నిఘా నీడలో వంశధార



తులగాం సమీపంలో డీఎస్పీ ఆధ్వర్యంలో మట్టిసేకరణకు రహదారిని అభివృద్ధిచేస్తున్న దృశ్యం

స్పిల్‌వే, హెడ్‌రెగ్యులేటర్ వద్ద కాంక్రీట్ పనులు ప్రారంభం

వంశధార పనులు యుద్ధప్రాతిపదికన నిర్వహించేందుకు అధికారులు ద్విముఖ వ్యూహం అవలంబిస్తున్నారు. ఒకవైపు నిర్వాసితులతో చర్చలు జరుపుతునే, భారీగా పోలీసులు బలగాలు మోహరించారు. అధునాతన డ్రోన్ కెమెరాలతో నిఘా ఏర్పాటుచేశారు. నిర్వాసి తులపై ఉక్కుపాదం మోపేందుకు పోలీసులు సన్నద్ధమవుతున్నారు. వంశధార రిజర్వాయర్ పరిసరాలు పోలీసులు నిఘా నీడలో ఉన్నాయి.

హిరమండలం:భారీ పోలీస్ బందోబస్తు మధ్య వంశధార రిజర్వాయర్ పనులు యుద్ధప్రాదికన నిర్వహించేందుకు అధికారులు సిద్ధమయ్యారు. ఈమేరకు 0 నుంచి ఏడో కిలోమీటర్ల వరకు పనులు చేసేందుకు కావలసిన మట్టిని సేకరించే పనులు, స్పిల్‌వే, హెడ్‌రెగ్యులేటర్ వద్ద కాంక్రిట్ పనులు మంగళవారం ప్రారంభించారు. రిజర్వాయర్ పరిసరాల్లో పోలీసుల పహారా వల్ల ఎప్పుడు ఏం జరుగుతుందో తెలియని పరిస్థితి నేపథ్యంలో ఒక వైపు నిర్వాసితులతో చర్చలు జరుపుతూనే మరోవైపు పనులు వేగవంతం చేసేందుకు అధికారులు చర్యలు చేపట్టారు.

డీఎస్పీ ఆధ్వర్యంలో...

హిరమండలం బ్యారేజీ సెంటర్ సమీపంలో స్పిల్‌వే, హెడ్ రెగ్యులేటర్, సర్‌ప్లస్ కాలువకు సంబంధించి కాంక్రిట్ పనులు ప్రారంభించారు.ఈ పనులు సమీపంలో భారీగా పోలీస్ పహారా ఏర్పాటుచేశారు. ఒకవైపు ఈ పనులు జరుగుతుండగానే ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు తులగాం సమీపంలో రిజర్వాయర్ నిర్మాణానికి కావలసిన మట్టి సేకరణ పనులు ప్రారంభించారు. డీఎస్పీ సుబ్రహ్మణ్యం, పాతపట్నం సీఐ ప్రకాశరావు ఆధ్వర్యంలో వంశధార ఈఈ సీతారాంనాయుడు, డీఈలు బ్రహ్మానందరెడ్డి, శ్రీనివాసులు, సోమాకంపెనీ ప్రతినిధులు, స్థానిక తహసీల్దార్ ఎం.కాళీప్రసాదరావు పర్యవేక్షణ లో యంత్రాలతో మట్టిసేకరణ పనులు ప్రా రంభించారు. తులగాం సమీపంలో మట్టిని సేకరించేందుకు గతంతో ఏర్పాటు చేసిన రహదారిని పోలీసులు, అధికారులు దగ్గర ఉండి లారీలు తిరిగేందుకు వీలుగా చదును చేయించారు.

ప్రతిఘటిస్తారా..?

గతంలో పలుసార్లు తులగాం సమీపంలో మట్టిని సేకరించేందుకు అధికారులు ప్రయ త్నించగా నిర్వాసితుల నుంచి ప్రతిఘటన ఎదురైన విషయం విదితమే. గ్రామంలో సమస్యలు పరిష్కరించకుండా ఈ ప్రాంతంలో మట్టిసేకరిస్తే సహించేదిలేదని నిర్వాసితులు హెచ్చరించడంతో అధికారులు వెనక్కి తగ్గారు. సుమా రు ఏడాదిగా మట్టి సేకరణ పనులు నిలిపివేశారు. ప్రస్తుతం రిజర్వా యర్ పనులు వేగవంతం చేయాలంటే ఇక్కడ మట్టి సేకరణ తప్పనిసరి కావడం తో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పోలీసు బందోబస్తు మధ్య పనులు ప్రారంభించారు. అయితే తులగాం గ్రామ స్థుల నుంచి బుధవారం ఎటువంటి ప్రతి ఘటన ఎదురవుతుందోనని అధికారులకు అంతుపట్టడంలేదు. ఈనేపథ్యంలో గ్రామానికి చెందిన నాయకులతో చర్చి స్తున్నారు.తులగాం గెడ్డ మూసివేయడం జరగ దని, ఆ పనులు రిజర్వాయర్ నిర్మాణం పూర్తి కావస్తున్న సమయంలో మాత్రమే చేస్తామని అధికారులు చెబుతున్నారు. మట్టిసేకరణ పనులకు సహకరించాలని కోరుతు న్నారు.

● ముఖ్యమంత్రి పర్యవేక్షణలో...

వంశధార రిజర్వాయర్ పనులు పూర్తిగా ముఖ్యమంత్రి పర్యవేక్షణలో జరుగుతున్నాయని అధికార వర్గాలు చెబుతున్నాయి. నిర్వాసితుల సమస్యల పరిష్కారానికి రూ.420 కోట్లు మంజూరు చేసినా పనులు నత్తనడకన సాగుతుండడంతో ముఖ్యమంత్రి అధికారుల పనితీరుపై అసంతృప్తి వ్యక్తం చేసిన విషయం విదితమే. పనులు వేగవంతం చేసి గడువులోగ రిజర్వాయర్ పనులు పూర్తి చేసేందుకు ఎప్పటికప్పుడు కలెక్టర్, ఎస్పీలతో సమీక్షిస్తున్నట్లు తెలుస్తోంది.

నేడు నిర్వాసితులతో ఆర్డీవో చర్చలు

మండలంలోని గార్లపాడు, తులగాం గ్రా మాలకు చెందిన నిర్వాసితులతో పాలకొండ ఆర్డీవో బుధవారం చర్చలు జరపనున్నారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వాసిత గ్రామనికి చెందిన నాయకులతో జరిపిన చర్చల స మయంలో గార్లపాడు వద్ద ఖాళీగా ఉంచిన రిజర్వాయర్ గట్టు వద్ద పనులు చేసేందుకు అవకాశం ఇవ్వాలని అధికారులు కోరారు. అయితే తమ చేతుల్లో ఏమీలేదని గ్రామానికి వచ్చి ప్రజలతో చర్చలు జరపాలని నిర్వాసి తులు కోరారు. ఈ మేరకు ఆర్డీవో బుధవారం గార్లపాడు గ్రామస్థులతో పాటు మట్టి సేకరించేందుకు అంగీకరించాలని తులగాం గ్రామస్థులతో పాటు సమావేశం నిర్వహించనున్నారు.

డ్రోన్ కెమెరాలతో పర్యవేక్షణ

రిజర్వాయర్ పనులు ప్రారంభంకావడంతో నిర్వాసితుల నుంచి ఎటువంటి ఆందోళన ఎదురైన ఎదుర్కొనేందుకు పోలీసులు అధునాతన సాంకేతికతను ఉపయోగిస్తున్నారు. ఆందోళనలో పాల్గొన్న నిర్వాసితులను గుర్తించేందుకు డ్రోన్ కెమెరాలను వాడుతున్నారు. 207 వజ్రా వాహనాలను సిద్ధంచేశారు. వాహనాలు నిర్వాసితులను చెదరగొట్టేం దుకు అవసరమైతే రబ్బరు బులెట్లు ప్రయోగించేం దుకు ఉపయోగపడుతాయని అధికారులు చెబుతున్నారు. ఎప్పటికప్పుడు సమాచారం తెలుసుకునేందుకు ప్రతి పోలీస్ అధికారికి వాకీటాకీలను అందజేశారు.

విద్యతోనే అభివృద్ధి సాధ్యం

● ఎమ్మెల్యే గుండ లక్ష్మీదేవి ● డైట్ మోడల్ స్కూల్‌లో ఆనంద లహరి ప్రారంభం ● జిల్లాలో 72 పాఠశాలల్లో అమలు


జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే లక్ష్మీదేవి

డైట్ ప్రాంగణం(గార) : విద్యతోనే అభివృద్ధి సాధ్యపడుతుందని, ముఖ్యమంత్రి చంద్రబాబు విద్యాభివృద్ధికి అత్యంత ప్రాధాన్యమిస్తున్నారని ఎమ్మెల్యే గుండ లక్ష్మీదేవి అన్నారు. రాష్ట్ర విద్యాశాఖ, సర్వశిక్షాభియాన్ సంయుక్తంగా అమలు చేస్తున్న ఆనంద లహరి అభ్యసన కార్యక్రమాన్ని వమరవెల్లి డైట్ ప్రాంగణంలోని మోడల్ స్కూల్‌లో మంగళవారం ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, మారుతున్న కాలానికి అనుగుణంగా విద్యా బోధన ఉండాలన్నారు. అప్పుడే విద్యార్థులకు చదువుపై ఆసక్తి పెరుగుతుందని ఆమె తెలిపారు. తద్వారా ప్రభుత్వ పాఠశాలలు బలోపేతమవుతాయన్నారు.ఆనందలహరి అభ్యసన కార్యక్రమం అమలులో శ్రీకాకుళం జిల్లా ముందుండేలా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని ఆమె సూచించారు.

72 పాఠశాలలు ఎంపిక

డీఈవో ఆబోతులు ప్రభాకరరావు మాట్లాడుతూ, జిల్లాలో ఆనందలహరి కార్యక్రమాన్ని 72 ప్రభుత్వ పాఠశాలల్లో అమలు చేయనున్నట్టు చెప్పారు. దీనికోసం ప్రతి మం డలంలో రెండు పాఠశాలలను ఎంపికచేశా మన్నారు. భవిష్యత్‌లో అన్ని పాఠశాలల్లో ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తామన్నారు. డైట్ మోడల్ స్కూల్‌ను డెమో పాఠశాలగా ఎంపిక చేయడం సంతోషంగా ఉందని ఆయన తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల విద్యా విధానంలో మార్పులను తీసుకురావడం కోసం ఆనందలహరి కార్యక్రమం దోహదపడుతుందని సర్వశిక్షాభియాన్ పీవో త్రినాథరావు తెలిపారు. అనంతరం ఆనంద లహరి అభ్యసన కరపత్రాలను ఆవిష్కరించారు.

మొక్కలు నాటిన ఎమ్మెల్యే

డైట్‌మోడల్ స్కూల్ ఆవరణలో ఎమ్మెల్యే గుండ లక్ష్మీదేవి, అధికారులు, ప్రజాప్రతినిధులు మొక్కలు నాటారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటడంతో పాటు సంరక్షించాలని ఆమె కోరారు. కార్యక్రమంలో డైట్ ప్రిన్సిపాల్ తిరుపతినాయుడు, ఆనందలహరి శిక్షకుడు బి.రాజేశ్వరరావు, ఎంపీపీ ప్రతినిధి గుండ భాస్కరరావు, జడ్పీటీసీ ప్రతినిధి జీవీ రమణమూర్తి, మాజీ సర్పంచ్ ఎల్.రాధాకృష్ణారెడ్డి, కళింగపట్నం సర్పంచ్ పొట్నూరు కృష్ణమూర్తి, ఎంఈవో మామిడి భాస్కరరావు, తహసీల్దార్ ఎ.సింహాచలం ఎంపీడీవో పక్కి కాంతారావు, అధ్యాపకులు, తదితరులు పాల్గొన్నారు.

పారిశ్రామికవేత్తలు ముందుకు రావాలి

● సామాజిక బాధ్యతగా...పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలి ● కలెక్టర్ ధనుంజయరెడ్డి పిలుపు


మాట్లాడుతున్న కలెక్టర్ ధనుంజయరెడ్డి

కలెక్టరేట్: పారిశ్రామిక వేత్తలు సామాజిక బాధ్యతగా ముందుకు వచ్చి జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని కలెక్టర్ కె.ధనుంజయరెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం ఆయన తన కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లాలోని వివిధ పారిశ్రామిక రంగాలకు చెందిన ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. జిల్లాలో 3,308 ప్రభుత్వ పాఠశాలలు ఉన్నాయని, వీటిలో తాగునీటి సౌకర్యం లేని పాఠశాలలు 1634 ఉన్నాయని కలెక్టర్ తెలిపారు. న్నారు. మంచినీటి లభ్యతకు అవకాశం లేని పాఠశాలలు 276 ఉన్నాయన్నారు. సామాజిక బాధ్యతగా ఈ పాఠశాలల్లో రన్నింగ్ వాటర్ సదుపాయాన్ని కల్పించాలని కలెక్టర్ కోరారు. అలాగే, 32 కేజీబీవీల్లో ఆర్‌వో ప్లాంట్‌లను ఏర్పాటు చేయాల్సి ఉంటుందన్నారు. ప్రతి మండలంలోని పాఠశాలలను ఒక క్లస్టరుగా ఏర్పాటు చేస్తున్నామని, ఆయా క్లస్టర్లను పారిశ్రామికవేత్తలు దత్తత తీసుకోవాలని ఆయన సూచించారు. ఎంపీ ల్యాడ్స్‌తో రాజాం, ఎచ్చెర్ల పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల్లో ఫర్నీచర్, ఇతర మౌలిక సదుపాయాలను కల్పిస్తున్నామన్నారు. అదే విధంగా రక్షణ గోడలు, మరుగుదొడ్లు, స్వచ్ఛ భారత్, మొక్కలునాటే కార్యక్రమాలు చేపడుతున్నామని కలెక్టర్ వివరించారు. సమావేశంలో జిల్లా పరిశ్రమలశాఖ జీఎం గోపాలకృష్ణ, సర్వశిక్షాభియాన్ పీడీ ఎస్.తిరుపతిరావు, సాంఘిక సంక్షేమశాఖ డీడీ ధనుంజయరావు, సంక్షేమశాఖాధికారి శ్రీదేవి, నాగార్జున అగ్రికమ్ వైస్ ప్రెసిడెంట్ సీవీ రాజులు, రెడ్డిస్ ల్యాబ్ హెచ్‌ఆర్ స్వామి, ట్రాన్స్‌వరల్డ్ ఏజీఎం రవిచంద్రన్ పాల్గొన్నారు.


హాజరైన అధికారులు, పారిశ్రామిక వేత్తలు

వంశధార నిర్వాసితులకు అండగా అఖిల పక్షం

● రౌండ్‌టేబుల్ సమావేశంలో తీర్మానం

(శ్రీకాకుళం సిటీ)

న్యాయబద్ధమైన డిమాండ్ల సాధనకోసం పోరాడుతున్న వంశధార నిర్వాసితులకు అండగా నిలిచేందుకు అఖిలపక్ష నాయకులు నిర్ణయించారు. మంగళవారం శ్రీకాకుళం ఎన్జీవో హోంలో నిర్వహించిన రౌండ్‌టేబుల్ సమావేశంలో ఈ మేరకు తీర్మానం చేశారు. సమావేశంలో సీపీఎం రాష్ట్రనేత బవిరి కృష్ణమూర్తి మాట్లాడుతూ, నిర్వాసితులకు 2013 భూసేకరణ చట్టాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. 72 శాతం పనులు పూర్తయ్యాయని ప్రభుత్వం చెబుతుందని, వాస్తవానికి 20 శాతం కూడా పూర్తికాలేదని వివరించారు. రాజశేఖర్‌రెడ్డి హయాంలో రూ.800 కోట్లతో ప్రాజెక్ట్ ప్రారంభించగా ఇప్పటికి రూ.2500 కోట్లు నిధులు కేటాయించినా ప్రాజెక్టు పనులు ప్రారంభదశను కూడా దాటలేదన్నారు. పోలీసులతో వంశధార నిర్వాసితులను నిర్బంధించి పోరాటాన్ని అణచివేయడం సరికాదన్నారు. వైసీపీ జిల్లా అధ్యక్షురాలు రెడ్డి శాంతి మాట్లాడుతూ, నిర్వాసితులకు మౌలిక సదుపాయాలు కల్పించడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. కార్యక్రమంలో వివిధ ప్రజా సంఘాల నాయకులు ఎన్.కృష్ణమూర్తి, చాపర వెంకటరమణ, చౌదరి తేజేశ్వరరావు, తాండ్ర అరుణ, నరసింహమూర్తి పాల్గొన్నారు.


మాట్లాడుతున్న సీపీఎం నేత కృష్ణమూర్తి

జిల్లాలో బీజేపీ శక్తిని చూపిస్తాం

● పార్టీ జిల్లా అధ్యక్షుడు కోటగిరి



మాట్లాడుతున్న కోటగిరి

టెక్కలి: జిల్లాలో 2018 నాటికి వంద శాతం బూత్ కమిటీలు ఏర్పాటు చేసి బీజేపీ శక్తిని చూపిస్తామని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు కోటగిరి నారాయణరావు అన్నారు. మంగళవారం ఆయన స్థానిక బీజేపీ కార్యాలయంలో విలేఖరులతో మాట్లాడారు. జాతీయ అధ్యక్షుడు అమిత్‌షా సూచనల మేరకు బూత్ స్థాయి కమిటీలను బలోపేతం చేస్తున్నామన్నారు. జిల్లాలో 2.40 లక్షల సభ్యత్వాలు, 1,450 క్రియాశీలక సభ్యత్వాలను మండల కమిటీలు, నియోజకవర్గ ఇన్‌చార్జిల నేతృత్వంలో నమోదు చేశామన్నారు. టెక్కలి మండలంలో బీజేపీ సభ్యత్వం 2,500 వరకు పెరిగిందన్నారు. ఈనెల 20నాటికి బూత్‌కమిటీల ప్రక్రియ పూర్తవుతుందని ఆయన తెలిపారు. పలాస, టెక్కలి, ఇచ్ఛాపురం, రాజాం, భామిని వంటి ప్రాంతాల్లో త్వరలో సమావేశాలు ఏర్పాటు చేస్తామన్నారు. ఈ నెల 12 తరువాత శ్రీకాకుళంలో నిర్వహించే సమావేశానికి కేంద్ర మంత్రులు, రాష్ట్ర నాయకులు హాజరవుతారని ఆయన చెప్పారు. సమావేశంలో బీజేపీ నాయకులు ప్రొఫెసర్ హనుమంతు ఉదయభాస్కర్, నడుపూరి లక్ష్మీనారాయణ, చింతాడ చిన్నారావు, బొంతల అప్పయ్య, మీనాబాబు, జీరు రామ్మోహన్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

శ్రీముఖలింగేశ్వర ఆలయంలో సంప్రోక్షణ



శ్రీముఖలింగం (జలుమూరు): చంద్రగ్రహణం సందర్భంగా సోమవారం సాయంత్రం మూసివేసిన శ్రీముఖలింగేశ్వర ఆలయాన్ని మంగళవారం ఉదయం అర్చకులు సంప్రోక్షణ నిర్వహించి తెరిచారు. ముందుగా విఘ్నేశ్వరపూజ, పుణ్యాహవచనం నిర్వహించి ఆలయాన్ని శుద్ధి చేశారు. అనంతరం అనంతరం భక్తులకు స్వామి దర్శనానికి అనుమతించారు. భక్తులు వంశధారనదిలో గ్రహణ స్నానాలు నిర్వహించి స్వామిని దర్శించుకున్నారు. కార్యక్రమంలో అర్చకుల సంఘం అధ్యక్షులు పెద్దలింగన్న, నారాయణమూర్తి, అచ్యుత, అప్పారావు, శివ దేవాదాయ సిబ్బంది పాల్గొన్నారు.

అష్టతీర్థ రాజమహాయోగం ఆదాయం రూ.4.17 లక్షలు

ఎనిమిది రోజుల పాటు నిర్వహించిన అష్టతీర్థ రాజమహాయోగం ఉత్సవాల సందర్భంగా ఆలయానికి రూ.4.17 లక్షల ఆదాయం వచ్చినట్టు ఆలయ ఈవో వి.వి.సూర్యనారాయణ తెలిపారు. ప్రత్యేక దర్శన టికెట్ల ద్వారా రూ.1,89,860, గుడ్డ హుండీ ద్వారా రూ.1,54,842, ప్రసాదం ద్వారా రూ.60వేలు, కేశఖండన, స్వామివారి ఫొటోల విక్రయం, ఇతర మార్గాల ద్వారా మిగిలి ఆదాయం వచ్చినట్టు ఈవో తెలిపారు.

తెరుచుకున్న ఆదిత్యుని ఆలయం

అరసవల్లి: చంద్రగ్రహణం అనంతరం మంగళవారం ఉదయం 7 గంటలకు సంప్రోక్షణ చేసి అరసవల్లి ఆదిత్యుని ఆలయాన్ని తెరిచారు. స్వామివారికి అభిషేకం నిర్వహించి అనంతరం భక్తులకు అనుమతించారు.

జగన్ వ్యాఖ్యలపై శిరీష ఆగ్రహం

కలెక్టరేట్: నంద్యాలలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుపై వైసీపీ అధినేత జగన్ చేసిన అనుచిత వ్యాఖ్యలపై టీడీపీ జిల్లా అధ్యక్షురాలు గౌతు శిరీష తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రజా మనిషి చంద్రబాబుని నడిరోడ్డుపై కాల్చి చంపుతామనడానికి జగన్‌కు నోరు ఎలా వచ్చిందని మండిపడ్డారు. 40 ఏళ్ల తన రాజకీయ జీవితంలో చంద్రబాబు ఎదుటివారిపై ఏనాడూ అనుచిత వ్యాఖ్యలు చేయలేదన్నారు. పదేళ్లు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కూడా అధికార పక్షంపై హుందాగా వ్యవహరించారని గుర్తు చేశారు. రాజకీయ విమర్శలు చేశారే తప్ప వ్యక్తిగత దూషణలకు పోలేదన్నారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం చంద్రబాబు అహర్నిశలు కష్టపడి పని చేస్తున్నారని, దీన్ని చూసి జగన్ ఓర్వలేకపోతున్నారన్నారు. రాష్ట్ర అభివృద్ధిని జగన్ అడ్డుకుంటున్నారని ఆమె ఆరోపించారు. ఫ్యాక్షన్ రాజకీయాలకు ఆయన అలవాటుపడ్డారని విమర్శించారు. ఇటువంటి వ్యక్తికి రాష్ట్రాన్ని అప్పగిస్తే నట్టేట ముంచుతారన్నారు. ప్రజలే జగన్‌కు తగిన బుద్ధి చెబుతారన్నారు. వెంటనే చంద్రబాబుకు క్షమాపణ చెప్పాలని ఆమె డిమాండ్ చేశారు.

జిల్లాలో విద్యుత్ విజిలెన్స్ దాడులు

● 82కేసులు నమోదు ● రూ. 8.92లక్షల అపరాధ రుసుం విధింపు

కలెక్టరేట్ : జిల్లాలో ఏపీఐడీసీఎల్ ఆధ్వర్యంలో దాడులు నిర్వహించినట్టు చీఫ్‌విజిలెన్స్ అధికారి ఎం.శ్రీనివాసరావు, డీపీఈ ఎస్ఈ ఆర్ఎస్‌వీ కృష్ణమోహన్ తెలిపారు. మంగళవారం గార, సంతబొమ్మాళి, నరసన్నపేట , శ్రీకాకుళం, ఆమదాలవలస, రణస్థలం, లావేరు, ఎచ్చెర్ల మండలాల్లో ఆకస్మిక దాడులు నిర్వహించామని తెలిపారు. 12 విద్యుత్ చౌర్యం కేసులు, అదనపులోడు, షార్ట్‌ఫాల్, బ్లాక్ బిల్లింగ్, మాల్ ప్రాక్టీస్‌కు సంబంధించి 70 కేసులు నమోదు చేసినట్టు వారు చెప్పారు. రూ.8.92 లక్షలు అపరాధ రుసుం విధించినట్టు తెలిపారు. ఈ దాడుల్లో శ్రీకాకుళం విజిలెన్స్ సీఐ రవిప్రసాద్, డీపీఐ డీఈ ఎం.వెంకటేశ్వరరావు ఉన్నారు.

ల్యాబ్‌టెక్నిషియన్‌ల పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

జాతీయ ఆరోగ్యమిషన్ ద్వారా జిల్లా బ్లడ్ బ్యాంక్‌లో ల్యాబ్‌టెక్నిషియన్ పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్టు వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఎస్.తిరుపతిరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఏడాది కాలానికి కాంట్రాక్టు పద్ధతిపై నియమించనున్నట్టు ఆయన తెలిపారు. దరఖాస్తులను ఈనెల 18 సాయంత్రం 5గంటలోగా అందించాలన్నారు.

‘ఏబీఎన్-ఆంధ్రజ్యోతి’ రైతు అవగాహన సదస్సు


విజయవంతం

● ఉత్సాహంగా పాల్గొన్న రైతులు
● ‘ఏబీఎన్-ఆంధ్రజ్యోతి’పై కలెక్టర్ ప్రశంసల జల్లు
● హర్షం వ్యక్తం చేసిన అధికారులు

‘ఏబీఎన్-ఆంధ్రజ్యోతి’ ఆధ్వర్యంలో ఆత్మ-వ్యవసాయశాఖ భాగస్వామ్యంతో మంగళవారం జడ్పీలో నిర్వహించిన రైతు సదస్సు విజయవంతమైంది. జిల్లా నలుమూలల నుంచి భారీగా తరలివచ్చిన రైతులు ఎంతో ఉత్సాహంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. వ్యవసాయ శాస్త్రవేత్తలు అందించిన సూచనల్ని శ్రద్ధగా ఆలకించారు. కలెక్టర్ ధనుంజయరెడ్డి, ఎమ్మెల్యే గుండ లక్ష్మీదేవి, డీసీసీబీ అధ్యక్షుడు దోల జగన్, వ్యవసాయశాఖ సంయుక్త సంచాలకులు రామారావు, డ్వామా పీడీ కూర్మారావు, డీఆర్డీఏ పీడీ కిశోర్‌కుమార్, నీటిపారుదల శాఖ ఈఈ బోర రవీంద్ర, ఇతర వ్యవసాయ అనుబంధ రంగాల అధికారులు అన్నదాతలకు ప్రత్యేక సూచనలు, సలహాలు అందజేశారు. ఇక సదస్సు ప్రాంగణంలో ఏర్పాటుచేసిన స్టాల్స్ అందర్నీ ఆకట్టుకున్నాయి.

(శ్రీకాకుళం,ఆంధ్రజ్యోతి/ ఎచ్చెర్ల)





ఓ రైతు ఇలా..

హాజరైన వివిధ శాఖల అధికారులు



రైతు అవగాహన సదస్సులో కలెక్టర్ తదితరులు



సదస్సుకు తరలివస్తున్న ఉద్యోగులు, రైతులు





సదస్సుకు హాజరవుతున్న రైతులు

రైతు దేవుడితో సమానం

పంట పండించే రైతు దేవుడితో సమానం. కొందరి వల్లే జిల్లా వెనుకకు నెట్టబడింది. అదనపు రాయితీపై వ్యవసాయ పరికరాలు ఇచ్చేందుకు కలెక్టర్ చూపిన చొరవ ఆదర్శనీయం. ఉపాధిహామీ పనుల్ని వ్యవసాయరంగానికి అనుసంధానం చేసే విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లా. గ్రామాల్లో చెరువుల్ని రైతులే సంరక్షించుకోవాలి.

- గుండ లక్ష్మీదేవి, ఎమ్మెల్యే



వ్యవసాయ ఉత్పత్తుల్ని పెంచాలి

జిల్లాలో వ్యవసాయ ఉత్పత్తుల్ని పెంచాలి. సాగులో ఆధునిక విధానంపై రైతులు దృష్టిసారించాలి. ఇకపై పంట రుణాలు కూడా రైతులకు డీసీసీబీ ద్వారా ఇచ్చేలా కలెక్టర్ చొరవ చూపాలి. రైతుల కోసం ఇటువంటి కార్యక్రమాల్ని చేపడుతున్న ‘ఏబీఎన్-ఆంధ్రజ్యోతి’ యాజమాన్యానికి అభినందనలు.

- దోల జగన్, డీసీసీబీ అధ్యక్షుడు



హెక్టార్‌కు 5.41టన్నుల దిగుబడే లక్ష్యం

జిల్లాలో 2.7లక్షల హెక్టార్లలో ఖరీఫ్ సాగవుతోంది. ఈ ఏడాది ఏకంగా 5.41 టన్నుల దిగుబడికి చర్యలు తీసుకున్నాం.2.12లక్షల సోయిల్ హెల్త్‌కార్డుల్ని పంపిణీచేశాం. సేంద్రియ పదార్థం రెట్టింపునకుగాను పచిరొట్ట విత్తనాలను పంపిణీ చేస్తున్నాం. 586క్వింటాళ్ల సూడోమోనాస్‌ను విత్తనశుద్ధి కోసం అందజేశాం. రైతు సంఘాలను నెలకొల్పి.. సాగులో నత్రజని వాడకాన్ని తగ్గించాం.

-జె.రామారావు, వ్యవసాయశాఖ సంయుక్త సంచాలకులు

సూచనలు పాటిస్తే అధిక దిగుబడులు



రైతులు సాగు విధానంలో మెలకువలు, సూచనలు పాటిస్తే ఆశించిన స్థాయిలో దిగుబడి పొందచ్చు. కచ్చితంగా పంట మార్పిడి చేపట్టాలి. ఆత్మ ప్రాజెక్టు తరఫున జిల్లాలో రూ. 28లక్షల ఖర్చుతో 398ప్రదర్శనలు ఇచ్చాం. రైతులకు సంపూర్ణ అవగాహన కల్పిస్తున్నాం.

- ప్రమీల, ఆత్మ పీడీ



ప్రతి సంఘానికీ రివాల్వింగ్ ఫండ్

జిల్లాలో మహిళా సంఘాల మాదిరిగా రైతు ఉత్పత్తి సంఘాలను ఏర్పాటుచేస్తున్నాం. చిన్న సంఘాలకు రూ. 10వేలు, పెద్ద సంఘాలకు ఏకంగా రూ. 10లక్షలు రివాల్వింగ్ ఫండ్‌ను ఇచ్చి ప్రోత్సహిస్తున్నాం. అంతేకాకుండా స్త్రీనిధి ద్వారా ఎవరి అనుమతిలేకుండానే అనుబంధరంగా ఆవులు, మేకలు, బర్రెలు, ట్రాక్టర్లు, అజొల్లా పెంపకం, పెరటి కోళ్ల వంటివి సంఘాలకు పంపిణీచేస్తున్నాం. ఈ ఏడాది 3500ఎకరాల్లో మొక్కలు నాటించడమన్నది లక్ష్యంగా నిర్ణయించుకున్నాం. స్వచ్ఛంద సంస్థలు ఏర్పాటుచేస్తున్న సంఘాల్లో కూడా రైతులు సభ్యులు ఉండడం వల్ల ఇబ్బంది ఉండదు. పూలతోటల పెంపకం వల్ల ప్రయోజనం ఉంది. స్వయంశక్తి సంఘాలు ఏకగ్రీవంగా తీర్మానించి ఎలాంటి యాక్టివిటీ చేపట్టినా ప్రోత్సహిస్తాం.

- కిశోర్‌కుమార్, డీఆర్డీఏ ప్రాజెక్టు డైరెక్టర్

రాయితీపై డ్రిప్ పరికరాలు

రైతులందరికీ రాయితీపై డ్రిప్ పరికరాలు లభిస్తాయి. ఏడేళ్ల గడిచాక అదనంగా పరికరాలు మంజూరుకానున్నాయి. పెద్ద రైతులకు 50 శాతం రాయితీపైన, సన్నకారు రైతులకు 75శాతం రాయితీపైన పరికరాలు ఇస్తున్నాం. ప్రస్తుతం పరికరాల కోసం రిజిస్ట్రేషన్ ప్రక్రియ జరుగుతోంది. జీఎస్టీ ప్రభావంతో ఒక నెల పైపుల సరఫరా నిలిచిపోగా, ప్రస్తుతం పునరుద్ధరణ జరిగింది. నీటిని వృథా చేయకుండా సూక్ష్మసేద్యంపై రైతులు దృష్టిసారించాలి.

- జమదగ్ని, పీఎంఐపీ పీడీ



నీటిని పొదుపుగా వాడుకోకుంటే ఇబ్బందికరమే

నీటిని పొదుపుగా వాడుకోకుంటే భవిష్యత్‌లో తీవ్ర పరిణామాలు ఎదుర్కోక తప్పదు. అందుకే గ్రామాలకు అనుగుణంగా నీటికి కూడా బడ్జెట్‌ను రూపొందిస్తున్నాం. ప్రతి శనివారం వనం-మనం కార్యక్రమంలో భాగంగా మొక్కలను నాటుతున్నాం. ఇప్పటికే పంట సంజీవిని, నీటి గుంతలు, కొలనులు తవ్వకాలు వంటివి చేపట్టాం. జిల్లాలో జిల్లా నీటియాజమాన్య సంస్థ ద్వారా రైతులకు మేలు చేకూర్చేందుకు రూ. 114కోట్లు ఖర్చుచేశాం.

- కూర్మారావు, డ్వామా పీడీ



వ్యాఖ్యాత జగన్నాథనాయుడు



హాజరవుతున్న మహిళా అధికారులు

సాగు విధానంలో మార్పులు రావాలి - కలెక్టర్ ధనుంజయరెడ్డి

జిల్లాలో అత్యధిక వర్షపాతం నమోదవుతున్నా...పంటల దిగుబడి మాత్రం అత్యల్పంగానే ఉందని కలెక్టర్ అన్నారు. ‘ముఖ్యంగా సాగు విధానంలో మరిన్ని భారీ మార్పులు రావాలి. ఉత్పత్తి పెంచితేనే ఆదాయం రెట్టింపవుతుందన్న విషయాన్ని రైతులు గ్రహించాలి. కేవలం అనుభవం ఆధారంగా కాకుండా సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకుని మరిన్ని లాభాలు ఆర్జించాలి. ప్రస్తుతం సాగునీటి ప్రాజెక్టుల నుంచి పూర్తిస్థాయిలో సాగునీరు అందడం లేదన్న విషయం వాస్తవమే. వచ్చేఏడాదికి వంశధార ఫేజ్ 2 పనులు పూర్తవుతాయి. ఖరీఫ్‌లో మాదిరిగా రబీలోనూ 6లక్షల ఎకరాల మేర సాగు జరిగేలా చర్యలు తీసుకున్నాం. ఇప్పటికే 400బోర్లను ఎన్టీఆర్ జలసిరి పథకంలో తవ్వించాం. ఈఏడాది ఏకంగా 5వేల బోర్లను తవ్వించేందుకు లక్ష్యం విధించాం. అవసరం మేరకే సాగునీటిని వినియోగించుకోవాలి. ఈవిషయంలో శాస్త్రవేత్తల సలహాలసూచనల్ని పాటించాలి. సూక్ష్మ సేద్యం వల్ల ఈఏడాది 7వేల హెక్టార్లలో సాగుచేసేందుకు ప్రోత్సహించాం. డ్రిప్ ద్వారా సాగు వల్ల 30శాతం దిగుబడి పెరుగుతుంది. వ్యవసాయ శాఖ రాష్ట్ర డైరెక్టర్‌గా ఉన్న సమయంలో 75 శాతం రాయితీపై పచ్చిరొట్ట విత్తనాలను సరఫరా చేసి ఆతర్వాత ఇక్కడి కలెక్టర్‌గా చేరా. ఇకపై ఖరీఫ్‌లో ముందుగానే సాగునీటిని విడిచిపెడతాం. వర్షంపై ఆధారపడి వరి పంట సాగుచేయొద్దు. నీటి సౌకర్యం ఉంటేనే పంటలు సాగు చేయాలి. ఆధునిక యంత్రాలను వినియోగించి సాగు చేయడం వల్ల కూలీల కొరతను అధిగమించవచ్చు. రైతులు రెండో పంటకు అలవాటు పడాలి. రబీలో ఎట్టిపరిస్థితుల్లో కూడా వరిని పండించరాదు. వేరుశనగ, నువ్వులు తదితర వాటిని సాగుచేయడం వల్ల ప్రయోజనం ఉంటుంది. వ్యవసాయ యాంత్రీకరణ కోసం రాష్ట్రంలో అత్యధికంగా ఈ జిల్లాలోనే రూ. 25కోట్లను ఖర్చుచేస్తున్నాం. ఇప్పటికీ పంట రుణాల కోసం బ్యాంకులో రైతులు ఇబ్బందులకు గురవుతున్నారు. అందుకే డీసీసీబీ ద్వారానే పంట రుణాలు ఇచ్చేలా చర్యలు తీసుకున్నాం. వ్యవసాయ అనుబంధ రంగాలైన పౌల్ట్రీ, మత్స్య, డెయిరీ రంగాల్ని ప్రోత్సహిస్తున్నాం. బారువ గోశాలలో ఉన్న ఆవుల్ని రైతులకు అందజేసేలా చర్యలు తీసుకున్నాం. కేవలం పంటల్లో కలుపు నివారణ కోసం రూ. 6కోట్లు నిధులు మంజూరయ్యాయి. అపోహలు లేకుండా రైతులు సాగుచేస్తున్న పంటలకు బీమా చేయించుకోవాలి. ఉపాధి పనుల అనుసంధానం చేయాలన్న విషయంలో ప్రభుత్వం నుంచి ఉత్తర్వులు జారీకావాల్సి ఉంది. రైతుల ప్రయోజనం కోసం ‘ఏబీఎన్-ఆంధ్రజ్యోతి’ చూపిస్తున్న చొరవ అభినందనీయం.’ అని కలెక్టర్ అన్నారు.

కాలువ ద్వారా సాగునీరు అందడం లేదు



నారాయణపురం ప్రాజెక్ట్ వద్ద సాగునీరు విడుదలలో జాప్యం వల్ల ఖరీఫ్ ఆలస్యమవుతుంది. ఈ నేపథ్యంలో రబీ సీజన్‌లో సాగు చేయడానికి వీలుండడం లేదు. ఖరీఫ్‌లో సాగునీరు సకాలంలో విడిచిపెడితేనే రబీ సీజన్‌లో లబ్ధి పొందే వీలుంది.

- జి.విశ్వనాథం, ఖాజీపేట, శ్రీకాకుళం రూరల్



కలెక్టర్ ధనుంజయరెడ్డికి స్వాగతం పలుకుతున్న ‘ఆంధ్రజ్యోతి ’ బ్రాంచ్ మేనేజర్ సోమశంకరరావు తదితరులు

● ఆకట్టుకున్న స్టాల్స్

‘ఏబీఎన్-ఆంధ్రజ్యోతి’, వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన రైతు సదస్సులో భాగంగా ఏర్పాటుచేసిన స్టాల్స్ విశేషంగా ఆకట్టుకున్నాయి. వ్యవసాయ పనిముట్లు, ఆధునిక యంత్రాలు, రోటో వీటర్లు, ఫుల్‌కేజీ వీల్స్, ఆఫ్ కేజీ వీల్స్, ట్రాక్టర్లు, డ్రమ్ముసీడర్లు, వరికోసే యంత్రాలు, సేంద్రియ ఎరువులు, ఘన జీవామృతం, ద్రవ జీవామృతం స్టాల్స్‌ను రైతులు సందర్శించారు. రసాయన ఎరువులు, క్రిమిసంహారక మందులు, గొర్రెలు, పెరటికోళ్లు, అజొల్లా పెంపకం, మహిళా సంఘాల ఉత్పత్తులు, రైతుసంఘాలకు అందించే సహాయం, డ్వామా ద్వారా లభిస్తున్న సేవలు, పంటగుంటలకు సంబంధించి పలు శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన స్టాల్స్‌ను అన్నదాతలు పరిశీలించి ఆనందం వ్యక్తం చేశారు. వీటివల్ల తమకెంతో ప్రయోజనం చేకూరుతుందని తెలిపారు. అంతకముందు కలెక్టర్ ధనుంజయరెడ్డి కూడా ఈ స్టాల్స్‌ను పరిశీలించారు.



డీసీసీబీకి చెందిన స్టాల్



‘ఆంధ్రజ్యోతి’ పత్రిక చదువుతున్న రైతులు




‘ఆంధ్రజ్యోతి’ బీఎం సోమశంకరరావు నుంచి జ్ఞాపిక అందుకుంటున్న కలెక్టర్, ఎమ్మెల్యే



ప్రార్థన చేస్తున్న అధికారిణులు

చిరుధాన్యాలను పరిశీలిస్తున్న కలెక్టర్





వ్యవసాయ యంత్ర పరికరాలను పరిశీలిస్తున్న రైతులు



వ్యవసాయశాఖ స్టాల్‌లో సిబ్బంది ఇలా..



స్టాల్స్ పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకుంటున్న కలెక్టర్

వచ్చే ఏడాది నుంచి ముందుగానే సాగునీరు



వచ్చే ఏడాది నుంచి ఖరీఫ్ పనులకు ముదుగానే ప్రాజెక్టుల నుంచి నీటిని విడిచిపెడతాం. అన్ని ప్రాజెక్టుల నుంచి శివారు భూములకు సాగునీరు అందించేలా ఇప్పటి నుంచే కార్యాచరణ రూపొందించాం. ఇదే విషయమై కలెక్టర్ ఆదేశాలు జారీచేశారు.

- బోర రవీంద్ర, ఇరిగేషన్ ఈఈ

రైతుల ప్రయోజనమే ముఖ్యం



వ్యవసాయంలో రైతులు అధిక లాభాలు ఆర్జించాలనే లక్ష్యంగా ఏటా సదస్సులను నిర్వహిస్తున్నాం. అన్నదాతల ప్రయోజనాలే ‘ఏబీఎన్ -ఆంధ్రజ్యోతి’కి ముఖ్యం. శాస్త్రవేత్తలు, వ్యవసాయాధికారుల సూచనల్ని రైతులు పాటించి గణనీయమైన దిగుబడి సాధించాలి.

- సోమశంకరరావు, ‘ఏబీఎన్- ఆంధ్రజ్యోతి’ బీఎం



నేరుగా విత్తే పద్ధతి పెరగాలి

ప్రస్తుతం ఖరీఫ్ సీజన్ ప్రారంభమైంది. ఇటువంటి సందర్భంలో ‘ఏబీన్-ఆంధ్రజ్యోతి’ చూపిన చొరవకు ఎంతో ప్రాధాన్యముంది. జిల్లాలో నాట్లు వేసే పద్ధతి నుంచి నేరుగా విత్తే పద్ధతికి ఇప్పుడిప్పుడే అలవాటు పడ్డారు. ఈ విధానం మరింతగా పెరగాలి. నాగావళి, వంశధార పరివాహక ప్రాంతాల్లో మూడు రకాల గడ్డిజాతులు పెరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో కోనేవీటర్ ద్వారా కలుపు నివారించొచ్చు. పంట దిగుబడి కూడా 15శాతం తగ్గిపోతుంది. కొన్ని రోజుల వ్యవధిలోనే భాస్వరం చల్లాలి. 13040రకపు ఎరువును నీటిలో కలిపి తుఫాన్ సమయంలో చల్లవచ్చు.

- చిన్నంనాయుడు, సురేష్, కేవీకే శాస్త్రవేత్తలు

పాలేకర్ విధానంతో ప్రయోజనం

వ్యవసాయంలో పాలేకర్ విధానంతో అద్భుతాలు సృష్టించొచ్చు. 15 సెంట్ల స్థలంలో చెరకు తోటలో అంతర పంటగా మినప సాగుచేశాను. ప్రకృతి వ్యవసాయం వల్ల రైతుకు మేలే జరుగుతుంది. జీవామృతం, ఘనామృతాన్ని వినియోగించి ప్రకృతి సేద్యం చేయడం వల్ల 10 టన్నుల చెరకు ఉత్పత్తి సాధించాను. ప్రకృతి వ్యవసాయం ఏంటో పూర్తిగా అర్థమైంది. ఒక నాటు ఆవుతో ఏకంగా 30ఎకరాల వరకు సాగు చేయొచ్చు.



- పంచిరెడ్డి సింహాచలం, శ్రీరాంపురం, నరసన్నపేట మండలం

పూల మొక్కల పెంపకాన్ని ప్రోత్సహించాలి

వెలుగు ప్రాజెక్ట్‌లో భాగంగా పూలమొక్కల పెంపకాన్ని ప్రోత్సహించే విధంగా చర్యలు తీసుకోవాలి. ఫ్లోరీకల్చర్‌కు మంచి డిమాండ్‌ఉంది. ఈ దిశగా చర్యలు చేపడితే చాలా మందికి ఉపాధి లభిస్తుంది.

- రాజేంద్రప్రసాద్ సాహు, పీఏసీఎస్ అధ్యక్షుడు, భామిని


వ్యవసాయ ఉత్పత్తిదారుల సమాఖ్య డూప్లికేషన్ కాదా?



వ్యవసాయ ఉత్పత్తిదారుల సమాఖ్యలను స్వచ్ఛంద సంస్థలు, డీఆర్‌డీఏలు వేర్వేరుగా ఏర్పాటుచేస్తున్నాయి. దీనివల్ల డూప్లికేషన్ అయ్యే అవకాశముంది కదా? గతంలో స్వయంశక్తి సంఘాల విషయంలో కూడా ఇదే సమస్య ఉత్పన్నమైంది.

- కొమ్ము రమణమూర్తి, డైరెక్టర్, స్వీప్ స్వచ్ఛంద సంస్థ

చిన్న ట్రాక్టర్లను వ్యక్తిగతంగా ఇవ్వాలి



డ్రమ్ము సీడర్‌పై వరి సాగు చేస్తున్నాం. రైతులకు ముఖ్యంగా జిప్సం, పచ్చిరొట్ట విత్తనాలు సీజన్‌కు ముందుగానే సరఫరా చేస్తే ఫలితముంటుంది. ఈ ఏడా రెవెన్యూ రికార్డులు సక్రమంగా లేకపోవడం వల్ల కొంతమందికి విత్తనాలు ఆలస్యంగా లభించాయి. రైతులకు ఎంతగానో ఉపయోగపడే చిన్న ట్రాక్టర్లను గ్రూపుగా కాకుండా వ్యక్తిగతంగా సరఫరా చేయాలి. ఈ ఏడాది బయోమెట్రిక్ పద్ధతిలో వరి విత్తనాల పంపిణీలో మొదటి 2 రోజులు ఇబ్బంది పడ్డాం. ఆచార్య ఎన్‌జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయానికి అనుసంధానంగా పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం.

- పీవీ రమణమూర్తి, అభ్యుదయ రైతు, ఆమదాలవలస

కూలీల కొరతతో ఇబ్బందులు



కూలీల కొరత వల్ల వ్యవసాయం ముందుకు సాగడంలేదు. గతంలో కూలీలు విస్తారంగా దొరికేవారు. ఉపాధి హామీ పథకం అమల్లోకి వచ్చిన తర్వాత కూలీల కొరత ఏర్పడింది.

- గుండ వెంకటరమణమూర్తి, సింగుపురం, శ్రీకాకుళం రూరల్

వర్ణమాల అక్షరాల దిశలు తెలిస్తే జవాబు సులువే..!

అనాలజీ (పోలిక పరీక్ష)

మోడల్ - 1

1. **ఖురాన్: మహ్మదీయులు:: జెండ్ అవస్థా: -----**
ఎ) జొరాస్ట్రియన్ బి) షింటో సి) అజీవక డి) పారశీక
సమాధానం: ఎ
వివరణ: మహ్మదీయుల పవిత్ర గ్రంథం ఖురాన్. అలాగే జొరాస్ట్రియన్ల పవిత్ర గ్రంథం జెండ్ అవస్థా

2. **నవంబరు 14 : బాలల దినోత్సవం :: జూన్ 5 : ------**
ఎ) యువజన దినోత్సవం
బి) పర్యావరణ దినోత్సవం
సి) ఆహార దినోత్సవం డి) ఏదీకాదు
సమాధానం: బి
వివరణ: నవంబరు 14 బాలల దినోత్సవం. అలాగే జూన్ 5 పర్యావరణ దినోత్సవం

3. **శాకాహారి: ఆవు :: మాంసాహారి: ---------**
ఎ) జింక బి) మేక సి) గొర్రె డి) సింహం
సమాధానం: డి
వివరణ: ఆవు శాకాహారి. అలాగే ఇచ్చిన ఐచ్ఛికాల్లో సింహం మాంసాహారి

4. **రక్తం: ఎరుపు :: బొగ్గు : -----------**
ఎ) పసుపు బి) ఆకుపచ్చ సి) నలుపు డి) గులాబి
సమాధానం: సి
వివరణ: రక్తం ఎరుపు రంగులో ఉంటుంది. బొగ్గు నలుపు రంగులో ఉంటుంది

5. **ఉదయం: సాయంత్రం :: రాత్రి : -----**
ఎ) పగలు బి) సాయంత్రం
సి) మధ్యాహ్నం డి) ఏదీకాదు
సమాధానం: ఎ
వివరణ: ఉదయానికి వ్యతిరేకం సాయంత్రం, అలాగే రాత్రికి వ్యతిరేకం పగలు

6. **గడియారం: సమయం :: థర్మామీటర్ : -------**
ఎ) ఉష్ణం బి) ఉష్ణోగ్రత సి) శక్తి డి) ఏదీకాదు
సమాధానం: బి
వివరణ: సమయాన్ని తెలిపేది గడియారం, ఉష్ణోగ్రతను తెలిపేది థర్మామీటర్

7. **సిక్కిం: గాంగ్‌టక్ :: మణిపూర్ : ------**
ఎ) డిస్పూర్ బి) షిల్లాంగ్ సి) ఇంఫాల్ డి) ఏదీకాదు
సమాధానం: సి
వివరణ: సిక్కిం రాష్ట్ర రాజధాని గాంగ్‌టక్. అలాగే మణిపూర్ రాజధాని ఇంఫాల్

8. **క్యాలెండర్ : తేదీలు :: నిఘంటువులు : ------**
ఎ) భాష బి) వాక్యాలు సి) పదాలు డి) ఏదీకాదు
సమాధానం: సి
వివరణ: క్యాలెండర్‌లో తేదీలు ఉంటాయి. అలాగే నిఘంటువులో పదాలు ఉంటాయి

9. **కిలోగ్రాం : క్వింటాల్ :: పైసా : ------**
ఎ) రూపాయి బి) నాణెం సి) సంపద డి) ఏదీకాదు
సమాధానం: ఎ
వివరణ: వంద కిలోగ్రామ్‌లు ఒక క్వింటాల్. అలాగే వంద పైసలు అంటే ఒక రూపాయి.

10. **సముద్రగుప్తుడు: ఇండియన్ నెపోలియన్ :: కాళిదాసు : ------**
ఎ) ఇండియన్ ఐన్‌స్టీన్
బి) ఇండియన్ మాకియవెల్లి
సి) ఇండియన్ షేక్స్పియర్ డి) ఏదీకాదు
సమాధానం: సి
వివరణ: సముద్ర గుప్తుని బిరుదు ఇండియన్ నెపోలియన్ అలాగే కాళిదాసు బిరుదు ఇండియన్ షేక్స్పియర్

11. **నిరక్షరాస్యత : విద్య :: వరద : -------**
ఎ) వంతెన బి) సముద్రం సి) ఆనకట్ట డి) ఏదీకాదు
సమాధానం: సి
వివరణ: నిరక్షరాస్యత తొలగాలంటే విద్యావంతులు కావాలి. అదేవిధంగా వరదల నుంచి రక్షణకై ఆనకట్టలు నిర్మించాలి.

12. **ప్రోటీన్స్: పెరుగుదల:: కార్బోహైడ్రేట్స్: ------**
ఎ) శక్తి బి) బలం సి) వ్యాధి డి) ఏదీకాదు
సమాధానం: ఎ
వివరణ: పెరుగుదలకు ప్రోటీన్స్, తక్షణ శక్తికి కార్బోహైడ్రేట్స్ ఉపయోగపడతాయి.

Panditi Meenakshi Pavan
Senior Faculty



Competitive Exams Special

మోడల్ - 2

వర్ణమాల అక్షరాలతో పోలిక పరీక్ష

ఈ విభాగానికి సంబంధించిన ప్రశ్నల్లో వర్ణమాల అక్షరాల సమూహాన్ని ఇచ్చి దానిని ఒక క్రమ పద్ధతిలో కొత్త అక్షరాలుగా మారుస్తారు. అంతేకాక మరో వర్ణమాల అక్షరాల సమూహాన్ని ఇస్తారు. అభ్యర్థి మొదటి వర్ణమాల అక్షరాల సమూహం ఏ పద్ధతిలో మార్చారో పరిశీలించి ఇచ్చిన మరో వర్ణమాల అక్షరాల సమూహాన్ని అదే పద్ధతిలో మార్చి రాయాలి.

ఈ మోడల్‌కు సంబంధించిన ప్రశ్నలకు త్వరగా సమాధానం గుర్తించాలంటే వర్ణమాల అక్షరాల సవ్యదిశ, అపసవ్యదిశ సంఖ్యలు తెలిసి ఉండటం చాలా అవసరం.

సవ్యదిశ వర్ణమాల - సంఖ్యలు

1	2	3	4	5	6	7	8	9	10	11	12	13	14
A	B	C	D	E	F	G	H	I	J	K	L	M	N
15	16	17	18	19	20	21	22	23	24	25	26		
O	P	Q	R	S	T	U	V	W	X	Y	Z		

అపసవ్యదిశ వర్ణమాల - సంఖ్యలు

1	2	3	4	5	6	7	8	9	10	11	12	13	14
Z	Y	X	W	V	U	T	S	R	Q	P	O	N	M
15	16	17	18	19	20	21	22	23	24	25	26		
L	K	J	I	H	G	F	E	D	C	B	A		

1. **ADG: CFI :: MPS: ----------**
ఎ) PRU బి) OSU సి) ORU డి) ఏదీకాదు
సమాధానం: సి
వివరణ: ఈ ప్రశ్నలో అక్షరాలు +2 సిద్ధాంతాన్ని అనుసరించింది. ADG ని CFI గా రాశారు.
అంటే A మొదటి అక్షరం C(A + 2 = C) మూడో అక్షరం
D నాలుగో అక్షరం, F ఆరో అక్షరం (D + 2 = F)
G ఏడో అక్షరం, I తొమ్మిదో అక్షరం (G + 2 = I)
అలాగే
M పదమూడో అక్షరం, O పదిహేనో అక్షరం (M + 2 = O)
P పదహారో అక్షరం, R పద్దెనిమిదో అక్షరం (P + 2 = R)
S పంతొమ్మిదో అక్షరం, U ఇరవై ఒకటో అక్షరం(S + 2 = U)
కాబట్టి సమాధానం ORU అవుతుంది

2. **FDB: HFD :: NLJ : ------------**
ఎ) KLN బి) PNL సి) QNK డి) ఏదీకాదు
సమాధానం: బి

6	4	2		4	12	10
F	D	B		N	L	J
+2	+2	+2	అలాగే	+2	+2	+2
H	F	D		P	N	L
8	6	4		16	14	12

3. **FAME: JEQI :: LOVE: -------**
ఎ) PSZI బి) PRYK సి) PSXJ డి) ఏదీకాదు
సమాధానం: ఎ
వివరణ:

6	1	13	5	12	15	22	5
F	A	M	E	L	O	V	E
+4	+4	+4	+4	+4	+4	+4	+4
J	E	Q	I	P	S	Z	I
10	5	17	9	16	19	26	9

4. **JOY: MQZ :: KNR : ----------**
ఎ) MMR బి)NPS సి) LMS డి) ఏదీకాదు
సమాధానం: బి
వివరణ:

10	15	25	11	14	18
J	O	Y	K	N	R
+3	+2	+1	+3	+2	+1
M	Q	Z	N	P	S
13	17	26	14	16	19

5. **KIG : MMM :: MLK : ----------**
ఎ) QRP బి) PQR సి) OPQ డి) ఏదీకాదు
సమాధానం: సి

11	9	7	13	12	11
K	I	G	M	L	K
+2	+4	+6	+2	+4	+6
M	M	M	O	P	Q
13	13	13	15	16	17

6. **HEN : FCL :: IHG: ----------**
ఎ) GFE బి) EFG సి) FGE డి) ఏదీకాదు
సమాధానం: ఎ
వివరణ:

8	5	14	9	8	7
H	E	N	I	H	G
-2	-2	-2	-2	-2	-2
F	C	L	G	F	E
6	3	12	7	6	5

7. **FENR: DILV :: SALT : ------------**
ఎ)PEJY బి) QFJY సి) QEJY డి) QEJX
సమాధానం: డి

6	5	14	18	19	1	12	20
-2	+4	-2	+4	-2	+4	-2	+4
D	I	L	V	Q	E	J	X
4	9	12	22	17	5	10	24

8. **TRK: QPJ :: NKF : ---------**
ఎ) KIE బి) KJF సి) JJE డి) ఏదీకాదు
సమాధానం: ఎ
వివరణ:

20	18	11	14	11	6
T	R	K	N	K	F
-3	-2	-1	-3	-2	-1
Q	P	J	K	I	E
17	16	10	11	9	5

9. **BOLD: CQOH :: KITE : ----------**
ఎ) LWKJ బి) LKWI సి)KLXJ డి) ఏదీకాదు
సమాధానం: బి
వివరణ:

2	15	12	4	11	9	20	5
B	O	L	D	K	I	T	E
+1	+2	+3	+4	+1	+2	+3	+4
C	Q	O	H	L	K	W	I
3	17	15	8	12	11	23	9

10. **MNR: GJP :: KPT : ---------**
ఎ) ELR బి) EJP సి) DJP డి) ఏదీకాదు
సమాధానం: ఎ
వివరణ:

13	14	18	11	16	20
M	N	R	K	P	T
-6	-4	-2	-6	-4	-2
G	J	P	E	L	R
7	10	16	5	12	18

11. **NF: SK :: GJ : ----------**
ఎ) NP బి) PQ సి) LO డి) ఏదీకాదు
సమాధానం: సి
వివరణ: N పద్నాలుగో అక్షరం, S పంతొమ్మిదో అక్షరం (N + 5 = S)
F ఆరో అక్షరం, K పదకొండో అక్షరం (F + 5 = K)
G ఏడో అక్షరం, L పన్నెండో అక్షరం (G + 5 = L)
J పదో అక్షరం, O పదిహేనో అక్షరం (J + 5 = O)
కాబట్టి LO సమాధానం అవుతుంది

12. **RKNI : NHLH :: KIND : ---------**
ఎ) GFED బి) GFLC సి) JFEC డి) ఏదీకాదు
సమాధానం: బి

18	11	14	9	11	9	14	4
R	K	N	I	K	I	N	D
-4	-3	-2	-1	-4	-3	-2	-1
N	H	L	H	G	F	L	C
14	8	12	8	7	6	12	3

13. **NRKI : JUIJ :: TFNK : ---------**
ఎ) IUJJ బి) LIPL సి) PILL డి) ఏదీకాదు
సమాధానం: సి
వివరణ:

14	18	11	9	20	6	14	11
N	R	K	I	T	F	N	K
-4	+3	-2	+1	-4	+3	-2	+1
J	U	I	J	P	I	L	L
10	21	9	10	16	9	12	12

JOBS ఉద్యోగాలు

యుఐఐసిఎల్

యునైటెడ్ ఇండియా ఇన్స్యూరెన్స్ కంపెనీ లిమిటెడ్ (యుఐఐసిఎల్)- **అసిస్టెంట్** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 696
అర్హత: జూన్ 30 నాటికి డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి. ప్రాంతీయ భాషల్లో ప్రావీణ్యం ఉండాలి.
వయసు: 18 నుంచి 28 ఏళ్ల మధ్య ఉండాలి
వేతనం: నెలకు రూ.23,000
ఎంపిక: ప్రిలిమ్స్ టెస్ట్, మెయిన్ ఎగ్జామ్ ద్వారా
ప్రిలిమ్స్ టెస్ట్: సెప్టెంబరు 22న
మెయిన్ ఎగ్జామ్: అక్టోబరు 23న
దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం: ఆగస్టు 14 నుంచి
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 28
వెబ్‌సైట్: www.uiic.co.in

ఒఐసిఎల్

ఓరియంటల్ ఇన్స్యూరెన్స్ కంపెనీ లిమిటెడ్(ఒఐసిఎల్)- **అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. **మొత్తం ఖాళీలు:** 300
పోస్టులు - ఖాళీలు: అకౌంటెంట్స్ 20, యాక్చురీస్ 2, జనరలిస్ట్స్ 223, లీగల్ 30, ఆటోమొబైల్ ఇంజనీర్స్ 15, మెడికల్ ఆఫీసర్స్ 10.
వయసు: 18 నుంచి 42 ఏళ్ల మధ్య ఉండాలి
ఎంపిక: రాత పరీక్ష, పర్సనల్ ఇంటర్వ్యూ ద్వారా
రాత పరీక్ష: అక్టోబరు 22న
దరఖాస్తు ఫీజు: రూ.600
దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం: ఆగస్టు 18 నుంచి
దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 15
వెబ్‌సైట్: www.orientalinsurance.org.in/Career.jsp

బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర

బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర - సెక్యూరిటీ ఆఫీసర్ (మేనేజర్) పోస్టుల భర్తీకి ప్రకటన విడుదల చేసింది
ఖాళీలు: 13
అర్హత: డిగ్రీ లేదా తత్సమాన పరీక్ష ఉత్తీర్ణులై ఉండాలి. ఆర్మీ/ నేవీ/ ఎయిర్‌ఫోర్స్/ పారా మిలిటరీ/ పోలీస్ విభాగాల్లో కనీసం ఐదేళ్ల అనుభవం + కంప్యూటర్ పరిజ్ఞానం ఉండాలి. **వయసు:** 25 - 40 ఏళ్ల మధ్య
వేతనం: రూ.31,705 నుంచి రూ.45,950 వరకు
ఎంపిక: షార్ట్ లిస్టింగ్, గ్రూప్ డిస్కషన్, పర్సనల్ ఇంటర్వ్యూ ద్వారా
ప్రొబేషన్: రెండేళ్లు **దరఖాస్తు ఫీజు:** రూ.600
ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం: ఆగస్టు 12 నుంచి
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 2
దరఖాస్తు హార్డ్‌కాపీ చేరేందుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 12
వెబ్‌సైట్: www.bankofmaharashtra.in

భారతదేశ మొట్టమొదటి గవర్నర్ జనరల్?

భారత రాజ్యాంగం- చట్టాలు

1. ఈస్టిండియా కంపెనీ స్థాపన?
1) 1600 డిసెంబరు 28 2) 1600 డిసెంబరు 29
3) 1600 డిసెంబరు 30 4) 1600 డిసెంబరు 31


2. కలెక్టర్ పదవిని ఎప్పుడు సృష్టించారు?
1) 1770 2) 1771 3) 1772 4) 1773

3. మొట్టమొదటి గవర్నర్ జనరల్ ఆఫ్ బెంగాల్?
1) వారన్ హేస్టింగ్స్ 2) రాబర్ట్ క్లైవ్
3) మన్రో 4) ఎవరూ కాదు

4. బెంగాల్ గవర్నర్ పదవిని బెంగాల్ గవర్నర్ జనరల్‌గా మార్చిన చట్టం?
1) మొదటి చార్టర్ చట్టం - 1793
2) రెండో చార్టర్ చట్టం - 1813
3) మూడో చార్టర్ చట్టం - 1883
4) రెగ్యులేటింగ్ చట్టం - 1773

5. భారతదేశంలో మొట్టమొదటి మున్సిపల్ కార్పొరేషన్ 1687లో ఎక్కడ ఏర్పాటు చేశారు?
1) మద్రాసు 2) కలకత్తా 3) బొంబాయి 4) ఏదీకాదు

6. భారతదేశ మొట్టమొదటి గవర్నర్ జనరల్?
1) వారన్ హేస్టింగ్స్ 2) రాబర్ట్ క్లైవ్
3) విలియం బెంటింక్ 4) లార్డ్ మెకాలే



7. భారతదేశంలో ఆధునిక సివిల్ సర్వీస్ పితామహుడు?
1) నెహ్రూ
2) సర్దార్ వల్లభాయ్ పటేల్
3) సుభాష్ చంద్రబోస్
4) ఎవరూకాదు

8. ఇండియన్ పీనల్ కోడ్‌ను ఎప్పుడు చట్టం చేశారు?
1) 1858 2) 1859 3) 1860 4) 1861

9. ప్రస్తుత(21వ) లా కమిషన్ చైర్మన్?
1) ఎం.సి.సెతల్వాడ్ 2) ఎ.పి.షా
3) బల్బీర్‌సింగ్ చౌహాన్ 4) ఎవరూ కాదు

10. 'సతి'ని ఎప్పుడు రద్దు చేశారు?
1) 1853 2) 1828 3) 1829 4) 1830

11. ప్రపంచంలో తొలిసారిగా పోటీ పరీక్షలు నిర్వహించిన దేశం?
1) రష్యా 2) చైనా 3) భారత్ 4) బ్రిటన్

12. భారతదేశంలో సివిల్ సర్వీస్ పితామహుడు?
1) విలియం బెంటింగ్ 2) లార్డ్ మెకాలే
3) కారన్ వాలిస్ 4) లార్డ్ రిప్పన్

13. కలకత్తా, బొంబాయి, మద్రాసు విశ్వవిద్యాలయాలను ఎప్పుడు ఏర్పాటు చేశారు?
1) 1856 2) 1857
3) 1859 4) 1860

14. భారతదేశంలో న్యాయ వ్యవస్థ పితామహుడు?
1) లార్డ్ మేకాలే 2) కారన్ వాలిస్
3) విలియం బెంటింగ్
4) లార్డ్ రిప్పన్

15. మొట్టమొదటి ఇండియన్ సివిల్ సర్వీస్ అధికారి?
1) రవీంద్రనాథ్ ఠాగూర్
2) సత్యేంద్రనాథ్ ఠాగూర్
3) సుభాష్ చంద్రబోస్
4) సురేంద్రనాథ్ బెనర్జీ

16. భారతదేశ మొట్టమొదటి వైశ్రాయి?
1) లార్డ్ కానింగ్ 2) లార్డ్ మేయో
3) లార్డ్ రిప్పన్ 4) ఎవరూ కాదు

17. భారతదేశ మొట్టమొదటి రాజ్య కార్యదర్శి?
1) హంటర్ 2) చార్లెస్ ఉడ్స్
3) లార్డ్ మెకాలే 4) ఎవరూ కాదు



తాళ్లపెల్లి సదయ్య
రామప్ప అకాడమీ
హన్మకొండ

పోటీ పరీక్షల ప్రత్యేకం

ఇండియన్ పాలిటీ

18. 1833లో లా కమిషన్ చైర్మన్?
1) లార్డ్ మేయో 2) లార్డ్ మెకాలే
3) లార్డ్ విలియం బెంటింక్ 4) ఏదీకాదు

19. 1857 సిపాయిల తిరుగుబాటుకు ఆద్యుడు?
1) మంగళ్‌పాండే 2) తాంతియా తోపే
3) నానా సాహెబ్ 4) కున్వర్‌సింగ్

20. సిపాయిల తిరుగుబాటును జాతీయ తిరుగుబాటుగా అభివర్ణించింది?
1) సయ్యద్ అహ్మద్‌ఖాన్ 2) వి.డి.సావర్కర్
3) నెహ్రూ 4) ఎవరు కాదు

21. పోర్టుపోలియో విధానాన్ని ఎప్పుడు ఏర్పాటు చేశారు?
1) 1857 2) 1858 3) 1859 4) 1862

22. కలకత్తా, బొంబాయి, మద్రాసు హైకోర్టులను ఎప్పుడు ఏర్పాటు చేశారు?
1) 1859 2) 1860 3) 1861 4) 1862

23. ప్రస్తుతం భారతదేశంలో హైకోర్టుల సంఖ్య?
1) 21 2) 22 3) 23 4) 24

24. రౌలత్ చట్టాన్ని ఎప్పుడు ఏర్పాటు చేశారు?
1) 1909 2) 1917 3) 1918 4) 1919

25. బ్రిటిష్ పార్లమెంట్‌కు ఎన్నికైన తొలి భారతీయుడు?
1) దాదాబాయి నౌరోజి
2) సత్యేంద్ర ప్రసాద్ సిన్హా
3) సత్యేంద్రనాథ్ ఠాగూర్ 4) ఎవరూ కాదు

26. భారతదేశంలో 'విభజించు - పాలించు' అనే విధానానికి బీజం వేసిన చట్టం?
1) 1909 చట్టం 2) 1813 చట్టం
3) 1853 చట్టం 4) 1833 చట్టం

27. మత నియోజకవర్గాల పితామహుడు?
1) లార్డ్ మెకాలే 2) మార్లే
3) లార్డ్ మింటో 4) ఎవరూ కాదు

28. ముస్లింలీగ్ స్థాపన?
1) 1905 2) 1906 3) 1907 4) 1908

29. సూరత్‌లో కాంగ్రెస్ చీలిక?
1) 1906 2) 1907 3) 1908 4) 1909

30. మాంటెంగ్ ప్రకటన ఎప్పుడు వెలువడింది?
1) 1917 ఆగస్టు 20 2) 1917 ఆగస్టు 21
3) 1917 ఆగస్టు 23 4) 1917 ఆగస్టు 25

31. ద్వంద్వ పాలన పితామహుడు ఎవరు?
1) కారన్ వాలిస్ 2) విలియం డ్యూక్
3) లార్డ్ మింటో 4) ఎవరూ కాదు

32. అలహాబాద్ హైకోర్టును ఎప్పుడు ఏర్పాటు చేశారు?



1) 1861 2) 1863 3) 1855 4) 1866

33. జలియన్‌వాలాబాగ్ దుర్ఘటన ఎప్పుడు జరిగింది?
1) 1919 ఏప్రిల్ 13 2) 1919 ఏప్రిల్ 14
3) 1919 ఏప్రిల్ 15 4) 1919 ఏప్రిల్ 16

34. ప్రభుత్వ ఖాతాల సంఘాన్ని ఎప్పుడు ఏర్పాటు చేశారు?
1) 1919 2) 1920 3) 1921 4) 1922

35. పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఏర్పాటును సూచించిన కమిటీ?
1) లీ కమిటీ 2) హోలీ కమిటీ
3) మాడ్డిమాన్ కమిటీ 4) ఏదీకాదు

36. నెహ్రూ నివేదికను ఎప్పుడు ప్రకటించారు?
1) 1927 2) 1928 3) 1929 4) 1930

37. జిన్నా నివేదికను ఎప్పుడు ప్రకటించారు?
1) 1927 2) 1928 3) 1929 4) 1930

38. కమ్యూనల్ అవార్డును ఎప్పుడు ప్రకటించారు?
1) 1930 2) 1931 3) 1932 4) 1933

39. గాంధీ - అంబేద్కర్‌ల మధ్య పూనా ఒడంబడిక ఎప్పుడు జరిగింది?
1) 1930 2) 1931 3) 1932 4) 1933

40. భారత్ నుంచి బర్మాను ఎప్పుడు వేరు చేశారు?
1) 1935 2) 1936 3) 1937 4) 1938

41. మౌంట్ బాటన్ ప్రణాళిక ఎప్పుడు వెలువడింది?
1) 1947 జూన్ 3 2) 1947 జూన్ 4
3) 1947 జూన్ 5 4) 1947 జూన్ 6

42. ఆర్‌బిఐని ఎప్పుడు ఏర్పాటు చేశారు?
1) 1934 2) 1935 3) 1936 4) 1937

43. ఆర్‌బిఐకి తొలి భారతీయ గవర్నర్?
1) ఎం.సి.సెతల్వాడ్ 2) సత్యేంద్రనాథ్ ఠాగూర్
3) చింతామణి ద్వారాకానాథ్ దేశ్‌ముఖ్
4) ఎవరూ కాదు

44. ప్రస్తుత(24వ) ఆర్‌బిఐ గవర్నర్ ఎవరు?
1) ఉర్జిత్ పటేల్ 2) రంగరాజన్
3) వై.వి.రెడ్డి 4) ఎవరూ కాదు

45. ఫెడరల్ కోర్టును ఎప్పుడు ఏర్పాటు చేశారు?
1) 1935 2) 1936 3) 1937 4) 1938

46. భారతదేశంలో సుప్రీంకోర్టును ఎప్పుడు ఏర్పాటు చేశారు?
1) 1950 జనవరి 26 2) 1950 జనవరి 27
3) 1950 జనవరి 28 4) 1950 జనవరి 29

47. స్థానిక సంస్థల పితామహుడు ఎవరు?
1) లార్డ్ మెకాలే 2) లార్డ్ రిప్పన్
3) లార్డ్ మేయో 4) ఎవరూ కాదు

48. సాధారణ బడ్జెట్ నుంచి రైల్వే బడ్జెట్‌ను ఎప్పుడు వేరు చేశారు?
1) 1920 2) 1921 3) 1922 4) 1923

49. కేంద్రంలో ద్విసభా విధానాన్ని ఎప్పుడు ప్రవేశపెట్టారు?
1) 1919 2) 1909 3) 1935 4) 1947

50. రాష్ట్రాల్లో ద్విసభ విధానాన్ని ఎప్పుడు ప్రవేశపెట్టారు?
1) 1909 2) 1919 3) 1935 4) 1947

సమాధానాలు					
			25) 1	34) 3	43) 3
1) 4	9) 3	17) 2	26) 1	35) 1	44) 1
2) 3	10) 3	18) 2	27) 3	36) 2	45) 3
3) 1	11) 2	19) 1	28) 2	37) 3	46) 3
4) 4	12) 3	20) 3	29) 2	38) 3	47) 2
5) 1	13) 2	21) 3	30) 1	39) 3	48) 2
6) 3	14) 2	22) 4	31) 2	40) 3	49) 1
7) 2	15) 2	23) 4	32) 4	41) 1	50) 3
8) 3	16) 1	24) 4	33) 1	42) 2	

JOBS ఉద్యోగాలు

కెన్ ఫిన్ హోమ్స్

కెనరా బ్యాంక్ ఆధ్వర్యంలోని కెన్ ఫిన్ హోమ్స్ లి. - క్లరికల్ కేడర్‌లో **ప్రొబెషనరీ అసిస్టెంట్** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 30
బ్రాంచ్‌ల వారీ ఖాళీలు: బెంగళూరు 8, చెన్నై 4, హైదరాబాద్ 5, ముంబై 4, జైపూర్ 2, భోపాల్ 1, ఇండోర్ 1, ఢిల్లీ/ నొయిడా/ గ్రేటర్ నొయిడా 5
అర్హత: మే 1 నాటికి డిగ్రీ పూర్తిచేసి ఉండాలి. డేటా ఎంట్రీలో ప్రావీణ్యం + కంప్యూటర్ అప్లికేషన్స్ పరిజ్ఞానం + ప్రాంతీయ భాషల్లో నైపుణ్యం ఉండాలి.
వయసు: 21 నుంచి 28 ఏళ్ల మధ్య ఉండాలి.
ప్రొబెషన్: ఏడాది
ఎంపిక: షార్ట్ లిస్టింగ్, పర్సనల్ ఇంటర్వ్యూ ద్వారా
దరఖాస్తు ఫీజు: రూ.100
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 14
వెబ్‌సైట్: www.canfinhomes.com/jobapplication.php, www.canfinhomes.com

ఇస్రో

ఇండియన్ స్పేస్ రీసెర్చ్ ఆర్గనైజేషన్ (ఇస్రో)- కింద పేర్కొన్న పోస్టుల భర్తీకి దరఖా స్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 128
పోస్టులు - ఖాళీలు: లైట్ వెహికిల్ డ్రైవర్ ఎ 50, హెవీ వెహికిల్ డ్రైవర్ ఎ 76, స్టాఫ్ కార్ డ్రైవర్ 2
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 28
వెబ్‌సైట్: www.isro.gov.in

ఇండియన్ ఆర్డినెన్స్ ఫ్యాక్టరీ

ఇండియన్ ఆర్డినెన్స్ ఫ్యాక్టరీ - **అప్రెంటిస్‌**ల నియామకానికి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 24
డిగ్రీ అప్రెంటిస్‌లు: మెకానికల్ 3, మెటలర్జికల్ 2, ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్ 2
డిప్లొమా అప్రెంటిస్‌లు: మెకానికల్ 3, మెటలర్జికల్ 3, ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్ 2
టెక్నికల్ ఒకేషనల్ అప్రెంటిస్‌లు: మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్ 3, ఆఫీస్ సెక్రటరీ/ స్టెనోగ్రఫీ 3, పర్చేజింగ్ & స్టోర్ కీపింగ్ 3
అర్హత: అభ్యర్థులు సంబంధిత విభాగంలో డిగ్రీ / డిప్లొమా పూర్తిచేసి ఉండాలి.
ట్రైనింగ్: ఏడాది
స్టయిపెండ్: గ్రాడ్యుయేట్స్‌కు రూ.4984, డిప్లొమా అభ్యర్థులకు రూ.3542, టెక్నీషియన్స్‌కు రూ.2758 చెల్లిస్తారు.
ఎంపిక: అకడమిక్ మెరిట్, వైవా, మెడికల్ టెస్ట్
ఆఫ్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 14
చిరునామా: General Manager/Grey Iron Foundry, Jabalpur - 482009

జెఎన్‌టిబిజిఆర్‌ఐ

జవహర్‌లాల్ నెహ్రూ బొటానికల్ గార్డెన్ అండ్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ (జెఎన్‌టిబిజిఆర్‌ఐ)- తాత్కాలిక ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి ఇంటర్వ్యూ నిర్వహిస్తోంది.
మొత్తం ఖాళీలు: 46
పోస్టులు - ఖాళీలు: జూనియర్ ప్రాజెక్ట్ ఫెలో(బోటనీ 21, బయోటెక్నాలజీ/ బయో ఇన్ఫర్మాటిక్స్ 2, కెమిస్ట్రీ/ బయో కెమిస్ట్రీ/ అనలిటికల్ కెమిస్ట్రీ 4, మైక్రో బయాలజీ/ ఇంటిగ్రేటెడ్ బయాలజీ 2, జువాలజీ/ వైల్డ్ లైఫ్ బయాలజీ 1), ప్రాజెక్ట్ అసిస్టెంట్(బోటనీ/ అగ్రికల్చర్/ హార్టికల్చర్ 13), కంప్యూటర్ అసిస్టెంట్ (బోటనీ) 2, సిస్టం అడ్మినిస్ట్రేటర్ 1
అర్హత: పోస్టును అనుసరించి సంబంధిత విభాగంలో ఫస్టుక్లాస్ మార్కులతో ఎమ్మెస్సీ/ బిఎస్సీ/ బిటెక్ ఉత్తీర్ణులై ఉండాలి. నేషనల్ ఎలిజిబిలిటీ టెస్ట్ అర్హత పొందినవారికి ప్రాధాన్యం ఉంటుంది.
స్టయిపెండ్: విభాగాన్ని అనుసరించి రూ.19000 నుంచి రూ.25000 వరకు ఇస్తారు.
వయసు: ఈ ఏడాది జనవరి 1 నాటికి 36 ఏళ్లు ఉండాలి.
ఇంటర్వ్యూ: ఆగస్టు 22, 23, 24న
వేదిక: JNTBGRI, Karmiancode, PO, Pacha Palode, Thiruvanthapuram 695562
వెబ్‌సైట్: www.jntbgri.res.in

చంద్రన్న బీమా పంపిణీ

కొరికానపుట్టుగ(కవిటి రూరల్): మండలంలోని కొరికానపుట్టుగకు చెందిన సూరి లక్ష్మి కిడ్నీ వ్యాధితో మృతి చెందడంతో ఆమె భర్త మోహనరావుకు చంద్రన్న బీమాను మంగళవారం అందజేశారు. తక్షణ సాయం కింద రూ.5వేలు సర్పంచ్ జగ్గారావు అందజేశారు.మిలిగిన రూ.25వేలు బ్యాంక్ ఖాతాలో జమవుతాయని చెప్పారు. కార్యక్రమంలో బీమామిత్ర కుమారి, కేశవరావు పాల్గొన్నారు.





గుడియా వీధిని పరిశీలిస్తున్న బెందాళం

వరద సమస్య పరిష్కరిస్తాం

ప్రగడపట్టుగ(కవిటి రూరల్): ప్రగడపట్టుగలోని పలు వీధుల్లో నెలకొన్న వరద నీటి సమస్యను పరిష్కరిస్తామని మాజీ ఎంపీపీ బెందాళం ప్రకాష్ అన్నారు. మంగళవారం ఆయన గుడియా వీధి, చాకల వీధిని పరిశీలించారు. గత పాలకుల నిర్లక్ష్యంతో లోతట్టు ప్రాంతాల్లో వర్షపు నీరు నిలిచిపోతుందన్నారు. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం కనుగొంటామని ఆయన తెలిపారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు బల్లెడ కృష్ణారావు, రవి, శంకర్, రమేష్, యుగంధర్, భీమారావు పాల్గొన్నారు.

అన్ని గ్రామాల్లో పారిశుధ్య పనులు



కాలువల్లో పూడిక తొలగిస్తున్న పారిశుధ్య కార్మికులు

కవిటి: పంచాయతీలోని అన్ని గ్రామాల్లో పారిశుధ్య పనులు చేపట్టనున్నట్టు కవిటి సర్పంచ్ పి.శేఖర్ తెలిపారు. మంగళవారం బజారు వీధిలో మురికి కాలువలను శుభ్రం చేయించారు. పూడిక తొలగించి ట్రాక్టర్లో తరలించారు. ప్రధాన రహదారి, కాలువలు, తాగునీటి వనరుల వద్ద బ్లీచింగ్ వేయించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, వరద నీరు వీధుల్లో నిల్వ లేకుండా చూడాలని తెలిపారు. పారిశుధ్య పనులకు అధిక ప్రాధాన్యమిస్తున్నట్టు ఆయన చెప్పారు.

పిలక దశలోనే కలుపు నివారించండి

● ఏవో నరసింహమూర్తి

శాసనం(ఇచ్ఛాపురం రూరల్): పరినాట్లు వేసిన పొలాల్లో కలుపు మొక్కలను పిలక దశలోనే నివారించాలని ఏవో బి.నరసింహమూర్తి తెలిపారు. మంగళవారం శాసనం గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పొలాల్లో 2 సెం.మీ వరకు నీరు ఉండేలా చూడాలని సూచించారు. దీనివల్ల మొనలు దుబ్బు కడతాయన్నారు. యూరియా తగ్గించి సేంద్రియ ఎరువులను వినియోగించాలని సూచించారు. దమ్ములో ఎకరాకు 50కేజీల డీఏపీతో పాటు 10కేజీల యూరియా, 10కేజీల పొటాష్ వేసుకుంటే మంచి ఫలితం ఉంటుందని చెప్పారు. కార్యక్రమంలో సర్పంచ్ పెద్దిన బాబ్జి, ఎంపీఈవో రేవతి, రైతులు పాల్గొన్నారు.



కలుపు నివారణపై రైతులకు అవగాహన కల్పిస్తున్న అధికారులు

883 మంది విద్యార్థులకు ఎంఆర్ టీకా



కొరారి, బెల్లుపడలో చిన్నారులకు ఎంఆర్ వ్యాక్సిన్ వేస్తున్న వైద్య సిబ్బంది

ఇచ్ఛాపురం : ఇచ్ఛాపురం పీహెచ్‌సీ అర్బన్ హెల్త్ సెంటర్ పరిధిలోని ఆరు ప్రైవేటు, ప్రభుత్వ పాఠశాలలకు చెందిన 883 మంది విద్యార్థులకు ఎంఆర్ వ్యాక్సిన్ వేసినట్టు డాక్టర్ రాజశేఖర్ తెలిపారు. ఐదు ప్రభుత్వ, మూడు ప్రైవేటు పాఠశాలల్లోని 1993 మంది విద్యార్థులు లక్ష్యం కాగా బెల్లుపడ, కస్తూర్బా, అభ్యుదయ, ఒరియా పాఠశాల, నీలకంఠేశ్వర, విద్యాభారతి పాఠశాలల్లో చదువుతున్న 883 మందికి మీజిల్స్, రుబెల్లా టీకా వేసినట్టు ఆయన తెలిపారు. కంచ్రవీధి పాఠశాల, స్వర్ణభారతి పాఠశాల విద్యార్థులకు వ్యాక్సిన్ వేయాల్సి ఉందన్నారు. రెండు రోజుల్లో వీరికి కూడా టీకా వేస్తామన్నారు. కార్యక్రమంలో సిబ్బంది దేవరాజ్, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

కొరారి(ఇచ్ఛాపురంరూరల్): మండలంలోని కొరారి అంగన్‌వాడీ కేంద్రం, పాఠశాలలో చదువుతున్న చిన్నారులకు తట్టు, రుబెల్లా టీకాలను మంగళవారం వేశారు. ఈ వ్యాక్సిన్‌తో వ్యాధుల బారి నుంచి చిన్నారులను కాపాడుకోవచ్చని ఏఎన్ఎం తెలిపారు. 9 నెలల చిన్నారి నుంచి 15 ఏళ్ల వయసు పిల్లలకు ఈ టీకా వేస్తున్నట్టు చెప్పారు. కార్యక్రమంలో సర్పంచ్, ఎస్.శేఖర్, ఎన్.రాధాకుమారి, అంగన్‌వాడీ కార్యకర్తలు డి.డిల్లమ్మ, ఎన్.హైమా,జి.ఊర్వశి, ఆర్.గీత పాల్గొన్నారు.

విద్యార్థులకు తప్పిన ప్రమాదం

●ఊడిపడిన పాఠశాల సీలింగ్ ● ఫ్యాన్లు, కంప్యూటర్లు ధ్వంసం

ఈదుపురం(ఇచ్ఛాపురం రూరల్): ఈదుపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కంప్యూటర్ గదిలోని సీలింగ్ ఊడిపడడంతో నాలుగు ఫ్యాన్లు, రెండు కంప్యూటర్లు పూర్తిగా ధ్వంసమయ్యాయి. ఈ సమయంలో విద్యార్థులు లేకపోవడంతో పెద్ద ప్రమాదం తప్పింది. సోమవారం పాఠశాలకు స్థానికంగా సెలవు ఇచ్చామని, మంగళవారం ఉదయం పాఠశాల తలుపులు తెరిచేసరికి సీలింగ్ కిందపడి ఉందని ప్రధానోపాధ్యాయుడు పట్నాయక్ తెలిపారు.

నాసిరకంగా సీలింగ్ పనులు చేపట్టారని ఉపాధ్యాయులు ఆరోపించారు. పాఠశాల పనివేళలో ఈ సంఘటన జరిగి ఉంటే విద్యార్థులు ప్రమాదం బారిన పడేవారని, దేవుడే వారిని కాపాడడని తెలిపారు.



సీలింగ్ కూలిన దృశ్యం

బడి పిల్లల సర్వేపూర్తి



ఇచ్ఛాపురం: మున్సిపాల్టీ, మండల పరిధిలో పది రోజులుగా చేపడు తున్న విద్యార్థుల సర్వే పూర్తయ్యిందని ఎంఈవో కె.అప్పారావు తెలిపారు. మంగళవారం ఆయన విలేఖరులతో మాట్లాడారు. ప్రజాసాధికార సర్వే లో భాగంగా 1454 మంది బడిఈడు పిల్లలు ఉన్నట్టు గుర్తించారన్నారు. దీంతో సర్వశిక్షా అభియాన్ ఆధ్వర్యంలో మళ్లీ ఉపాధ్యాయులతో సర్వే నిర్వహించామన్నారు. 776 మంది విద్యార్థులు ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో చదువుతున్నట్టు సర్వేలో తేలిందని ఆయన తెలిపారు. వీరి వివరాలన ఏపీజీఆర్ యాప్‌లో అప్‌లోడ్ చేశామన్నారు. మరో 34మంది బడిఈడు పిల్లలను పాఠశాలల్లో ఇంకా చేర్పించలేదన్నారు. మిగిలిన 678 మంది పిల్లల్లో కొంతమంది వేరే మండలాలకు చదువు కోసం వెళ్లిపోయారని, మరికొంతమందికి వివాహాలు జరిగాయి.. పలువురు మృతి చెందినట్టు సర్వేలో తేలిందని ఎంఈవో తెలిపారు.

'గర్భిణులకు నాణ్యమైన పౌష్టికాహారం అందించాలి'

మరువాడ(సంతబొమ్మాళి): అంగన్‌వాడీ కేంద్రాల్లో నాణ్యమైన పౌష్టికాహారం అందించాలని సంతబొమ్మాళి మండల ఉపాధ్యక్షుడు సూరాడ భీమారావు అన్నారు. మంగళవారం నౌపడ సెక్టార్ పరిధిలోని అంగన్‌వాడీ కార్యకర్త మరువాడలో తల్లిపాల వారోత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా గర్భిణులు, బాలింతలకు పౌష్టికాహారం అందించాలన్న లక్ష్యంతో ప్రభుత్వం కోట్లాది రూపాయలు ఖర్చుపెడుతోందన్నారు. అన్న అమృతహస్తం పథకం ద్వారా గుడ్డు, పాలతో పాటు ఆకుకూరలతో కూడిన ఆహారాన్ని అందిస్తున్నామన్నారు. నౌపడ సెక్టార్ ఐసీడీఎస్ సూపర్‌వైజర్ జలజాక్షి మాట్లాడుతూ తల్లిపాలు బిడ్డకు ఎంతో ఔషదమని, వాటిలో ఎన్నో పోషకాలు ఉంటాయన్నారు. తల్లిపాల ఆవశ్యకతపై అంగన్‌వాడీల ద్వారా గర్భిణులకు అవగాహన కల్పిస్తున్నామని చెప్పారు. ఈ సమావేశంలో అంగన్‌వాడీ కార్యకర్తలు సమత, జయకుమారి, పద్మ, సిబ్బంది పాల్గొన్నారు.

అధికారుల ఫోన్‌నెంబర్లు

కంచిలి

తహసీల్దార్:	
డి.రామ్మోహన్ రావు	9492726038
ఎంపీడీవో	
సీహెచ్ శ్రీనివాసరెడ్డి	8790007115
ఈవోపీఆర్‌డీ	
పి.వసంతకుమారి	7382242950
ఎంఈవో(ఇంజినీరింగ్)	
ప్రవీణ్ కుమార్	9914334858
ఎంఈవో(ఎడ్యుకేషన్)	
ఉదయభాస్కర్	7680070739
ఏఈ (హౌసింగ్)	
దుర్గాప్రసాద్	7093930230
ఏఈ (విద్యుత్‌శాఖ)	
పి.దుర్గాప్రసాద్	9440812437
ఏఈ (ఇరిగేషన్)	
పాణిగ్రాహి	8985236846
ఏవో (వ్యవసాయం)	
పి.కిరణ్‌వాణి	9908777355
ఏవో (ఉద్యానవనశాఖ)	
లలితకుమారి	9666241308
పశు వైద్యాధికారి	
బి.శ్రీకాంత్	7680815777
ఏఈ (తాగునీటిశాఖ)	
మురళీ కిషోర్	7702113335
ఏపీవో (ఎన్ఆర్ఈజీఎస్)	
వాసునాయుడు	7093875995
సబ్ ఇన్‌స్పెక్టర్	
ఎం.వేణుగోపాలరావు	9440795840

వైద్య సమాచారం

● కంచిలి పీహెచ్‌సీ పరిధిలోని ఎన్.జి. కాలనీ, జలంత్రకోట, తుట్టుసాయి గ్రామాల్లో బుధవారం చంద్రన్న సంచార వైద్య సేవలు అందించనున్నట్టు సంబంధిత అధికారులు తెలిపారు. రోగులను పరీక్షించి మందులు అందజేస్తామని, ఈ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

గ్యాస్ సమాచారం

● సోంపేట శ్రీ సాయి ఏజెన్సీలో ఈ నెల 8 న గ్యాస్ బుకింగ్ చేసుకునే పట్టణ వినియోగదారులకు 9న, రూరల్ ప్రాంత వినియోగదారులకు 10న సిలిండర్లు పంపిణీ చేస్తామని ఏజెన్సీ ప్రతినిధులు తెలిపారు.

● ఇచ్ఛాపురం సిద్ధభైరవి గ్యాస్ ఏజెన్సీ ద్వారా సిద్ధభైరవి గ్యాస్ ఏజెన్సీ ద్వారా మండలంలోని ఈదుపురం, కొరారి,పూర్ణాటకం, ధర్మపురం, తులసిగాం, బలరాంపురం, ఇన్నేసుపేట గ్రామాల్లో బుధవారం గ్యాస్ సరఫరా చేస్తామని ఏజెన్సీ ప్రతినిధి వెంకటేష్ తెలిపారు.

సినిమాలు

సోంపేట

శ్రీనివాస.. నక్షత్రం
శివ...... మాయామాల్

ఇచ్ఛాపురం

పూర్ణ .... ఫిదా
శ్రీమణికంఠ.... నక్షత్రం

కవిటి

మహాలక్ష్మి.. నక్షత్రం
అశోక్..... ఫిదా

టీడీపీ యూత్ అధ్యక్షుడిగా 'చాట్ల'ఎంపికపై హర్షం

ఇచ్ఛాపురం: టీడీపీ పట్టణ యూత్ అధ్యక్షుడిగా చాట్ల లోహిదాస్‌రెడ్డి, కార్యదర్శిగా ఎండీ వజీద్‌జిలానా ఎంపికపై పార్టీ పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు కాళ్ల ధర్మారావు, నందికి జాని హర్షం వ్యక్తం చేశారు. వీరితో పాటు ప్రభుత్వాసుపత్రి అభివృద్ధి కమిటీ ఛైర్మన్ గుజ్జు జగన్నాథరెడ్డి, తెలుగు యువత ఉపాధ్యక్షుడు చాట్లతులసీదాస్‌రెడ్డి, సూపర్‌బజార్ ఛైర్మన్ కొండా శంకర్‌రెడ్డి, కౌన్సిలర్ టి.శ్రీనువాససాహు, చిరంజీవులురెడ్డి, తదితరులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అశోక్, మంత్రులు అచ్చెన్నాయుడు, కళావెంకటరావు, ఎంపీ రామ్మోహన్‌నాయుడు, జిల్లా అధ్యక్షురాలు శిరీష, బెందాళం ప్రకాష్‌కు.. లోహిదాస్‌రెడ్డి, వజీద్‌జిలానా కృతజ్ఞతలు తెలిపారు.

అద్దె భవనాలే గతి

అంగన్‌వాడీ కేంద్రాలకు శాశ్వత భవనాలు కరువయ్యాయి. ఏళ్లుగా పరాయి పంచలోనే కాలం వెల్లదీస్తున్నాయి. సొంత భవనాలకు నోచుకోకపోవడంతో ఇరుకు గదుల్లో పిల్లలను పెట్టాల్సిన పరిస్థితి నెలకొంది. స్థలాలను చూపించినా భవనాలను మాత్రం నిర్మించడం లేదు. కంచిలి మండలంలో కేవలం మూడు కేంద్రాలకు మాత్రమే సొంత గూడు ఉంది. దీంతో శిథిల అద్దె భవనాలు, ఇరుకైన గదులు, వరండాల్లోనే పిల్లలను మగ్గపెడుతున్నారు.

- శాశ్వత గదులకు నోచుకోని అంగన్‌వాడీ కేంద్రాలు
- 118 కేంద్రాలు పరాయి పంచనే
- ఇరుకు గదుల్లో చిన్నారుల అవస్థలు
- కొన్నిచోట్ల నిలిచిన భవన పనులు


ఇరుకు గదిలో చిన్నారులు

కంచిలి: మండలం లోని అంగన్‌వాడీ కేంద్రాలకు సొంత భవనాలు లేకపోవడంతో చిన్నారులతోపాటు కార్యకర్తలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మండలంలో మొత్తం 121 కేంద్రాలకు గాను బలియాపుట్టుగ, కత్తివరం, ఎంఎస్‌పల్లి గ్రామాల్లో శాశ్వత భవనాలు ఉన్నాయి. మిగిలిన 118 కేం ద్రాలు అద్దె భవనాల్లోనే నడుస్తోన్నాయి. బెల్లుపడ, ఎస్‌ఆర్‌సీపురం కాలనీలో భవనాలు పూర్తయినా ఇప్పటికీ ప్రారంభించలేదు. నిధుల కొరతతో పోలే రులో భవన నిర్మాణాన్ని ఏడేళ్లుగా నిలిపివేశారు. 2007లో అంగన్‌వాడీ కేంద్రాల భవనాల కోసం స్థలాలు గుర్తించి నివేదికలు అందించారు. అయినా నిర్మాణాలకు నోచుకోవడం లేదని అంగన్‌వాడీ కార్యకర్తలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కేంద్రాలకు వచ్చే పిల్లలు, గర్భిణులు, బాలింతలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. పౌష్టికాహారం నిల్వ ఉంచేందుకు కూడా స్థలం చాలడం లేదని, వేరొక చోట పెడితే ఇతర సమస్యలు ఉత్పన్నమౌతున్నాయని అంగన్‌వాడీ కార్యకర్తలు వాపోతున్నారు.

వరండాల్లోనే నిర్వహణ...

మండలంలో చాలా చోట్ల పాఠశాలలు, సామాజిక భవనాల వరండాల్లో అంగన్‌వాడీ కేంద్రాలను నిర్వహిస్తున్నారు. దీంతో తల్లిదండ్రులు తమ పిల్లలను కేంద్రాలకు పంపించని పరిస్థితి నెలకొంది. ఇదిలా ఉండగా ఐటీడీఏ పరిధిలోని 19 అంగన్‌వాడీ కేంద్రాల్లో పరిస్థితి మరింత దారుణంగా ఉందని కార్యకర్తలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి సొంత భవనాలను నిర్మించాలని కోరుతున్నారు.


పోలేరులో సగంలో నిలిచిపోయిన అంగన్‌వాడీ భవనం

భవనాన్ని పూర్తి చేయండి



మా గ్రామంలో అంగన్‌వాడీ భవన నిర్మాణాన్ని సగంలో ఆపేశారు. దీంతో అద్దె భవనంలో పిల్లలను పెడుతున్నారు. నిధుల కొరత కారణంగా ఏడేళ్లుగా పనులు నిలిపి వేయడం దారుణం. పలుమార్లు అధికారులను కలిసిన పట్టించుకోవడం లేదు. ఇప్పటికైనా భవన నిర్మాణాన్ని పూర్తి చేయండి.

-బి.వాసుదేవరావు, పోలేరు.

సొంత భవనాలు ఏర్పాటు చేయాలి



మండలంలో కేవలం 3 అంగన్‌వాడీ కేంద్రాలకు మాత్రమే సొంత భవనాలు ఉన్నాయి. ఈ పరిస్థితి ఎక్కడ కూడా లేదు. 118 కేంద్రాలు ఏళ్లుగా అద్దె భవనాల్లో నడుస్తున్నా అధికారులు పట్టించుకోకపోవడం దారుణం. ఇప్పటికే రాష్ట్ర మంత్రుల దృష్టికి ఈ సమస్యను తీసుకెళ్లాం.

-టి.శోభన్ బాబు,
పీఏసీఎస్ అధ్యక్షుడు, కంచిలి


విద్యార్థులకు ఐడీకార్డులు అందిస్తున్న సర్పంచ్ నాగరత్నం

విద్యార్థులకు చేయూతనివ్వండి

సోంపేట : ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు స్వచ్ఛంద సంస్థలు చేయూతనివ్వాలని సర్పంచ్ చిత్రాడ నాగరత్నం అన్నారు. శ్రీశయనవీధిలోని సీబీఎం పాఠశాల విద్యార్థులకు లవింగ్ ఫ్రెండ్స్ ఆర్గనైజేషన్ మంగళవారం ఐడీకార్డులను అందజేసింది. పేద విద్యార్థుల చదువు కు ప్రతి ఒక్కరూ సహాయం చేయాలని సర్పంచ్ కోరారు. కార్యక్రమంలో ఎంఈవో ఎస్.జోరాడు, లవింగ్ ఫ్రెండ్స్ అధ్యక్షుడు జగదీష్, ఉపాధ్యక్షుడు సింహాజీ, సభ్యులు ప్రకాశ్, గోవర్ధన్, హేమంత్, మాధవ్ పాల్గొన్నారు.

'సంస్కారభారతి'లో ఘనంగా ఫ్రెషర్స్‌డే

సోంపేట : స్థానిక సంస్కారభారతి విద్యాసంస్థలో ఫ్రెషర్స్ డేను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఛైర్మన్ వై.దేవరాజు, కరస్పాండెంట్ నిమ్మన దాసు, డైరెక్టర్ బి.శ్రీనుబాబు మాట్లాడుతూ, కృషి, పట్టుదల, క్రమశిక్షణతో ఉన్నత శిఖరాలకు చేరుకోవచ్చని తెలిపారు. అనంతరం విద్యార్థులు చేసిన నృత్యాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ప్రిన్సిపాళ్లు బి.కవిబాబు, బి.శ్రీరామ్మూర్తి, డైట్ ప్రిన్సిపాల్ భవానీ పండా, ఏవో పాపారావు, అధ్యాపకులు పాల్గొన్నారు.

తిప్పనపుట్టుగలో 'వనం-మనం'


రైతులకు మొక్కలు అందిస్తున్న ఎంపీపీ

తిప్పనపుట్టుగ(ఇచ్ఛాపురం రూరల్): ఈదుపురం పంచాయతీ తిప్పనపుట్టుగలో ఎంపీపీ దక్కత ఢిల్లీరావు ఆధ్వర్యంలో వనం-మనం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులకు 250 మామిడి మొక్కలను పంపిణీ చేసి నాటించారు. మొక్కలతోనే పర్యావరణాన్ని కాపాడుకోగలమని, చెట్లు ఎక్కడ ఎక్కువగా ఉంటాయో అక్కడ వర్షాలు కురిసి పంటలు సుభిక్షంగా పండుతాయని ఎంపీపీ ఢిల్లీరావు తెలిపారు. కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యుడు ఎ.లింగరాజు, ఏఎంసీ ఛైర్మన్ ఎస్.సహదేవ్‌రెడ్డి, రైతులు తిప్పన దాలయ్య, డి.కామేష్, యువకులు పాల్గొన్నారు.

మహిళా సంఘాలు లక్ష్యాలు సాధించాలి

సోంపేట : మహిళా సంఘాలు లక్ష్యాల సాధనకు కృషి చేయాలని వెలుగు ఏపీఎం సనపల ప్రసాద్ తెలిపారు. మంగళవారం వెలుగు కార్యాలయంలో సీసీలు, సీఎఫ్‌లు, వెలుగు సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈ నెల 15నాటికి ప్రతి మహిళా సంఘం బ్యాంకు లింకేజీ పూర్తి చేయాలని కోరారు. సీసీలు ఒక్కొక్కరు 25 ఎకరాలను గుర్తించి కడియం నర్సరీ మొక్కలు వేయాలని ఆదేశించారు. సమావేశంలో వీవీ రమణమ్మ, సీసీలు జి.స్వామినాయుడు, బి.నూకనాథం, సీహెచ్ రాజు, తదితరులు పాల్గొన్నారు.


వెలుగు సిబ్బందితో సమీక్షిస్తున్న ఏపీఎం

తప్పుడు ప్రచారం చేస్తే సోషల్ మీడియాపైనా చర్యలు

- మేజిస్ట్రేట్ ఖాసిం సాహెబ్


విలేఖరులతో మాట్లాడుతున్న మేజిస్ట్రేట్ ఖాసిం సాహెబ్

కోటబొమ్మాళి: తప్పుడు ప్రచారం చేస్తే సోషల్ మీడియాపైనా చర్యలు తీవ్రంగా ఉంటాయని స్థానిక మున్సిఫ్ మేజిస్ట్రేట్ సివిల్ జడ్జి కోర్టు మెజిస్ట్రేట్ షేఖ్‌మీరా ఖాసిం సాహెబ్ చెప్పారు. చైనా వస్తువులు అమ్మినవారికి రూ.2,500, కొనుగోలు చేసినవారికి రూ.1,500 జరీమానా విధిస్తున్నట్లు కోటబొమ్మాళి మున్సిఫ్ మెజిస్ట్రేట్ కోర్టు సంచలన తీర్పు ఇచ్చినట్లు మంగళవారం సోషల్ మీడియాలో వచ్చిన సమాచారం సరికాదని చెప్పారు. దీన్ని తాను తీవ్రంగా ఖండిస్తున్నానని తెలిపారు. ఇటువంటి తప్పుడు సమాచారాన్ని మీడియాలో ప్రచురించినా, ప్రచారం చేసినా అటువంటి సంస్థలపై కూడా చర్యలు తీవ్రంగా ఉంటాయని స్పష్టం చేశారు. ఇది మంచిపద్ధతికాదని, న్యాయస్థానాలతోనే ఆటలాడుకోవాలనుకోవడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. తాను ఇటువంటి వాటిపై ఏమాత్రం తీర్పు నివ్వలేదని, అనవసరంగా వాట్సప్‌లో ఇటువంటి ప్రచారాలు చేయడం సరికాదన్నారు. స్థానిక బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎండ వెంకట్రావు పాల్గొన్నారు.

రేపు విద్యా సంస్థల బంద్

టెక్కలి: విద్యారంగ సమస్యల పరిష్కారానికి ఈనెల 10న విద్యార్థి సంఘాల ఐక్య కార్యాచరణ సమితి ఆధ్వర్యంలో విద్యా సంస్థల బంద్ పాటించనున్నట్లు పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు దుక్క ధనుంజయ, ఏఐఎస్ఎఫ్ నాయకుడు యుగంధర్ తెలిపారు. మంగళవారం వారు టెక్కలిలో బంద్ గోడపత్రికను ఆవిష్కరించి మాట్లాడారు. విద్యారంగాన్ని ప్రభుత్వం కార్పొరేట్ శక్తుల చేతుల్లో పెట్టిందని, బడ్జెట్‌లో విద్యారంగానికి నిధుల కేటాయింపు తగ్గించారని అన్నారు. గుర్తింపులేని ప్రైమరీ పాఠశాలలు మూసివేయాలని, ప్రైవేట్ విద్యాలయాల్లో ఫీజుల నియంత్రణ చట్టం తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో కృష్ణ, జయరాం, మనోజ్, సింహాచలం తదితరులు పాల్గొన్నారు.

అధికారుల ఫోన్‌నెంబర్లు

తహసీల్దార్:	
ఉమామహేశ్వరరావు	9440971644
ఈవోపీఆర్‌డీ	
డి.సుదర్శనరావు	9490655182
ఎంఈవో	
ధనుంజయ మజ్జి	9849860156
ఏఈ (హౌసింగ్)	
కె.కృష్ణారావు	7093930229
ఏఈ (విద్యుత్‌శాఖ)	
వీర్రాజు	9440812439
ఏవో (వ్యవసాయం)	
పి.నవీన్	8096696702
హెచ్‌వో (ఉద్యానవనశాఖ)	
శంకర్‌దాస్	7995086808
పశు వైద్యాధికారి	
వి.రమణ	7680830777
ఏఈఈ (ఆర్‌అండ్‌బీ)	
బి.రవికాంత్	9440459129
ఏపీవో (ఎన్‌ఆర్‌జీఎస్)	
కె.భాస్కరరావు	8790007186
ఏపీఎం (వెలుగు)	
ఎం.చక్రపాణి	8008803898

- కవిటి

దినఫలాలు

అదృష్టసంఖ్యలు: 5, 9

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): సినీ, రాజకీయ, న్యాయ, ఉన్నత విద్యా రంగాల వారికి ఆర్థికంగా అనుకూలిస్తుంది. ప్రియతములకు సంబంధించి కీలక సమాచారం అందుకుంటారు. ప్రయాణాలు, చర్చలు, వేడుకలు ఉల్లాసం కలిగిస్తాయి.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): బంధు, మిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు. ప్రదర్శనలు, సభలకు అనుకూలం. ఆర్థిక విషయాల్లో సన్నిహితుల వైఖరి గురించి ఆలోచిస్తారు. ఇంటి కోసం విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు.

మిథునరాశి:(మే21-జూన్21): పెద్దలతో సమావేశాలు ఉల్లాసం కలిగిస్తాయి. వృత్తి, ఉద్యోగాలకు సంబంధించిన కీలక సమాచారం అందుకుంటారు. సోదరీ సోదరుల విషయాల్లో శుభపరిణామాలు సంభవం.

కర్కాటకరాశి:(జూన్22-జూలై23): వేడుకల్లో పాల్గొంటారు. ప్రణాళికాబద్ధంగా వ్యవహరించి ఆర్థికపరమైన లక్ష్యాలు సాధిస్తారు. పెట్టుబడులకు సంబంధించిన వివరాలు సేకరిస్తారు. సంకల్పం ఫలిస్తుంది.

సింహరాశి:(జూలై24-ఆగస్ట్23): పూర్వ మిత్రులను కలుసుకుంటారు. మ్యూచ్యువల్ ఫండ్స్, బ్యాంకు లావాదేవీలు లాభిస్తాయి. ఆర్థిక వ్యవహారాలపై స్పష్టమైన నిర్ణయానికి వస్తారు. ఆత్మావలోకనం చేసుకునేందుకు తగిన సమయం.

కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): సమావేశాలు, బృందకార్యక్రమాల్లో పాల్గొంటారు. దూర ప్రాంతాల్లో ఉన్న వ్యక్తులతో అనుబంధం ఏర్పడుతుంది.భాగస్వామి గురించి ఆలోచిస్తారు. కొత్త పరిచయాలు లక్ష్య సాధనకు తోడ్పడతాయి.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): బంధుమిత్రులతో విందు వినోదాల్లో పాల్గొంటారు. ఆస్పత్రులు సందర్శిస్తారు. వైద్యం, హోటల్, రిటైల్ రంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరం. ఆహార నియమాలు పాటిస్తారు.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): ప్రముఖులతో వేడుకల్లో పాల్గొంటారు. మీ ప్రతిభకు గుర్తింపు లభిస్తుంది. ఆర్థిక విషయాల్లో సంకల్పం నెరవేరుతుంది. చిట్‌ఫండ్‌లు, డిపాజిట్లపై మంచి ప్రతిఫలం అందుకుంటారు.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): బంధుమిత్రుల కలయికతో ఇంట్లో సందడిగా ఉంటుంది. ఇంటికి అవసరమైన వస్తువుల రవాణాకు అనుకూలం. బదిలీల విషయంలో వ్యూహాత్మకంగా వ్యవహరించి లక్ష్యం సాధిస్తారు.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): సోదరీ సోదరుల విషయాల్లో శుభపరిణామాలు సంభవం. చిరకాల మిత్రుల కలయిక ఆనందం కలిగిస్తుంది. సన్నిహితుల స్లేషనరీ, రవాణా, బోధన, ఏజెన్సీ రంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరం.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): వేడుకల్లో పాల్గొంటారు. భాగస్వామ్యాలు లాభిస్తాయి. స్నేహ పరిచయాల ఆధారంగా ఆర్థికపరమైన లక్ష్యాలు సాధిస్తారు. ప్రియతముల కోసం విలువైన వస్తువుల కొనుగోలు చేస్తారు. బహుమతులు ఇచ్చిపుచ్చుకుంటారు.

మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): విందు, వినోదాలతో ఉల్లాసంగా గడుపుతారు. ఉద్యోగ సంస్థలు, పరిశ్రమలు, వైద్య రంగాల వారికి కొత్త ఆలోచనలు స్ఫురిస్తాయి. కొత్త ప్రాజెక్టులు ప్రారంభానికి అనుకూల సమయం.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

మొదటిపేజీ తరువాయి

యంత్రమే... మంత్రం!

'ఏబీఎన్-ఆంధ్రజ్యోతి', జిల్లా వ్యవసాయశాఖ,ఆత్మ సంయుక్తంగా మంగళవారం నిర్వహించిన రైతు సదస్సు ఎందరికో మార్గదర్శనం చేసింది. దిగుబడి పెంచుకునే విధానాలపై శాస్త్రవేత్తలు అందించిన సలహాలు, సూచనలు వారిలో కొత్త ఉత్తేజాన్ని నింపాయి. ఉదయం పదిగంటలకు ప్రారంభమైన సదస్సుకు భారీ ఎత్తున అన్నదాతలు తరలివచ్చారు. జిల్లా పరిషత్ సమావేశ మందిరం ఆవరణలో ఏర్పాటుచేసిన స్టాళ్ల ఆకట్టుకున్నాయి. విత్తనాలు, ఎరువులు, పట్టు పరిశ్రమల శాఖ, సూక్ష్మసేద్య విధానం పరికరాలు, ఆధునిక ట్రాక్టర్లు ఇలా అనేక ఉత్పత్తులను ఇందులో ప్రదర్శించగా రైతులు, అధికారులు ఆసక్తిగా తిలకించారు. ప్రతి స్టాలుకు వెళ్లికి ఆశాంతం పరిశీలించారు. అనంతరం జరిగిన సదస్సులో కలెక్టర్ ధనుంజయరెడ్డి సుదీర్ఘంగా ప్రసంగించారు.

జిల్లాలో జలవనరులు పుష్కలంగా ఉన్నాయని, నీటి వనరులకు ఏమాత్రం కొదవలేనప్పుడు వ్యవసాయంలో జిల్లా ఇంకా ఎక్కువ ప్రగతి సాధించాలన్నారు. కేవలం కుటుంబ అవసరాలకు సరిపడా దిగుబడి మాత్రమే వచ్చేలా సాగుచేస్తే అన్నదాతకు మిగిలేదేమీ ఉండదని, ఆధునిక వ్యవసాయ పద్ధతులవైపు మళ్లాలన్నారు. వ్యవసాయ అనుబంధ శాఖలు అమలు చేస్తోన్న కార్యక్రమాలను వివరించారు. ఖరీఫ్‌లో మాదిరిగా రబీలోనూ 6 లక్షల ఎకరాల మేర సాగు జరిగేలా చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. ఇప్పటికే 400 బోర్లను ఎన్టీఆర్ జలసిరి పథకంలో తవ్వించామని, ఈ ఏడాది లక్ష్యం ఐదువేల బోర్లను పూర్తిచేసి తీరుతామని స్పష్టం చేశారు. అవసరం మేరకే అతిజాగ్రత్తగా సాగు నీటిని వినియోగించుకోవాలని, ఈ విషయంలో శాస్త్రవేత్తల సలహాలు, సూచనలను పాటించాలన్నారు. జిల్లాలో అత్యధిక వర్షపాతం నమోదవుతున్నా పంటల దిగుబడి అత్యల్పంగానే ఉంటున్నదని అన్నారు. ఎట్టి పరిస్థితిల్లో వర్షంపై ఆధారపడి పంటలను సాగుచేయొద్దని సూచించారు. వ్యవసాయ పద్ధతుల్లో భారీ మార్పులు రావాలని, ఉత్పత్తి పెంచితేనే ఆదాయం రెట్టింపవుతుందన్న విషయాన్ని రైతులు గ్రహించాలన్నారు. కేవలం అనుభవం ఆధారంగా కాకుండా సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకుని మరిన్ని లాభాలు ఆర్జించాలని పిలుపునిచ్చారు. సూక్ష్మ సేద్యం ద్వారా ఈ ఏడాది ఏడు వేల హెక్టార్లలో సాగుచేసేందుకు ప్రోత్సహిస్తున్నామన్నారు. రైతుల ప్రయోజనం కోసం "ఏబీఎన్ ఆంధ్రజ్యోతి" చూపిస్తున్న చొరవ అభినందనీయమని కలెక్టర్ కొనియాడారు.

చెరువుల సంరక్షణకు ముందుకు రండి

జిల్లా వెనుకబడిలేదని, కొందరివల్ల వెనుకకు నెట్టబడిందని శ్రీకాకుళం ఎమ్మెల్యే గుండ లక్ష్మీదేవి అన్నారు. ఇరవై శాతం అదనంగా జిల్లాకు వ్యవసాయ యంత్రాలు రాయితీపై కలెక్టర్ మంజూరుచేయడంతో రైతులకు మరింత ప్రయోజనం కలుగుతుందన్నారు. గ్రామాల్లో ఉన్న చెరువులను రైతులే సంరక్షించుకునేందుకు కలిసికట్టుగా రావాలని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.

ఖరీఫ్ దిగుబడి పెంచేలా కృషి

జిల్లాలో 2.7 లక్షల హెక్టార్లలో ఖరీఫ్ వరి సాగవుతుందని వ్యవసాయశాఖ సంయుక్త సంచాలకులు రామారావు తెలిపారు. గతేడాది హెక్టార్‌కు 4.41 టన్నుల వరి దిగుబడి లభించిందన్నారు. ఈ ఏడాది 5.41 టన్నుల దిగుబడి సాధించేందుకు చర్యలు తీసుకున్నామన్నారు. ఇప్పటికే 2.12 లక్షల సాయిల్ హెల్త్‌కార్డులను పంపిణీ చేసినట్లు వెల్లడించారు. గతేడాదికంటే ఈ ఏడాది ఎరువుల వినియోగం గణనీయంగా తగ్గిస్తున్నట్లు వివరించారు. జిల్లా గ్రామీణాభివృద్ధిశాఖ ప్రాజెక్టు డైరెక్టర్ కిశోర్‌కుమార్ మాట్లాడుతూ రైతు ఉత్పత్తి సంఘాలను ఏర్పాటు చేశామని, రైతులకు అవసరమైన సహకారాన్ని అందిస్తామన్నారు. చిన్న సంఘాలకు రూ. 10వేలు, పెద్ద సంఘాలకు ఏకంగా రూ. 10లక్షలు రివాల్వింగ్ ఫండ్ ఇచ్చి ప్రోత్సహిస్తున్నట్లు వివరించారు. జిల్లా నీటియాజమాన్య సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ కూర్మారావు మాట్లాడుతూ నీటిని వృధాచేస్తే మరోదబ్బై ఏళ్లలో ఎలాంటి పరిస్థితి సంభవించనుందో పవర్‌పాయింట్ ప్రజంటేషన్ ద్వారా రైతులకు వివరించారు. అందుకే గ్రామాలకు అనుగుణంగా నీటికి కూడా బడ్జెట్‌ను రూపొందించారన్నారు. ఆత్మ ప్రాజెక్టు డైరెక్టర్ ప్రమీల మాట్లాడుతూ సరైన సూచనలు రైతులు పాటించకపోవడంతోనే పంటల దిగుబడి తగ్గుతోందని చెప్పారు. ఏపీఎంఐపీ ప్రాజెక్టు డైరెక్టర్ జమదగ్ని మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీలకు నూరుశాతం రాయితీపై డ్రిప్ పరికరాలను అందిస్తున్నట్లు చెప్పారు. ఈ సదస్సులో 'ఏబీఎన్ ఆంధ్రజ్యోతి' శ్రీకాకుళం యూనిట్ మేనేజర్ సోమశంకర్ మాట్లాడుతూ ఓ సామాజిక బాధ్యతతో ప్రతిఏటా రైతులకోసం ఇటువంటి కార్యక్రమాలు చేపడుతున్నట్లు వివరించారు.

ఈ సదస్సులో పశుసంవర్ధకశాఖ సంయుక్త సంచాలకులు మెట్ట వెంకటేశ్వర్లు, వ్యవసాయశాఖ డీడీ శ్రీధర్, మత్స్యశాఖ ఉపసంచాలకులు కృష్ణమూర్తి, ఏడీ నిర్మలాకుమారి, వ్యవసాయశాఖ ఏడీ తిరుమలరావు, ఆంధ్రజ్యోతి ఎడిషన్ ఇన్‌చార్జ్ పూడి రాజేశ్వరరావు, బ్యూరో ఇన్‌చార్జ్ చుక్కా అప్పారావు, స్టాఫ్ రిపోర్టర్ తాతపూడి సురేష్‌బాబు, యాడ్ మేనేజర్ కంచరాన ఉమామహేశ్వరరావు, ఏసీఎం పతివాడ అనంత కుమార్, ఆంధ్రజ్యోతి సిబ్బంది, పలు మండలాలకు చెందిన వ్యవసాయాధికారులు, అధిక సంఖ్యలో రైతులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

బాబోయ్ కేక్!

తెస్తున్నారు. తీయగా సుతిమెత్తగా ఉందిలే.... చాలా బాగుంది అని లొట్టలేసుకుని తింటే అనారోగ్యం పాలైనట్టే. అంతలా ఉంటుంది దాని ఎఫెక్ట్. రెండురోజుల కిందట నగరంలో ఓ బేకరీలో కుళ్లిన కోడిగుడ్డు సొన ఆహార నియంత్రణ అధికారుల తనిఖీలో బయటపడింది. అంటే అదే సొనతో కేకులు తయారుచేసినట్టు స్పష్టమవుతోంది.

కేకు ఇదో సున్నితమైన... నోటికి హాయి గొలిపే ఆహార పదార్థం. దీనిని బేకరీలో తయారు చేస్తారు. పంచదార పొడరు, కోడిగుడ్లు, డాల్డా, మైదా, కొన్ని రకాలు రంగుల గల రసాయనాలు, ఐస్‌క్రీమ్ కలిపి వాటిని రూపొందిస్తారు. వీటన్నింటిలో ముఖ్యం మాత్రం కోడిగుడ్డే. గుడ్డు స్వభావం ఉడికిన తరువాత పైకి ఉబ్బడం....తద్వారా కేకు పెద్దగా, మెత్తగా తయారవుతుంది కాబట్టి దానిని వినియోగిస్తారు. ప్రస్తుతం కోడి గుడ్డు ధర రూ.5 పలుకుతుండటంతో ధనార్జనకు అలవాటు పడిన కొందరు ప్రత్యామ్నాయంగా...తక్కువ ధరకు వస్తున్న గుడ్డు సొనను వాడుతున్నారు. కోళ్ల ఫారాల్లో పగిలిపోయిన కోడిగుడ్ల నుంచి వచ్చిన సొనను సేకరించి కేకుల తయారీకి వినియోగిస్తున్నారు.

సాధారణంగా గుడ్డు పగిలిపోయిన కొద్ది నిమిషాలకే వాసన రావడం ప్రారంభమవుతుంది. అలాంటిది కోళ్లఫారంలో పగిలిన కోడి గుడ్ల సొనను ప్యాకెట్ల రూపంలో సేకరించి గుట్టు చప్పుడు కాకుండా తీసుకువచ్చి ఆహార పదార్థాలను తాయరు చేసేస్తున్నారు. వీటితో తయారు చేసిన కేకులు తినడం వల్ల ప్రధానంగా జీర్ణకోశ వ్యాధులు, గ్యాస్ట్రిక్ సమస్యలు, విరోచనాలు తదితర అనారోగ్య సమస్యలు తలెత్తే అవకాశముంటుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. అసలు చిన్న పిల్లలను కేకుల దరికి చేరనియొద్దని సూచిస్తున్నారు.

చీపురుపల్లి టూ శ్రీకాకుళం

విజయనగరం జిల్లా చీపురుపల్లి మండలంలోని ఓ కోళ్ల ఫారం నుంచి ఈ కోడిగుడ్డు సొన శ్రీకాకుళం నగరానికి తరలివస్తోందని తెలుస్తోంది. నిత్యం ప్యాకెట్ల రూపంలో సొనను ఇక్కడి వ్యాపారులు దిగుమతి చేసుకుంటున్నట్టు సమాచారం. కోళ్ల పరిశ్రమలో గుడ్డు పెట్టేటప్పుడు కొన్ని విరిగిపోతాయి. అలా విరిగిన గుడ్ల నుంచి సొన కిందకు పడిపోయి మలినాలతో కలిసిపోతుంది. అలాంటి సొనను తక్కువ డబ్బుకు కొనుగోలు చేస్తుంటారు. రహస్యంగా ప్యాకెట్లు కట్టి బేకరీలకు తరలిస్తుంటారు. పోనీఅలా తెచ్చిన సొన ప్యాకెట్లను అప్పుడే వినియోగిస్తారా అంటే అదీ లేదు. రోజుల తరబడి నిల్వ ఉంచుతున్నారు. ఈగలు, పురుగులు, కోళ్ల మలినాలు కలిసిన సొనను యథేచ్ఛగా కేకుల తయారీకి వినియోగిస్తున్నారు. తయారు చేసే సమయంలో వాటి నుంచి వచ్చే దుర్వాసన భరించలేం. కానీ కొన్ని రసాయనాలు వాడి వాసనను మరుగున పడేస్తున్నారు.



బేకరీలో పరిశీలిస్తున్న అధికారులు (ఫైల్)

కఠిన చర్యలు తీసుకుంటాం



నిబంధనలు ఉల్లంఘించి ఆహార పదార్థాల తయారీలో కుళ్లిన సొనను వినియోగిస్తున్న బేకరీలపై ప్రత్యేకంగా దృష్టి సారించాం. చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటాం. ఇటీవల తనిఖీల్లో వెలుగుచూడటంతో అప్రమత్తమయ్యాం. ప్రజలు ఎటువంటి ఇబ్బందులు ఎదురైనా ఫిర్యాదు చేయాలి. ప్రజారోగ్యానికి భంగం కలిగిస్తే కేసులు నమోదు చేస్తాం. భారీగా అపరాధ రుసుం విధిస్తాం.

- జేపీజీ నందాజీ, ఆహార నియంత్రణాధికారి

చిన్న పిల్లలకు అతి ప్రమాదకరం



కుళ్లిన కోడిగుడ్లతో తయారుచేసిన కేకులు, ఇతర పదార్థాలు తింటే ఆరోగ్యానికి హానికరం. చిన్నపిల్లలు కేకులకు దూరంగా ఉండాలి. కుళ్లిన సొనను కలిపి.. వాసన రాకుండా కొన్ని రసాయనాలు వినియోగిస్తున్నారు. డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకుని కొందరు వ్యాపారులు ఇటువంటి హేయమైన చర్యకు పాల్పడుతున్నారు. ముఖ్యంగా జీర్ణకోశ వ్యాధులు, కిడ్నీ వ్యాధులు తొందరగా వస్తాయి. వాంతులు, విరోచనాలతో పాటు కడుపు మంటతో మనుషులు విలవిల్లాడిపోతారు.

- డాక్టర్ మూల వెంకటరావు , చిన్న పిల్లల వైద్య నిపుణుడు

బాలికపై మేనమామ అత్యాచారం

- **గర్భవతి కావడంతో వెలుగులోకి వచ్చిన వైనం**
- **పోలీసులకు బాధితురాలి తల్లిదండ్రుల ఫిర్యాదు**

తాటిచెట్లపాలెం : సెలవుల్లో సరదాగా గడుపుదామని తాతయ్య ఇంటికి వెళ్లిన బాలిక (14)పై మేనమామ అత్యాచారానికి పాల్పడ్డాడు. ఫలితంగా ఆమె గర్భవతి అయ్యింది. వివరాలిలా వున్నాయి. కంచరపాలెం బర్మా క్యాంపు సమీపంలోని లాల్‌బహదూర్‌నగర్‌కు చెందిన బాలికను తల్లిదండ్రులు వేసవి సెలవుల్లో శ్రీకాకుళం జిల్లా నౌపడ గ్రామంలో వున్న తాతయ్య ఇంటికి పంపించారు. అయితే ఆమెపై కామంతో కళ్ళు మూసుకుపోయిన మేనమామ పరిశెట్టి కృష్ణ అలియాస్ శ్రీను (23) పలుమార్లు అత్యాచారానికి పాల్పడ్డాడు. వేసవి సెలవులు ముగిసిన తరువాత బాలిక తమ ఇంటికి వచ్చింది. ఇటీవల బాలిక ఆరోగ్యం బాగా లేకపోవడంతో తల్లిదండ్రులు ప్రైవేటు ఆస్పత్రిలో పరీక్షలు చేయించగా, గర్భవతి అని తేలింది. బాలికను తల్లిదండ్రులు నిలదీయగా జరిగిన విషయాన్ని చెప్పింది. అది విన్న తల్లిదండ్రులు జరిగిన అన్యాయంపై కంచరపాలెం పోలీసులను మంగళవారం ఫిర్యాదుచేశారు. దీనిపై కంచరపాలెం సీఐ చంద్రశేఖర్ మాట్లాడుతూ బాధితురాలు నివాసం తమ పరిధిలో వున్నప్పటికీ శ్రీకాకుళం జిల్లాలోని నౌపడలో అత్యాచారం జరగడంతో కేసును అక్కడ పోలీస్ స్టేషన్‌కు బదలాయిస్తున్నామని తెలిపారు.

పదాలు కనుక్కోండి



నవ్వుల్ నవ్వుల్

టింకు : అరేయ్ బిట్టూ! మా టామీ మీ ఇంటి కన్నా ఎక్కువ ఎత్తు ఎగరగలదు తెలుసా?

బిట్టు : అంత సీను లేదు రా! నేను నమ్మను.

టింకు : చూడు మా టామీ ఎగిరింది. మరి మీ ఇల్లు ఎగురుతుందా?

బిట్టు : !!!!!!!!!!!!





బుల్‌ఫైట్ తెలుసు. స్ట్రీట్ ఫైట్ తెలుసు. కానీ ఫుడ్‌ఫైట్ గురించి తెలుసా! వేల మంది ఒకచోట గుమికూడి రోడ్లపై టన్నుల కొద్దీ టొమాటోలు కుమ్మరించి వాటితో కొట్టుకోవడమే ఫుడ్‌ఫైట్. స్పెయిన్ దేశంలోని బ్యునెల్‌లో ఈ ఫుడ్‌ఫైట్ జరుగుతుంది. ప్రతి ఏడాది ఆగస్టు నెల చివరి బుధవారంలో జరిగే ఈ ఫుడ్‌ఫైట్‌ను చూడటానికి ప్రపంచం నలుమూలల నుంచి పర్యాటకులు వెళుతుంటారు.

అతి పెద్ద టొమాటో ఫైట్



బ్యునెల్....

స్పెయిన్‌లో చిన్న ఊరు. అక్కడి జనాభా తొమ్మిది వేలే. కానీ, ఆగస్టు నెల చివరి బుధవారం వచ్చిందంటే చాలు రోడ్లన్నీ జనమయం అవుతాయి. ఎక్కడ చూసినా టొమాటోలే కనిపిస్తాయి. 'వరల్డ్ బిగ్గెస్ట్ ఫుడ్‌ఫైట్'గా పిలిచే ఈ వేడుకను తిలకించడానికి ప్రపంచం నలుమూలల నుంచి పర్యాటకులు వస్తుంటారు. 2013లో సుమారు 50 వేల మంది ఈ ఫైట్‌లో పాల్గొనడానికి వచ్చారట. అంత మంది పాల్గొనడం కష్టమని భావించిన నిర్వాహకులు లాటరీ సిస్టమ్‌ను పెట్టి 20 వేల మందిని ఎంపిక చేశారు. ఈ ఫుడ్‌ఫైట్‌కు ఉన్న క్రేజ్ అది.

ఎలా మొదలయింది?

ఈ టొమాటో ఫుడ్‌ఫైట్ సంప్రదాయంగా వస్తోంది. అయితే ఇది ఎలా మొదలయిందీ అనే విషయం కచ్చితంగా తెలియదు. రకరకాల కథనాలు చెబుతుంటారు. 1944-45లో మొదటి సారి ఫుడ్‌ఫైట్ జరిగింది. స్నేహితుల మధ్య ఆహారం కోసం జరిగిన పోరు అని చెబుతుంటారు. ప్రమాదవశాత్తు ఒక లారీ బోల్తా పడటం వల్ల మొదలయిందని అంటుంటారు. అన్నింటికన్నా ఎక్కువ ప్రాచుర్యంలో ఉన్న కథనం ఏమిటంటే ఒక రోజు టౌన్‌లో ఉత్సవాలు జరుగుతున్న సమయంలో సిటీ కౌన్సిల్‌మెన్ పాలనపై అసంతృప్తితో ఉన్న ప్రజలు టొమాటోలతో దాడి చేశారట. ఫుడ్‌ఫైట్ ఎలా మొదలయినా దాన్ని బాగా ఎంజాయ్ చేయడంతో మరుసటి సంవత్సరం కూడా నిర్వహించారు. అలా అది ప్రతి ఏడాది జరుగుతూ వచ్చింది. అయితే ఫ్రాన్సిస్కో ఫ్రాంకో పాలన సమయంలో ఫుడ్‌ఫైట్‌కు ఎలాంటి సంప్రదాయ ప్రాముఖ్యత లేకపోవడంతో ఆ రోజు సెలవును రద్దు చేశారు. అయితే 1970లో ఆయన తరువాత మళ్లీ సెలవును పునరుద్ధరించారు. పట్టణాన్ని రక్షించే దేవతలైన ల్యూయిస్ బెర్ట్రాన్, మారె దిడ్యూ డేల్స్ గౌరవార్థం ఈ పండుగను నిర్వహిస్తున్నారు.




సందడే సందడి

ఉదయం 11 గంటలకు టౌన్ సెంటర్‌లోకి టొమాటోలతో ట్రక్కులన్నీ చేరుకుంటాయి. తరువాత రెండు అంతస్తుల పొడవున్న ఒక పొడవాటి కర్రకు గ్రీజును పూసి సెంటర్లో పాతుతారు. దాన్ని పైకి ఎక్కిన తరువాతే ఫుడ్‌ఫైట్ మొదలవుతుంది. ఫుడ్‌ఫైట్ ప్రారంభానికి సంకేతంగా నీటి ఫిరంగులను ప్రయోగిస్తారు. దాంతో పండుగ మొదలవుతుంది. వేల మంది టొమాటోలతో కొట్టుకోవడం మొదలుపెడతారు. సరిగ్గా ఒక గంట తరువాత ఫైట్ ముగుస్తుంది. అప్పుడు ఎవ్వరూ కూడా టొమాటోలు విసరడం చేయరు. వెంటనే టౌన్‌లోని వీధులన్నీ శుభ్రం చేసే కార్యక్రమం మొదలవుతుంది. పర్యాటకులు దగ్గరలో ఉన్న బ్యునెల్ నదిలో స్నానం చేస్తారు. మొత్తంగా ఫుడ్‌ఫైట్ మరచిపోలేని మధురానుభూతిని అందిస్తుంది.

ఈ ఫుడ్‌ఫైట్‌లో పాల్గొనే వారు కొన్ని రూల్స్ పాటించాలి. అవి...

- పదునైన వస్తువులు, బాటిల్స్ తీసుకెళ్లకూడదు.
- ఇతరుల టీషర్టులు చింపకూడదు.
- టొమాటోలు విసిరే ముందు తప్పకుండా చిదమాలి.
- టొమాటోలను తీసుకొచ్చిన లారీలకు దూరంగా ఉండాలి.

దారి కనుక్కోండి



ఇది నిజం !



థాయ్‌లాండ్‌లో షాపింగ్ చేసిన పుడు, బిల్లింగ్ కౌంటర్‌లో మిమ్మల్ని చూసి షాప్ యజమాని 'హాహాహా' అంటే.. అపార్థం చేసుకోవద్దు. ఎందుకుంటే థాయ్‌లో 'హా' అంటే ఐదు అని అర్థం. హాహాహా అంటే 555.

రంగులు వేయండి



టంగ్‌ట్విస్టర్స్

1. I feel a feel a funny feel a funny feel feel I,If I feel a funny feel a funny feel feel I.
2. If a fella met a fella in a field of fitchesCan a fella tell a fella where a fella itches?
3. It's a nice night for a white rice fight.



సూక్తి

ఓడిపోతామనే భయంతో ప్రయత్నించకుండా ఉండటం కంటే ప్రయత్నించి ఓడిపోవడం మేలు.

మీకు తెలుసా?

- పాలను తోడుబెట్టి పెరుగు తయారు చేయడం, వెన్న సేకరించడం వంటి ప్రక్రియలు క్రీస్తు పూర్వం 5000 సంవత్సరాల నాటికే మానవులకు తెలుసు.
- ప్రాచీన కాలంలోనే భారతీయులు పాలతో రకరకాల వంటకాలను తయారు చేసేవారు.

గిరిజన జీవితం...శ్రమైక జీవనరాగం. నిత్య శ్రామికులుగా అడవి తల్లినే నమ్ముకొని జీవనయానం సాగిస్తుంటారు గిరిజనులు. కొండా కోనల్లో లభించే అటవీ ఫలాలను సేకరించి మైదాన ప్రాంతాల్లో విక్రయిస్తుంటారు. తెల్లవారుజామునే అటవీ ఉత్పత్తులను పట్టుకుని కొండలు, గుట్టలు దాటి మైదాన ప్రాంతాల మార్కెట్లకు చేరుకుంటారు. కాలం మారుతున్నా వారి జీవన స్థితిగతులు మాత్రం మారడం లేదు. సంక్షేమ ఫలాలు అందడం లేదు. నేడు అంతర్జాతీయ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా వారి జీవనయానంపై 'ఆంధ్రజ్యోతి' చిత్రమాలిక.

(ఫొటోలు-బందలుప్పి జోగారావు)


నాట్లు వేస్తున్న గిరిజన కూలీలు

శ్రమైక జీవన రాగం


సెల్‌తో మహిళ

మైదాన ప్రాంతాలకు పంటలను తీసుకొస్తూ..

విరిసిన బ్రహ్మకమలం

ఫాజుల్‌బేగ్‌పేట(పాతశ్రీకాకుళం) : ఫాజుల్‌బేగ్‌పేటలో నివసిస్తున్న పన్నాల నర్సింహమూర్తి ఇంట్లో పౌర్ణమి సందర్భంగా శ్వేతవర్ణంలో ఉన్న బ్రహ్మకమలం విరబూసింది. ఈ పువ్వు వెన్నెల రాత్రిలో మాత్రమే కనబడుతుందని నర్సింహమూర్తి తెలిపారు. ఈ పువ్వును చూడడానికి చుట్టుపక్కల ప్రాంతాల్లోని ప్రజలు తరలి వచ్చారు.


పూసిన బ్రహ్మకమలం

శ్రీకాకుళంలో ఈఎస్‌ఐ కార్యాలయం

- ప్రారంభించిన అధికారులు
- ఆర్డీని కలిసిన సిటు నేతలు
- పైడి భీమవరంలో 100 పడకల ఆసుపత్రి ఏర్పాటు చేయాలని వినతి

శ్రీకాకుళం సిటీ: శ్రీకాకుళంలో ఎట్టకేలకు ఈఎస్‌ఐ కార్యాలయం ఏర్పాటైంది. ఇలిసిపురం తుపాకుల బిల్డింగ్ వద్ద కార్యాలయాన్ని మంగళవారం సంస్థ రీజనల్ డైరెక్టర్ పీఆర్ దాస్ ప్రారంభించారు. ఇప్పటివరకు జిల్లాలో ఈఎస్‌ఐ కార్యాలయం అందుబాటులో లేకపోవడంతో దాదాపు 21 వేల మంది ఈఎస్‌ఐ లబ్ధిదారులు విజయనగరం కార్యాలయానికి వెళ్లాల్సిన పరిస్థితి ఉండేది. ఇకపై ఈ అవస్థలకు స్వస్తి చెబుతూ జిల్లాకేంద్రంలో కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా రీజనల్ డైరెక్టర్ దాస్ మాట్లాడుతూ ఇకపై జిల్లాలోని ఈఎస్‌ఐ లబ్ధిదారులు కార్యాలయం సేవలు వినియోగించుకోవాలన్నారు. సీఐటీయూ నాయకులు చౌదరి తేజేశ్వరరావు, పి.గోవిందరావు తదితరులు కార్యాలయాన్ని సందర్శించి రీజనల్ డైరెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయనతో వారు మాట్లాడుతూ పైడిభీమవరంలో 100 పడకల ఈఎస్‌ఐ ఆసుపత్రిని నిర్మించాలని, అక్కడ పూర్తిస్థాయిలో వైద్యులు, సిబ్బందిని నియమించాలని కోరారు. కార్మికులందరినీ ఈఎస్‌ఐలో చేర్చాలని, ఎచ్చెర్ల ప్యానల్ యూనిట్‌లో పూర్తిస్థాయి వైద్యులను నియమించాలని, పలాస, మందస మండలాల్లో జీడి, రైస్‌మిల్ కార్మికులకు ఈఎస్‌ఐ వర్తింపజేయాలని విన్నవించారు. శ్రీకాకుళంలో డివిజనల్ కార్యాలయాన్ని కూడా ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. జిల్లాలోని వివిధ పరిశ్రమలకు చెందిన కార్మిక సంఘాల నేతలు కార్యాలయాన్ని సందర్శించి అధికారులను కలిశారు.


ఆర్‌డీకి వినతిపత్రం అందిస్తున్న కార్మిక నేతలు



దత్తాత్రేయతో బీజేపీ జిల్లా నేతల భేటీ

- శ్రీకాకుళంలో 50 పడకల ఈఎస్‌ఐ ఆసుపత్రి, పలాస, రాజాంలో డిస్పెన్సరీలు ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి
- పైడిభీమవరం ఆసుపత్రి స్థాయి పెంచాలని విన్నపం
- కేంద్ర కార్మిక శాఖ మంత్రి సానుకూల స్పందన


కేంద్రమంత్రి దత్తాత్రేయకు వినతిప్రతం అందిస్తున్న బీజేపీ జిల్లా నేతలు

కలెక్టరేట్: కేంద్ర కార్మిక శాఖ మంత్రి బండారు దత్తాత్రేయను బీజేపీ జిల్లా నేతలు మంగళవారం ఢిల్లీలో కలిశారు. శ్రీకాకుళంలో 50 పడకల ఈఎస్‌ఐ ఆసుపత్రిని నిర్మించాలని కోరారు. పైడి భీమవరం ఆసుపత్రిని 10 నుంచి 50 పడకల ఆసుపత్రిగా పెంచాలని, పలాస, రాజాంలో ఈఎస్‌ఐ డిస్పెన్సరీలను ఏర్పాటుచేయాలని విన్నవించారు. శ్రీకాకుళం పరిసర ప్రాంతాల్లో రెండు లక్షల భవన కార్మికులు ఉన్నారని, కావున జిల్లాకేంద్రంలో ఈఎస్‌ఐ ఆసుపత్రి చాలా అవసరమని ఆయన దృష్టికి తీసుకెళ్లారు. వీటిపై స్పందించిన మంత్రి దత్తాత్రేయ.. త్వరలో విజయనగరం లో తన పర్యటన ఉందని, అప్పుడు శ్రీకాకుళం వచ్చి అధికారులతో మాట్లాడి ఆసుపత్రికి అవసరమైన సదుపాయాల గురించి చర్చిస్తానని హామీ ఇచ్చారు. మంత్రిని కలిసిన వారిలో బీజేపీ రాష్ట్ర కార్యదర్శి పైడి వేణుగోపాలం, డా.కణితి విశ్వనాథం, దుప్పల రవీంద్రబాబు, అట్టాడ రవిబాబ్జీ, రెడ్డి నారాయణరావు తదితరులు ఉన్నారు.



సంప్రదించవలసిన సెల్ నెంబర్లు :
శ్రీకాకుళం: 9985465497, 9985447869, నరసన్నపేట: 9985425891,
పాలకొండ: 8332979077, టెక్కలి: 9985403659, పలాస: 9985411524,
సోంపేట: 9985404254, రాజాం: 9985404768

సైలాడలో ఉచిత వైద్యశిబిరం

సైలాడ(ఆమదాలవలస రూరల్): సైలాడ గ్రామంలో సర్పంచ్ జోగి చంద్రశేఖర్ అధ్యక్షత జెమ్స్ ఆసుపత్రి సిబ్బంది మంగళవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. వైద్యులు జి.రాజేష్, బి.శ్రీను 150 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. గ్రామంలో వృద్ధులకు దీర్ఘకాలిక వ్యాధులైన సుగర్, బీపీ వంటివాటికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. సీజనల్ వ్యాధుల నిర్మూలనకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు గ్రామస్థులకు వివరించారు. కార్యక్రమంలో ప్రోగ్రాం కో ఆర్డినేటర్ శ్రీధర్, గ్రామస్థులు పాల్గొన్నారు.

గ్రామాల సమగ్రాభివృద్ధికి ప్రాధాన్యం


మంచి నీటి పథకానికి శంకుస్థాన చేస్తున్న దృశ్యం

రాపాక(పొందూరు): టీడీపీ ప్రభుత్వం గ్రామాల సమగ్రాభివృద్ధికి ప్రాధాన్యమిస్తోందని పీఏసీ ఎస్ అధ్యక్షుడు కూన వెంకట సత్యనారాయణ, టీడీపీ మండల అధ్యక్షు డు సీహెచ్ రామ్మోహన్ అన్నారు. తాగునీటి కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్న రాపాక గ్రామంలో జిల్లా గనుల నిధులు (డిస్ట్రిక్ట మైనింగ్ ఫండ్) రూ.48 లక్షలతో చేపట్టిన మంచినీటి పథకానికి మంగళవారం శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో రెండో పెద్ద గ్రామమైన రాపాకకు గత ప్రభుత్వ హయాంలో నీటి పథకం నిర్మాణానికి చర్యలు తీసుకోకపోవడం దారుణమన్నారు. ట్యాంకు నిర్మాణంతో పాటు కుమ్మరి ఎస్సీ కాలనీలకు ఈ పథకంలో భాగంగా పైపులైన్ల నిర్మాణం చేపడుతున్నట్లు ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ ఆశాలత చెప్పారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యుడు శంకరభాస్కర్, పి.సూర్యారావు, పీఏసీఎస్ ఉపాధ్యక్షుడు కె.అప్పలనాయుడు, సర్పంచ్ కె.ఆదిలక్ష్మి, మాజీ సర్పంచ్ కె.సన్యాసిరావు, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ అబ్బాస్ తదితరులు ఉన్నారు.

నాటుకోళ్లకు వ్యాక్సిన్‌తో ఆరోగ్య రక్ష


మాట్లాడుతున్న ఆర్ఫ్ డైరెక్టర్ సన్యాసిరావు

పెద్దపేట (బూర్జ): నాటుకోళ్లకు వ్యాక్సిన్ ద్వారా ఆరోగ్యరక్షణ ఉంటుందని ఆర్ఫ్ డైరెక్టర్ నూక సన్యాసిరావు అన్నారు. పెద్దపేట ఆర్ఫ్ స్వచ్ఛంద సంస్థ కార్యాలయంలో శ్రీకాకుళం, విజయనగరం జిల్లాలకు చెందిన 40 మంది వ్యాక్సినేటర్లకు మంగళవారం శిక్షణ కార్యక్రమం నిర్వహించి మాట్లాడారు. ఆదివాసీ ప్రాంతాల్లో నాటుకోళ్ల పెంపకం ద్వారా ఆదివాసీ మహిళల ఆరోగ్య అభివృద్ధితోపాటు, పౌష్టికాహారం అందించడంలో కీలకపాత్ర ఉంటుందన్నారు. కార్యక్రమంలో వాసన్ కన్సల్టెంట్ ఎ.వి.రావు, ఆర్ఫ్ కోఆర్డినేటర్ శంకరరావు, సన్యాసినాయుడు, వాసన్‌పాత్రో, కృష్ణ, పి.భూదేవి తదితరులు పాల్గొన్నారు.

వసతి గృహాల్లో పగడ్బందీగా విద్యార్థుల హాజరు


రికార్డులు పరిశీలిస్తున్న ఏబీసీడబ్ల్యూ

పొందూరు: ప్రభుత్వ బీసీ వసతి గృహాల్లో విద్యార్థుల హాజరు పక్కాగా ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని ఏబీసీడబ్ల్యూ శ్యామలా కుమారి తెలిపారు. మండల పరిధిలోని తాడివలస, కింతలి వసతి గృహాలను ఆమె మంగళవారం పరిశీలించారు. త్వరలోనే వసతి గృహాల్లో పక్కాగా బయోమెట్రిక్ హాజరు అమలయ్యేలా చూస్తున్నామన్నారు. ఇప్పటికే వసతిగృహాల్లో విద్యార్థులకు అవసరమైన మౌలిక వసతులు కల్పించామని చెప్పారు. వసతిగృహాల్లో విద్యార్థుల హాజరు పట్టిక, సరుకుల రికార్డులను పరిశీలించారు. ఈమెతో పాటు సంక్షేమాధికారులు చుక్కారావు, మోహనరావు ఉన్నారు.

తోలాపి ఉన్నత పాఠశాలలో నిత్య యోగ

పొందూరు: నిత్య యోగాతో విద్యార్థులకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని పాఠశాల ఇన్‌చార్జి హెచ్ఎం పి.రవికుమార్ అన్నారు. మండలం లోని తోలాపి జడ్పీ ఉన్నత పాఠశాలలో నిత్య యోగ తరగతులను మంగళవారం ప్రారంభించారు. వ్యాయామ ఉపాధ్యాయిని పావని మాట్లాడుతూ యోగాతో విద్యార్థులకు పఠనాశక్తి పెరుగుతుందన్నారు.

చెరువు పనులు ఇలాగేనా..?

ఆమదాలవలస: నీరు-చెట్టు ద్వారా చేపట్టిన చెరువు పనులు ఇలాగేనా.. అని ప్రజలు


చెరువులో అల్లుకున్న పిచ్చి మొక్కలు

ప్రశ్నిస్తున్నారు. 21వ వార్డు రావికంటిపేట గ్రామం వద్ద ఉన్న చెరువులో నీరు-చెట్టు ద్వారా రూ.లక్షలు వెచ్చించి పనులు చేపట్టారు. అయితే పూర్తిస్థాయిలో తవ్వకుండా విడిచిపెట్టడంతో చెరువులో మట్టి దిబ్బలే దర్శనమిస్తున్నాయి. ఇటీవల కురిసిన వర్షాలకు చెరువులో నీరు చేరింది. పూర్తిస్థాయిలో మట్టి తొలగించకపోవడంతో చెరువు మొత్తం పిచ్చి మొక్కలతో నిండుకుంది. పనులు అసంపూర్తిగా నిర్వహించారనడానికి ఈ పిచ్చి మొక్కలే నిదర్శనం.


చెరువులో అసంపూర్తిగా పనులు నిర్వహించిన దృశ్యం

పురపాలక సంఘ అభివృద్ధి టీడీపీతోనే సాధ్యం

మున్సిపల్ చైర్‌పర్సన్ తమ్మినేని గీత

ఆమదాలవలస: పురపాలక సంఘ అభివృద్ధి టీడీపీతోనే సాధ్యమని మున్సిపల్ చైర్‌పర్సన్ తమ్మినేని గీత అన్నారు. 5వవార్డు పంతులపేట కాలనీలో ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు రూ.4.98 లక్షలతో నిర్మించనున్న కమ్యూనిటీ భవన నిర్మాణ పనులకు ఆమె మంగళవారం శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ పురపాలక సంఘంలో అన్ని వార్డుల్లో కమ్యూనిటీ భవన నిర్మాణాలు చేపడుతున్నామని తెలిపారు. అలాగే ప్రతి వార్డులో కాలువలు, సిమెంటు రహదారులు నిర్మాణం చేపడుతున్నామని చెప్పారు. గతంలో లేని విధంగా మూడేళ్లలో పురపాలక సంఘ అభివృద్ధికి రూ.50 కోట్లు వెచ్చించామని తెలిపారు. మెట్టక్కివలస రహదారి పనులు పూర్తయితే ఐదు వార్డుల కు రవాణా సౌకర్యం కలుగుతుందని అన్నారు. అనంతరం స్థానికులు చైర్‌పర్సన్‌కు గొట్టపుబావి, సీసీ కాలువలు నిర్మాణం చేపట్టాలని వినతి పత్రం అందించారు. కార్యక్రమంలో టీడీపీ అధికార ప్రతినిధి తమ్మినేని విద్యా సాగర్, మున్సిపల్ ఏఈ శ్రీనివాసరావు, టీపీఎస్ సీతారాం, శానిటరీ ఇన్స్పెక్టర్ ప్రసాదరావు, బోర గోవిందరావు, వార్డు కౌన్సిలర్ చెంచల భారతి, తంగి గురయ్య, చెంచల భాస్కరరావు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.


కమ్యూనిటీ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ గీత

రహదారి నిర్మాణంతో కాలనీవాసుల సమస్య పరిష్కారం


రహదారి పనులు పరిశీలిస్తున్న అధికారులు

కింతలి(పొందూరు): కింతలి ఎస్సీ కాలనీలో రహదారి, మురికి కాలువల నిర్మాణంతోనే కాలనీవాసుల సమస్యలకు పరిష్కారం లభిస్తుందని ఎంపీడీవో ఎంవీ సుబ్రహ్మణ్యం, మండల ఇంజనీరింగ్ అధికారి ఎస్.శ్రీరాములు చెప్పారు. కాలనీలో రహదారి, కాలువల నిర్మాణాన్ని మంగళవారం ప్రారంభించారు. ఈమేరకు కాలనీవాసులు అనుభవిస్తున్న ఇబ్బందులు తొలగిపోతాయని సర్పంచ్ దవళ గణపతి అన్నారు.

ఉన్నత పాఠశాలల్లో ఉపాధి నిధులతో క్రీడా కోర్టులు


కోర్టుకు కొలతలు తీసుకుంటున్న అధికారులు

పొందూరు: ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో ఉపాధి నిధులతో క్రీడా కోర్టుల నిర్మాణం చేపడుతున్నట్లు ఎన్ఆర్ఈజీఎస్ ఏపీవో శోభాదేవి తెలిపారు. ఈమేరకు ప్రభుత్వం నుంచి ఆదేశాలు వచ్చాయన్నారు. దీనిలో భాగంగా కింతలి, కనిమెట్ట గ్రామంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో క్రీడా కోర్టు నిర్మాణానికి అవసరమైన కొలతలను మంగళవారం సేకరించారు. పాఠశాలల్లో కబడ్డీ, వాలీబాల్, కోకో వంటి కోర్టుల నిర్మాణానికి రూ.4లక్షలు కేటాయిస్తామని తెలిపారు. కార్యక్రమంలో కింతలి సర్పంచ్ గణపతి, ఉపాధి సిబ్బంది ఉన్నారు.

మున్సిపాల్టీలో కార్పొరేషన్ స్థాయి సేవలు

ఆమదాలవలస: మున్సిపాల్టీలో నగరపాలక స్థాయి సేవలు అందించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని మున్సిపల్ చైర్‌పర్సన్ తమ్మినేని గీత అన్నారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలో విశాఖపట్నం మెట్రోపాలిటిన్ నగర బృహత్ ప్రణాళిక(2036) అంశంపై ప్రాథమికంగా 5, 9, 16 వార్డుల్లో మంగళవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ పట్టణీకరణతో పేదరిక నిర్మూలనకు మార్గం సుగమం అవుతుందనని అన్నారు. ప్రజల జీవన శైలి మారడంతో వ్యక్తిగత అభివృద్ధి సాధ్యమవుతుందని చెప్పారు. 2,036 అంశంపై, అభివృద్ధి కార్యకలాపాలపై కన్సల్టెంట్ సంస్థ లీ అసోసియేషన్ సౌత్ ఆసియా ప్రైవేట్ లిమిటెడ్ (లాసా) ప్రతినిధి బృందం వార్డు ప్రజలకు వివరించారు. తదుపరి పురపాలక సంఘంలోని


ప్లాన్ వివరాలను వివరిస్తున్న లాసా బృంద సభ్యులు

అన్ని వార్డుల్లో అవగాహన సదస్సులు నిర్వహిస్తామని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బొడ్డేపల్లి రాము, కౌన్సిలర్ గుడ్ల రాజ్యలక్ష్మి, తమ్మినేని విద్యాసాగర్, జేడీ ప్రసాద్, లాసా డీజీఎం ఎం.రమేష్‌బాబు, డిప్యూటీ ప్లానర్స్ పృథ్వీ, స్మృతి, రాజ్యలక్ష్మి, రోటరీ అధ్యక్షుడు టి.బంగ్రరాజు, వీటీ చౌదరి, టి.గుర్రయ్య తదితరులు పాల్గొన్నారు.

మత్తుకు విద్యార్థులు చిత్తు కావద్దు

● ప్రొఫెసర్ సంజీవయ్య

ఆమదాలవలస రూరల్: యువత మత్తుకు లోబడి జీవితాలను చిత్తు చేసుకోవద్దని బీఆర్ అంబేద్కర్ యూనివర్సిటీ సోషియాలజీ డిపార్టుమెంట్ అధిపతి జి.సంజీవయ్య అన్నారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ పీవో జె.రవి బాబు, నేషనల్ ఇనిస్ట్యూట్ ఆఫ్ సోషల్ డివిజన్(ఎన్ఐఎస్‌డీ) ఆధ్వర్యంలో విద్యార్థులకు మత్తు పదార్థాల వల్ల కలిగే అనర్థాలపై మంగళవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి వ్యక్తికి విద్యార్థి దశే కీలకమన్నారు. నేడు సాంకేతికత పెరిగిందని, సాంకేతిక పరిజ్ఞానం మంచి పనులకు మాత్రమే ఉపయోగించాలని హితబోధ చేశారు. మత్తు పదార్థాలకు అలవాటు పడవద్దని, వాటికి దూరంగా ఉండాలని వాటి ఉచ్చులో పడితే జీవి



మాట్లాడుతున్న ప్రొఫెసర్ సంజీవయ్య

తాలు నాశమవుతాయని చెప్పారు. అనంతరం డ్రగ్స్ నిర్మూలనపై చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. అందులో మొదటి బహుమతి డి.ప్రతాప్, ద్వితీయ బహుమతి సోమేశ్వరరావు, తృతీయ బహుమతి ధనలక్ష్మీలకు అందించారు. కార్యక్రమంలో ఏయూ రిసోర్స్ పర్సన్ ప్రొఫెసర్ ఎన్ఎస్ బన్ని, ప్రొఫెసర్ ఎం.కృష్ణవేణితో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

ఎంఆర్ వ్యాక్సిన్‌తో ఆరోగ్యం

పెంట(జి.సిగడాం) : ప్రభుత్వం చేపడుతున్న ఎంఆర్ వ్యాక్సిన్‌తో సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమని సర్పంచ్ మక్క సాయిబాబునాయుడు, హెచ్ఎం మజ్జి మదన్‌మోహన్‌లు అన్నారు. మండలం పెంట గ్రామంలో ప్రాథమికోన్నత పాఠశాలలో అంగన్‌వాడీ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఎంఆర్ వ్యాక్సిన్లు మంగళవారం వేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 15 ఏళ్ల లోపు పిల్లలకు తప్పక ఈ వ్యాక్సిన్లు వేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రామారావు, రామకృష్ణ, ఏఎన్ఎం నాగమణి, అంగన్‌వాడీ కార్యకర్తలు మక్క విజయలక్ష్మి, రూపావతి, ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రణాళికాబద్ధంగా బోధించండి



విద్యార్థులతో మాట్లాడుతున్న ఎంఈవో రవి

జి.సిగడాం: విద్యార్థులకు ప్రణాళికాబద్ధంగా బోధించాలని ఎంఈవో అరసాడ రవి అన్నారు. మంగళవారం సీతంపేట ప్రాథమికోన్నత పాఠశాలలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యార్థులకు నైతిక విద్య అందించాలన్నారు. బడిఈడు, బడిబయట పిల్లలను బడిలో చేర్పించి హాజరు శాతాన్ని పెంచాలన్నారు. పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు పాఠశాల అభివృద్ధికి ఉపాధ్యాయులు కృషిచేయాలన్నారు. మధ్యాహ్న భోజన పథకాన్ని సక్రమంగా అమలు చేయాలన్నారు. అనంతరం ఆయన రికార్డులను పరిశీలించారు.

పరిసరాల పరిశుభ్రతతో ఆరోగ్యం

● జిల్లా పరిషత్ సీఈవో నగేష్

సంతవురిటి(జి.సిగడాం):పరిసరాల పరిశుభ్రతతోనే సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమని జిల్లా పరిషత్ సీఈవో నగేష్ అన్నారు. మంగళవారం సంతవురిటి గ్రామాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, కాలువల్లో పూడికలను ఎప్పటికప్పుడు తొలగించాలన్నారు. వ్యర్థ పదార్థాలు, చెత్తాచెదారాన్ని రోడ్లపై, కాలువల్లో వేయవద్దన్నారు. చెత్తకుండీలలో వేయాలని సూచించారు. ప్రతి ఒక్కరూ వ్యక్తిగత మరుగుదొడ్డి నిర్మించుకోవాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ సన్యాసిరావు, ఎంపీడీవో పి.మురళీమోహన్‌కుమార్, తదితరులు ఉన్నారు.

మరుగుదొడ్ల సర్వే పూర్తి చేయండి

లావేరు: మండలంలో వ్యక్తిగత మరుగుదొడ్ల సర్వేను త్వరితగతిన పూర్తి చేయాలని జడ్పీ సీఈవో నగేష్ ఆదేశించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, మండలంలోని 26 పంచాయతీల్లో ఇంటింటా సర్వే నిర్వహించాలన్నారు. నివేదికను ఆన్‌లైన్‌లో రెండు రోజుల్లో పొందుపర్చాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో కిరణ్‌కుమార్, ఈవోపీఆర్డీ శ్యామలాకుమారి, ఏపీవో శ్రీనివాసనాయుడు, ఏవో అప్పారావు, తదితరులు పాల్గొన్నారు.

దోమాంలో చెక్కుల పంపిణీ

దోమాం(ఎచ్చెర్ల): వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాలకు సంబంధించిన చెక్కులను దోమాంలో 40 మంది లబ్ధిదారులకు సర్పంచ్ బమ్మ కోటిరెడ్డి మంగళవారం అందజేశారు. ఒక్కో యూనిట్ రూ.12 వేలు కాగా, ఇందులో 1080 రూపాయలను ఉపాధి హామీ పథకం మస్టర్‌లో భాగంగా అందజేస్తారు. మిగిలిన మొత్తానికి చెక్కులు అందజేశారు. కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ సూర్యానారాయణ పాల్గొన్నారు.

తోటపల్లి కాలువకు గండి

లావేరు: మండల కేంద్రం లావేరు సమీపంలో మంగళవారం తోటపల్లి కాలువకు గండి పడింది. దీంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. కాలువ ద్వారా నీరు వచ్చిన మొదటిసారే గండి పడడంతో సాగునీరు వృథా అయ్యిందని రైతులు ఆవేదన వ్యక్తంచేశారు. పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించకపోవడం వలనే గండిపడిందని ఆరోపించారు.



కాలువకు గండి పడిన దృశ్యం

వర్సిటీలో.. పరుగో.. పరుగు

● ఇన్‌చార్జి వీసీ రాకతో తీరుమార్చుకున్న సిబ్బంది
● సమయానికి ముందే విధులకు హాజరు
● బయోమెట్రిక్ ముందు క్యూకడుతున్న అధ్యాపకులు



బయోమెట్రిక్ ద్వారా హాజరువేస్తున్న దృశ్యం (ఫైల్)

ఎచ్చెర్ల: స్థానిక డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ యూనివర్సిటీలో అధ్యాపకుల తీరు మారింది. ఉదయం 9 నుంచి సాయంత్రం 4 గంటల వరకు సిబ్బంది క్యాంపస్‌లో ఉండాలి. కానీ కొంతమంది అధ్యాపకులు తమ ఇష్టానుసారం వచ్చి వెళ్లుండేవారు. ఇటీవల వర్సిటీ ఇన్‌చార్జి వీసీగా బాధ్యతలు స్వీకరించిన ఏయూ వీసీ, ప్రొఫెసర్ జి.నాగేశ్వరరావు పూర్తిగా అకడమిక్‌పై దృష్టిసారించడంతో అధ్యాపకులు పరుగులు తీస్తున్నారు. ఏయూ కార్యకలాపాలతో పని ఒత్తిడి అధికంగా ఉన్నప్పటికీ, ఆయన వర్సిటీకి వస్తున్న ప్రతిసారీ ఉదయం 8.30కు క్యాంపస్‌కు చేరుకొని సాయంత్రం వరకు ఉండి వివిధ కార్యకలాపాలను పర్యవేక్షిస్తున్నారు. ప్రధానంగా తరగతి గదులను సందర్శించి బోధనా తీరును పరిశీలిస్తున్నారు. మౌలిక వసతులపై దృష్టిసారిస్తున్నారు. ఆలస్యంగా వచ్చిన సిబ్బందిపై చర్యలు తీసుకొనేందుకు కూడా వెనుకావడం లేదు. ఇప్పటికే కొందరికి మెమోలు కూడా జారీ చేశారు. విధులపై నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని ఇన్‌చార్జి వీసీ హెచ్చరిం చడంతో ఉదయం 9 గంటలకే బయోమెట్రిక్ యంత్రాల ముందు క్యూకడుతున్నారు. ఇంతలోనే ఎంత మార్పు వచ్చిందంటూ కొందరు ఆశ్చర్యపోతున్నారు. సిబ్బంది కోసం వర్సిటీలో మూడు చోట్ల బయోమెట్రిక్ యంత్రాలను ఏర్పాటు చేశారు.

విద్యార్థులకూ బయోమెట్రిక్...

వర్సిటీలో ఇప్పటి వరకు బోధన, బోధనేతర సిబ్బందికి మాత్రమే బయోమెట్రిక్ ద్వారా హాజరు తీసుకుంటున్నారు. త్వరలో విద్యార్థులకు కూడా బయోమెట్రిక్ ద్వారా హాజరుతీసుకోనున్నారు. బయోమెట్రిక్ పట్ల రాష్ట్ర ప్రభుత్వం ఆసక్తి చూపిస్తుండడంతో విద్యార్థులకు ఆధార్ సీడెడ్ బయోమెట్రిక్ హాజరుతీసుకునేందుకు వర్సిటీ అధికారులు నిర్ణయించారు. విద్యార్థుల ఉపకార వేతనాలు, ఫీజు రియంబర్స్‌మెంట్‌కు సంబంధించి జ్ఞానభూమి పోర్టల్‌లో విద్యార్థుల హాజరు వివరాలను పొందుపర్చాల్సి ఉంది.

కార్పొరేషన్ రుణాలపై విచారణ

ఎచ్చెర్ల: మండలంలో 2014-15 ఆర్థిక సంవత్సరానికి బీసీ కార్పొరేషన్ ద్వారా మంజూరైన యూనిట్ల గ్రౌండింగ్‌కు సంబంధించి లోకాయుక్త ఆదేశాల మేరకు స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద మంగళవారం విచారణ నిర్వహించారు. 194 యూనిట్లు మంజూరు కాగా చాలా వరకు గ్రౌండింగ్ కాలేదని ఓ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి లోకాయుక్తకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు నివేదిక సమర్పించాలని లోకాయుక్త కలెక్టర్‌కు సూచించింది. ఈ నేపథ్యంలో విచారణాధికారి పీడీ జమదగ్ని లబ్ధిదారులు, బ్యాంకర్లు, పంచాయతీ కార్యదర్శులు, వీఆర్వోలు, తదితరులతో సమావేశమై విచారణ చేపట్టారు. బ్యాంకర్లు తమ వద్ద ఉన్న డాక్యుమెంటేషన్ పేపర్లను విచారణాధికారికి అందజేశారు. 15 పంచాయతీలకు సంబంధించి విచారణ పూర్తికాగా బుధవారం మిగిలిన 13 పంచాయతీలకు చెందిన యూనిట్లపై విచారణ జరగనుంది. కార్యక్రమంలో బీసీ కార్పొరేషన్ ఈడీతో పాటు ఎంపీపీ బీవీ రమణారెడ్డి, ఎంపీడీవో బీబీ మిశ్రో, స్క్రీనింగ్ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

10, 11 తేదీల్లో యూనిట్ల ఎంపికకు ఇంటర్వ్యూలు

వివిధ కార్పొరేషన్‌ల ద్వారా 2017-18 ఆర్థిక సంవత్సరంలో యూనిట్ల ఎంపికకు ఈ నెల 10,11 తేదీల్లో ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్టు ఎంపీడీవో బీబీ మిశ్రో తెలిపారు. బీసీ కార్పొరేషన్ ద్వారా 176, కాపు 20, ఎస్సీ 56, ఎస్టీ 7, ముస్లిం 1, క్రిస్టియన్ 1, విశ్వబ్రాహ్మణ గ్రూపులు 4, కుమ్మరి 2 యూనిట్లకు సంబంధించి ఎంపిక చేయనున్నట్టు చెప్పారు. 870 దరఖాస్తులు ఆన్‌లైన్‌లో వచ్చినట్టు తెలిపారు.



విచారణ జరుపుతున్న పీడీ జమదగ్ని

సేవా ఫౌండేషన్ సేవలు భేష్



మాట్లాడుతున్న తహసీల్దార్

రణస్థలం : మండల కేంద్రానికి చెందిన ఇడదాసుల విద్యా ఆరోగ్య ఫౌండేషన్ అధ్యక్షుడు తిరుపతిరాజు ఆధ్వర్యంలో చేపడుతున్న సేవా కార్యక్రమాలను తహసీల్దార్ శ్రీరాములు అభినందించారు. కంటి శస్త్రచికిత్స చేయించుకున్న 97 మంది వృద్ధులకు మంగళవారం ఆయన కళ్లద్దాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత సేవా కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అనేక సేవా కార్యక్రమాలను వివరించారు. స్థానిక యువత సహకారంతో ముందుకు వెళ్తున్నామని సేవా ఫౌండేషన్ అధ్యక్షుడు తిరుపతిరాజు అన్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ గౌరవ అధ్యక్షుడు సత్యంనారాయణ, మజ్జి రమేష్, రమణ పాల్గొన్నారు.

దివ్యాంగునికి చేయూత..

స్థానిక సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్థానిక యువత సహకారంతో దివ్యాంగుడు ఎం.సురేష్‌కు మూడు చక్రాల మోటార్‌సైకిళ్లను మంగళవారం పంపిణీ చేశారు.

విద్యతో ఉన్నత శిఖరాలు

రణస్థలం : విద్యతో ఉన్నత శిఖరాలు అధిరోహించవచ్చని ఎంపీవో త్రినాదరావు అన్నారు. స్థానిక జడ్పీ హైస్కూల్‌లో పదోతరగతి విద్యార్థులకు రెడ్డీస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నోట్ పుస్తకాలు, స్టడీ మెటీరియల్ మంగళవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేద విద్యార్థుల విద్యాభివృద్ధికి స్థానిక పరిశ్రమలు చేస్తున్న సహకారాన్ని ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రాజకిషోర్, జ్యోష్న, సీఆర్పీయా యూ.శ్రీనివాసరావు, పాపినాయుడు పాల్గొన్నారు.

ఉపాధి పనులు నాణ్యతగా ఉండాలి

లావేరు: ఉపాధి హామీ పథకం ద్వారా చేపడుతున్న పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని క్వాలిటీ కంట్రోల్ డీఈఈ వేణుగోపాల్ సూచించారు. మండలంలోని వెంకటాపురం, తాళ్లవలస, నాగంపాలెం, బుడతవలసలో చేపట్టిన పనులను మంగళవారం ఆయన పరిశీలించారు. కార్యక్రమంలో ఏపీవో శ్రీనివాసనాయుడు, ఈసీ గౌరీశంకర్ పాల్గొన్నారు.

డ్రమ్‌సీడర్‌తో అధిక దిగుబడులు

సంచాం (రణస్థలం) : డ్రమ్‌సీడర్ సాగు వల్ల తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు సాధించవచ్చని శాస్త్రవేత్త చిట్టిబాబు రైతులకు సూచించారు. మండలం సంచాం గ్రామంలో డ్రమ్‌సీడర్ ద్వారా వరి సాగుపై రైతులకు అవగాహన మంగళవారం కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్రమ్ సీడర్ ద్వారా వరి విత్తనాలు వేయడం వల్ల ఎకరాకు రూ 3వేలు ఖర్చు అవుతుందని, దీని వల్ల కూలీ ఖర్చు తగ్గుతుందన్నారు. ఈ కార్యక్రమంలో హరిబాబు, తవిటినాయుడు తదితరులు పాల్గొన్నారు.



డ్రమ్‌సీడర్‌తో విత్తనాలు వేస్తున్న దృశ్యం

ప్రతి ఒక్కరూ మొక్కలు నాటండి

బంటుపల్లి (రణస్థలం) : మొక్కలతోనే మానవ మనుగడ సాధ్య మని, ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని టీడీపీ నాయకులు నడుకుదిటి ఈశ్వరరావు అన్నారు. మండలం బంటుపల్లి గ్రామంలో ఎవెన్యూ ప్లాంటేషన్ కార్యక్రమంలో భాగంగా రోడ్డుకు ఇరువైపుల 400 మొక్కలు మంగళవారం నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాతావరణం సమతుల్యంగా ఉండాలంటే విరివిగా మొక్కలు పెంచాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నారాయణరావు, చంటి, వరహామూర్తి, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

ఎంఎల్ఆర్ నాయుడు కళాశాలలో రక్తదాన శిబిరం

నరసన్నపేట: స్థానిక ఎంఎల్ఆర్ నాయుడు డిగ్రీ కళాశాలలో మంగళవారం ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ప్రతి ఒక్కరూ రక్తదానం చేయాలని కళాశాల కరస్పాండెంట్ ముద్దాడ భాలభూ పాలనాయుడు, ప్రిన్సిపాల్ మెండ మోహనదాసు నాయుడు సూచించారు. 27 మంది విద్యార్థులు రక్తదాన శిబిరంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో పీవో పి.మోహనరావు పాల్గొన్నారు.


రక్తదాన శిబిరంలో పాల్గొన్న ఎన్ఎస్ఎస్ వలంటీర్లు

పేదల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట

● ఎమ్మెల్యే బగ్గు

నరసన్నపేట: పేదల సంక్షేమానికి టీడీపీ ప్రభుత్వం పెద్దపీట వేసిందని ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి అన్నారు. స్థానిక ఎంపీడీవో సమావేశ మందిరంలో మంగళవారం చంద్రన్న బీమా పథకంలో లబ్ధిదారులకు ధ్రువీకరణ పత్రాలు పంపిణీ చేశారు. గడిచిన మూడేళ్లలో పింఛన్లు పెంచడంతో పాటు, డ్వాక్రా సంఘాలకు, రైతులకు రుణమాఫీతో పాటు నిరంతర విద్యుత్‌ను అందజేసే ఘనత టీడీపీకే దక్కుతుందన్నారు. అనంతరం నియోజకవర్గంలో నాలుగు మండలాల్లో 47 మందికి సుమారు రూ.5కోట్లు ధ్రువీకరణ పత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో పోలాకి జడ్పీటీసీ సభ్యుడు గొండు రామన్న, నరసన్నపేట ఎంపీపీ శిమ్మ పార్వతి, వంశధార ప్రాజెక్టు కమిటీ వైస్ చైర్మన్ మిరియాపల్లి వెంకట అప్పలనాయుడు, టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాధు రామకృష్ణారావు, జలుమూరు, నరసన్నపేట మార్కెట్ కమిటీ చైర్మన్లు వెలమల చంద్ర భూషణరావు, బైరి భాస్కర రావు, రోణంకి కృష్ణం నాయుడు, కిల్లి వేణు గోపాల స్వామి, జామి వెంకట్రావు, ఎంపీడీవో విద్యాసాగర్, తహసీల్దార్ జల్లేపల్లి రామారావు, చంద్రన్న బీమా పర్యవేక్షకులు వైకుంఠరావు, రాజ్‌కుమార్, మల్లేశ్వరరావు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి


వెలుగు సిబ్బంది పనితీరు మెరుగు పడాలి

● డీఆర్డీఏ పీడీ కిషోర్


మాట్లాడుతున్న పీడీ కిషోర్

నరసన్నపేట: వెలుగు సిబ్బంది పనితీరు మరింత మెరుగు పడాలని డీఆర్డీఏ పీడీ కిషోర్ సూచించారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో మంగళవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. గ్రామాల్లో ప్లాంటేషన్ కార్యక్రమాల్లో డ్వాక్రా సంఘాలను భాగస్వామ్యం చేయాలన్నారు. అలాగే స్త్రీనిధి రుణ ప్రణాళిక లక్ష్యాలను సాధిం చాలన్నారు. స్వయంశక్తి సంఘాలను ఆర్థికంగా బలోపేతం చేసే విధంగా తగిన ప్రణాళికలను ఏర్పాటు చేయాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో విద్యాసాగర్, డీపీఎం కళ్యాణ్‌చక్రవర్తి, ఏసీ రాజ్‌కుమార్, ఏపీఎం మల్లేశ్వరరావు, సీసీ, సీఎఫ్‌లు పాల్గొన్నారు.

అగ్ని ప్రమాదాలపై అప్రమత్తంగా ఉండండి


అవగాహన కల్పిస్తున్న అగ్నిమాపక సిబ్బంది

నరసన్నపేట: అగ్ని ప్రమాదాలు సంభవించే సమయంలో విద్యార్థులు మరింత అప్రమత్తంగా ఉండాలని స్థానిక అగ్ని మాపక శాఖా ధికారి కేపీ నాయుడు అన్నారు. స్థానిక గీతాంజలి పాఠశాలలో విద్యార్థులకు అత్యవసర సమయాల్లో పాటించవలసిన నియమాలపై మంగళవారం అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సిబ్బంది జనార్ధనరావు, చిన్నంనాయుడు, రాజు, జె.రాజేశ్వరరావు, పాఠశాల కరస్పాండెంట్ ఆర్.శ్రీనివాసరావు, కింతలి శివప్రసాద్ పాల్గొన్నారు.

విధి నిర్వహణలో అంకిత భావం అవసరం


బదిలీపై వెళ్లిన ఏఈలను సన్మానిస్తున్న దృశ్యం

నరసన్నపేట: విధి నిర్వహణలో అంకిత భావంతో పనిచేసేవారికి సమాజం గుర్తిస్తుందని ఈపీడీసీఎల్ టెక్కలి డివిజన్ డీఈఈ గిరీశ్వరరావు అన్నారు. స్థానిక ఈపీడీసీఎల్ కార్యాలయ ఆవరణలో ఇటీవల బదిలీపై వెళ్లిన నరసన్నపేట, జలుమూరు ఏఈలు రమణమూర్తి, నాగేశ్వరరావులను మంగళవారం సన్మానించారు. కార్యక్రమంలో విద్యుత్ ఉద్యోగుల 1104 సంఘ డివిజన్ ప్రధాన కార్యదర్శి ఎంవీ గోపాలరావు, ఉద్యోగుల సంఘ జిల్లా అధ్యక్షుడు ఎం.శ్రీనివాసరావు, బ్రాంచ్ అధ్యక్షుడు నక్క లోకేశ్వరరావు, ఏడీఈ రామనాయుడు, ఏఈలు చంద్రమౌళి, కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

తెగుళ్ల నివారణకు సస్యరక్షణ చర్యలు


పాగోడులో ఎరువుల వాడకంపై అవగాహన కల్పిస్తున్న ఏవో

తెలగవలస (నరసన్న పేట): పంటలను చీడలు, తెగుళ్లనుంచి పరిరక్షించేందుకు ముందునుంచే సస్యరక్షణ చర్యలు చేపట్టాలని వ్యవసాయ విస్తరణాధికారి పి.చిరంజీవరావు అన్నారు. తెలగవలస గ్రామంలో మంగళవారం పొలంపిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఎదలో కలుపు నివారణకు చేపట్టే చర్యలను వివరించారు. కార్యక్రమంలో సర్పంచ్ ధర్మాన లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

జలుమూరు: వరినాట్లు వేసిన వారం రోజుల్లోగా భాస్వరం వెదజల్లాలని, ఆలస్యంగా వేయడం వల్ల అధిక ఖర్చుతోపాటు పంట దిగుబడులు తగ్గుతాయని ఆత్మ బీటీఎం పాగోటి రాజశేఖర్ తెలిపారు. మండలం చెన్నాయివలస, పాగోడు గ్రామాల్లో మంగళవారం నిర్వహించిన పొలం పిలుస్తోంది కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈసందర్భంగా మాట్లాడుతూ భాస్వరం ఎరువులు దుక్కిలో వేయడం శ్రేయస్కరమన్నారు. కార్యక్రమంలో ఎంపీఈవో అనంతరావు, పలువురు రైతులు పాల్గొన్నారు.

అవలంగిని ఆదర్శంగా తీర్చుదిద్దుతాం

● డీపీవో కోటేశ్వరరావు


మురికి కాలువను పరిశీలిస్తున్న డీపీవో కోటేశ్వరరావు

సారవకోట: మండలంలోని అవలంగి గ్రామాన్ని పారిశుధ్య నిర్వహణలో ఆదర్శంగా తీర్చుదిద్దుతామని డీపీవో డి.కోటేశ్వరరావు స్పష్టం చేశారు. అవలంగి గ్రామ కాలువలను, చెత్త నుంచి సంపద తయారు చేసే కేంద్రాన్ని ఆయన మంగళవారం పరిశీలించారు. కాలువల్లో పూడిక తీయించడం, గ్రామంలో పారిశుధ్యం మెరుగు తదితర కార్యక్రమాలు చేయించనున్నట్టు తెలిపారు. గ్రామాన్ని వారం రోజుల పాటు దత్తత తీసుకుని ఆదర్శంగా రూపు దిద్దిస్తామని తెలియజేశారు. జిల్లాలోని అన్ని మురికి కాలువల్లో పేరుకు పోయిన మురికిని తొలగించాలని గ్రామ పంచాయతీ కార్యదర్శులకు సూచించామని చెప్పారు. మురికి కాలువలను జియోట్యాగింగ్ చేయాలని ఆదేశాలిచ్చామని తెలిపారు. పారిశుధ్యం మెరుగు పరచడంలో సర్పంచ్‌లు సహకరించాలని ఆయన పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో జిల్లా రిసోర్స్ పర్సన్ హేమసుందర్, ఎంపీడీవో ఎం.ఈశ్వరరావు, గ్రామ పంచాయతీ కార్యదర్శి, సర్పంచ్ తదితరులు పాల్గొన్నారు.

చిన్నారులకు ఎంఆర్ టీకా ఎంతో అవసరం


ప్రియాగ్రహారంలో విద్యార్థులకు ఎంఆర్ టీకా వేస్తున్న దృశ్యం

ప్రియాగ్రహారం(పోలాకి): ప్రభుత్వం నూతనంగా అమలు చేసిన ఎంఆర్ టీకా చిన్నారులకు ఎంతో అవసరమని గుప్పెడుపేట ఆరోగ్య కేంద్ర విస్తరణాధికారి, యంగ్ తరంగ్ నల్లి రవికుమార్ అన్నారు. ప్రియాగ్రహారం ప్రగతి ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు మంగళవారం ఎంఆర్ టీకాలు వేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ చిన్నారులకు ఎంఆర్ టీకా వల్ల వ్యాధినిరోధక శక్తి పెరుగుతుందన్నారు. పాఠశాల అధిపతి ఇలపండ గణపతిరావు, విస్తరణాధికారిణి నారాయణమ్మ, ఇందిర, ధనలక్ష్మి పాల్గొన్నారు.

మరుగుదొడ్ల బకాయిలు చెల్లించండి

పోలాకి: మండలంలోని పలు గ్రామాల్లో చేపట్టిన వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాలకు గాను లబ్ధిదారులకు వెంటనే బకాయిలు చెల్లించాలని ఉపాధి ఏపీవో సీతారాంను ఎంపీడీవో అలివేలు మంగమ్మ ఆదేశించారు. ఉపాధి హామీ పథకం పాలనా సిబ్బందితో మంగళవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. మండలంలో మరుగుదొడ్లు నిర్మించి బిల్లులు చెల్లించనివారి జాబితా తయారుచేయాలన్నారు. కొత్తగా మంజూరై నిర్మిస్తున్నవారి జాబితా వేరుగా తయారు చేసి కార్యాలయానికి సమర్పించాలన్నారు. తొలుత పోలాకి, అంపలాం, మబగాం పంచాయతీల్లో వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాలకు బిల్లుల చెల్లింపులకు ప్రాధాన్యత నివ్వాలన్నారు. ఈనెల చివరి వారంలోగా బకాయి దారులకు బిల్లుల బ్యాంక్ ఖాతాలకు జమ చేయాలన్నారు.

జగన్ ఆర్థిక ఉగ్రవాది: ఎమ్మెల్యే బగ్గు


విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

నరసన్నపేట: సీఎం చంద్రబాబును నడిరోడ్డుపై కాల్చి చంపాలని వ్యాఖ్యానించిన వైసీపీ నాయకుడు వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆర్థిక ఉగ్రవాది అని ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి అన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో మంగళవారం విలేకర్ల సమావేశం నిర్వహించారు. పలు హత్య కేసుల్లో నిందితులుగా ఉన్న భానుకిరణ్, మద్దెలచెరువు సూరి, ఆర్థిక నేరాలకు పాల్పడిన గాలి జనార్దన రెడ్డి వంటి వారు జగన్మోహన్‌రెడ్డి స్నేహితులని అలాంటి స్నేహితులు కలిగిన జగన్ మానసిక స్వభావం మరోసారి చంద్రబాబుపై చేసిన వ్యాఖ్యలతో బయట పడిందన్నారు. 'పోలవరం పూర్తి చేస్తున్నందుకా.. లేక పట్టిసీమ ద్వారా రాయలసీమకు నీరు అందించినందుకా.. అభివృద్ధి పనులు చేపట్టినందుకా.. జగన్ సీఎంపై ఇలాంటి వ్యాఖ్యలు చేస్తున్నా'రని ఆయన ప్రశ్నించారు. కార్యక్రమంలో ఎంపీపీ శిమ్మ పార్వతి, శిమ్మ పాపి నాయుడు, బైరి భాస్కరరావు, చింతు పాపా రావు, వెలమల చంద్రభూషణరావు, సాదు రామకృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు సన్మానం

సారవకోట: అవలంగి ప్రాథమిక పాఠశాలలో పని చేసి బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులను ఆ గ్రామ జేబీటీ కాన్వెంట్ ప్రతినిధులు మంగళవారం ఘన సన్మానం చేశారు. బదిలీపై వెళ్లిన ఎస్.శ్రీనివాసరావు, కళ్యాణి, ఈనెల 31న పదవీ విరమణ చేయబోతున్న జగన్నాయకులకు జేబీటీ కాన్వెంట్ కరస్పాండెంట్ ఆధ్వర్యంలో సత్కరించారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ జె.మోహనగాంధీ, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


ఉపాధ్యాయులను సన్మానిస్తున్న దృశ్యం

గ్యాస్ సమాచారం

నరసన్నపేట: స్థానిక హెచ్‌పీ గ్యాస్ వినియోగదారులు ఈనెల 6న బుక్‌చేసిన వారికి, ఈనెల 5న బుక్ చేసిన ఇండియన్ గ్యాస్ వినియోగదారులకు మంగళవారం గ్యాస్ పంపిణీ చేయనున్నారు.

నరసన్నపేటలో సినిమాలు

శ్రీదేవి -	నక్షత్రం
రాజేశ్వరి -	ఫిదా
శ్రీవెంకటేశ్వర -	గౌతమ్‌నంద

సాగునీటి సరఫరాకు చర్యలు చేపట్టండి

వీరఘట్టం: తమ గ్రామాలకు సాగునీటిని సక్రమంగా సరఫరా చేసేందుకు అధికారులు చర్యలు చేట్టాలని కొట్టుగుమ్మడ, గెడగమ్మ గ్రామాల రైతులు కోరుతున్నారు. ఇప్పటి వరకు పిల్ల కాలువలు బాగు చేయకపోవడంతో సాగునీరు రావడం లేదన్నారు. దీనివల్ల తాము కేవలం వర్షాలపైనే ఆధారపడాల్సిన పరిస్థితి ఏర్పడుతోందన్నారు. దీనిపై నీటిపారుదలశాఖ అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.

బంద్ విజయవంతం చేయండి

సీతంపేట: విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఈనెల 10న చేపట్టనున్న విద్యాసంస్థల బంద్‌ను జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ నాయకుడు నిమ్మక అప్పన్న కోరారు. ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్, పీడీఎస్‌యూ సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ పిలుపు మేరకు సీతంపేటలో విద్యాసంస్థల బంద్ చేపడుతున్నామన్నారు.

ఓటరు నమోదుకు 364 దరఖాస్తులు

వీరఘట్టం: మండలంలో నిర్వహించిన ప్రత్యేక ఓటర్ల నమోదు కార్యక్రమంలో ఇంతవరకు 364 దరఖాస్తులు వచ్చినట్టు తహసీల్దార్ ఎంవీరమణ తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ఓటరుగా చేరాలన్నారు. మండలంలో ఇసుక అక్రమ రవాణా అరికట్టేందుకు అన్ని విధాలా చర్యలు తీసుకుంటున్నామని, దీనిపై నదీ తీర గ్రామాల్లోని వీఆర్వోలను అప్రమత్తం చేశామన్నారు.

1,418 మందికి వ్యాక్సిన్లు

వీరఘట్టం: మండలంలో వివిధ పాఠశాలల్లో 1,418 మంది విద్యార్థులకు మంగళవారం ఎంఆర్ వ్యాక్సిన్ వేశారు. వీరఘట్టం పీహెచ్‌సీ పరిధిలో నాలుగు పాఠశాలల్లో 628 మందికి, బిటివాడ పరిధిలోని 8 పాఠశాలల్లో 790 మంది విద్యార్థులకు టీకాలు వేశారు. కార్యక్రమంలో వైద్యాధికారులు ఆర్.సూర్యకుమారి, ఎస్ఎస్‌వర్మ, ఆయా పాఠశాలల హెచ్‌ఎంలు పాల్గొన్నారు.

రాయితీపై గడ్డి విత్తనాలు



మాట్లాడుతున్న పశు వైద్యాధికారులు

రాజాంఅర్బన్: రైతులకు రాయితీపై గడ్డి విత్తనాలు (షుగర్‌గ్రాస్) విక్రయించేందుకు సిద్ధంగా ఉన్నాయని బొద్దాం, పొగిరి పశువైద్యాధికారులు యు.సుమన్, బి.శ్రీనివాసరావు తెలిపారు. ప్రస్తుతం ఈ విత్తనాలు రాజాం పశువైద్య కేంద్రం (ఏరియాఆసుపత్రి)లో ఉంచామన్నారు. కిలో రూ.100 కాగా, రైతు రూ.25 చెల్లించాల్సి ఉంటుందని, మిగిలిన రూ.75 ప్రభుత్వం భరిస్తుందన్నారు. ఎకరాకు ఐదు కిలోల గడ్డి విత్తనాలు అవసరం అవుతాయన్నారు. కావాల్సిన రైతులు ఆధార్‌కార్డు, ఫోన్ నెంబర్లతో రావాలని వారు సూచించారు.

సినిమాలు

పాలకొండ

శ్రీరామ కళామందిర్: గౌతమ్ నంద

వెంకటగౌరి: ఫిదా

వీరఘట్టం

బీఎంఆర్ థియేటర్: గౌతమ్ నంద

సంతోషిమాతకు ప్రత్యేక పూజలు

పాలకొండ టౌన్: పట్టణంలోని సంతోషిమాత ఆలయంలో అమ్మవారి జన్మదినోత్సవం సందర్భంగా మంగళవారం ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. అర్చకుడు బంకుపల్లి నాగేశ్వరశర్మ ఆధ్వర్యంలో సుప్రభాత సేవ, నిత్యార్చన, వేద పారాయణ, గోపూజ తదితర కార్యక్రమాలు చేపట్టారు. అనంతరం మహిళలతో సామూహిక కుంకుమ పూజలు చేశారు.కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు మెంటి వెంకటరమణ, గుడియా చంద్రాసాహు, కొత్తకోట రామకృష్ణ, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.





పూజలందుకుంటున్న సంతోషిమాత, పురటాల పోలమాంబ అమ్మవార్లు



సంతోషిమాతకు పూజ చేస్తున్న అర్చకుడు

ఆలయాల శుద్ధి...

భామిని: చంద్రగ్రహణం వీడిన తరువాత మంగళవారం ఆలయ సంప్రోక్షణ, శుద్ధి కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం విగ్రహాలకు ప్రత్యేక అభిషేకాలు, ప్రత్యేక పూజలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో పలువురు భక్తులు పాల్గొన్నారు.

ఘనంగా ఆలయ వార్షికోత్సవం

పాలకొండ రూరల్: స్థానిక పురటాల పోలమాంబ అమ్మవారి ఆలయ 7వ వార్షికోత్సవం మంగళవారం నిర్వహించారు. ప్రధాన అర్చకుడు వేమకోటి రవిశర్మ ఆధ్వర్యంలో వేకువజాము నుంచి ప్రత్యేక పూజలు చేపట్టారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారికి కుంకుమ పూజలు నిర్వహించారు. సాయంత్రం అమ్మవారి తిరువీధి ఉత్సవాన్ని చేపట్టారు. కార్యక్రమంలో గ్రామస్థులు పాల్గొన్నారు.

పచ్చదనం-పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత

పాలకొండ రూరల్: పచ్చదనం-పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని నగర పంచాయతీ కమిషనర్ పి.బాలాజీ ప్రసాద్ అన్నారు. మంగళవారం స్థానిక పెదకాపువీధి జడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. విద్యార్థులు పాఠశాల ఆవరణలో మొక్కలు నాటి వాటిని సంరక్షించాలన్నారు. గ్రామాల్లో కూడా మొక్కల పెంపకం, పరిసరాల పరిశుభ్రతపై గ్రామస్థులను చైతన్యం చేయాలన్నారు. కార్యక్రమంలో హెచ్‌ఎం జామి రవి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పాఠశాల ఆవరణలో మొక్కలు నాటుతున్న దృశ్యం →



‘జగన్‌పై రాజద్రోహం కేసు నమోదు చేయండి’

సీతంపేట: నంద్యాల ఉప ఎన్నికల సందర్భంగా ముఖ్యమంత్రిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్‌రెడ్డిపై రాజద్రోహం నేరం కింద కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి నిమ్మక జయకృష్ణ డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక టీడీపీ కార్యాలయంలో విలేఖరులతో మాట్లాడుతూ. రాజ్యాంగబద్ధంగా చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా ఎన్నికయ్యారని, ఆయనపై తీవ్ర విమర్శలు చేసే నైతిక హక్కు జగన్‌కు లేదన్నారు. రాష్ట్రం విడిపోయిన తరువాత ఖజానా ఖాళీగా ఉనాన రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు ముఖ్యమంత్రి అహర్నిశలు కృషి చేస్తున్నారని, అయితే దీనిని చూసి ఓర్వలేక ప్రతిపక్ష నేత విమర్శలు చేయడం దారుణమన్నారు. భావ ప్రకటన హక్కు ప్రతి ఒక్కరికి ఉన్నప్పటికీ మావోయిస్టులు, తీవ్రవాదులు మాట్లాడే విధంగా బహిరంగంగా ఇష్టానుసారంగా మాట్లాడడం అనాగరికమన్నారు. ఆయనతోపాటు జడ్పీటీసీ సభ్యుడు పాలక రాజబాబు, టీడీపీ మండల కన్వీనర్ బిడ్డిక వెంకటరమణ, ఎంపీటీసీ సభ్యులు బిడ్డిక దమయంతి నాయుడు, జయలక్ష్మి, మండంగి ప్రకాష్, మాధవ తదితరులు పాల్గొన్నారు.



విలేఖరులతో మాట్లాడుతున్న నిమ్మక జయకృష్ణ

విద్యాభివృద్ధికి ఉపాధ్యాయులే కీలకం

భామిని: ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి, విద్యాభివృద్ధి విషయంలో ఉపాధ్యాయులదే కీలకపాత్ర అని మండల ప్రత్యేక ఆహ్వానితుడు బి.ఆనందరావు అన్నారు. మంగళవారం ఎంపీడీవో కార్యాలయంలో హెచ్‌ఎంల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం విద్యార్థులకు, పాఠశాలలకు అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నప్పటికీ విద్యార్థులు ప్రైవేటు పాఠశాలల వైపు మొగ్గుచూపిస్తున్నారని, దీనిపై ఉపాధ్యాయులే చొరవ తీసుకుని ప్రభుత్వ పాఠశాలల వైపు విద్యార్థులను రప్పించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. కరువు మండలంగా భామిని మండలాన్ని ప్రకటించడంతో ఆర్‌వీఎం ద్వారా మంజూరైన 4,304 మధ్యాహ్న భోజన ప్లేట్లను ఉపాధ్యాయులకు అందజేశారు. వీటిని విద్యార్థులకు అందివ్వాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీడీవో నిమ్మల మాస, ఎంఈవో బి.శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు కె.నారాయణరావు, బి.ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



భోజన ప్లేట్లు అందజేస్తున్న ఆనందరావు

అధ్వానంగా రహదారి



యు.వెంకంపేట రహదారి దుస్థితి ఇలా..

యు.వెంకంపేట (వీరఘట్టం): చిదిమి పంచాయతీ యు.వెంకంపేట గ్రామ రహదారి దారుణంగా ఉంది. దీంతో గ్రామస్థులు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గ్రామానికి మట్టి రోడ్డు వల్ల ఇబ్బందిగా ఉందని, బీటీ రహదారి నిర్మించాలని ఏడేళ్ల కిందట చిదిమిలో జరిగిన రచ్చబండ కార్యక్రమానికి విచ్చేసిన అప్పటి ముఖ్యమంత్రి కె.రోశయ్యకు గ్రామస్థులు వినతిపత్రం అందజేశారు. దీనిపై ఆయన స్పందిస్తూ.. తక్షణమే రహదారి ఏర్పాటుకు అంచనాలు తయారు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈమేరకు అధికారులు చిదిమి నుంచి యు.వెంకంపేట మీదుగా సీఎస్‌పీ రహదారిని కలిపేందుకు రూ.40 లక్షలతో అంచనాలు తయారు చేసి నివేదిక పంపించారు. అయితే ఆ తరువాత ఇంతవరకు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా పంచాయతీ రాజ్ శాఖ అధికారులు స్పందించి రహదారి నిర్మాణానికి చర్యలు చేపట్టాలని వారు కోరుతున్నారు.

మండుటెండలో వంటలు

చిట్టపుడివలస (వీరఘట్టం): చిట్టపుడివలస పాఠశాల ఆవరణలో వంటశాల నిర్మించకపోవడంతో వంట నిర్వాహకులు మండుటెండలో వంటలు చేయాల్సిన పరిస్థితి ఎదురవుతోంది.. కట్టె పొయ్యిలపై వంట చేస్తుండడంతో దుమ్ము, ధూళి ఎగిరి వంటల్లో పడడంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. దీంతో కార్మికులు మండు టెండలోనే వంటలు చేస్తూ తీవ్ర అవస్థలకు గురౌతున్నారు. అధికారులు స్పందించి వంట శాల నిర్మాణానికి చర్యలు చేపట్టాలని గ్రామస్థులు కోరుతున్నారు.



ఆరుబయట వంట చేస్తున్న మహిళ

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు

మెళియాపుట్టి: మండల కేంద్రంలో మంగళవారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో పెద్దమడి కాలనీకి చెందిన సవర డానియల్‌కు బలమైన గాయాలయ్యాయి. డానియల్ తూముకొండ నుంచి టిఫిన్ కోసం టీకేఆర్‌పురం వస్తుండగా గొడియా కొత్తూరు గ్రామానికి చెందిన సవర చిరంజీవులు ద్విచక్రవాహనంపై వస్తూ ఢీకొట్టాడు. వెంటనే డానియల్‌ను చికిత్స కోసం టెక్కలి ఏరియా ఆసుపత్రికి తీసుకువచ్చారు. పరిస్థితి విషమించడంతో విశాఖపట్నం తరలించారు. దీనిపై హెచ్‌సీ నర్సింగ రావు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

సిబ్బంది నిర్లక్ష్యం... సభ్యులకు శాపం

● 222 మందికి అందని పసుపు, కుంకుమ డబ్బులు

మెళియాపుట్టి: టీడీపీ ప్రభుత్వం మహిళా సంఘాల సభ్యులకు పసుపు, కుంకుమ పేరుతో ఒక్కొక్కరికీ రూ.10 వేలు వారి వ్యక్తిగత ఖాతాల్లో జమచేస్తామని చెప్పింది. రెండు విడతలుగా రూ.6 వేలు జమచేశారు కూడా. అయితే సిబ్బంది గ్రూపుల సమాచారాన్ని ఆన్‌లైన్‌లో సక్రమంగా పెట్టకపోవడం మహిళలకు శాపంగా మారింది. సభ్యులు వ్యక్తిగత సమాచారంతో పాటు మొబైల్ బుక్‌కీపింగ్ సీసీలు సరిగ్గా చేయకపోవడంతో కొంతమంది మహిళలకు నేటికీ డబ్బులు అందలేదు. మండలంలో 1,005 సంఘాలకు రూ.3,10,14,000 జమయ్యింది. అయితే వ్యక్తిగత వివరాలు సరిగ్గా లేదంటూ 38 సంఘాలకు సంబంధించి 222 మంది మహిళలకు పసుపు, కుంకుమ డబ్బులు చెల్లించలేదు. చాపర, మెళియాపుట్టి, మారడికోట, బందపల్లి, కరజాడ, బాణాపురం, భరణికోట, ముక్తాపురం గ్రామాల్లో ఈ పరిస్థితి ఉంది. అయితే వారికి సంబంధించిన డబ్బులు ఎక్కడ ఉన్నాయో తెలియక బ్యాంకుల చుట్టూ తిరుగుతున్నా వారి ఖాతాల్లో జమకాలేదని బ్యాంకు సిబ్బంది తెలుపుతుండగా ఐకేపీ కార్యాలయానికి వెళ్తే డబ్బులు జమచేస్తామని చెబుతుండడంతో మహిళల్లో అయోమయం కనిపిస్తుంది. ఏడాదిలో ముగ్గురు ఏపీఎంలు మారడం కూడా జాప్యానికి కారణమవుతోంది. ఏపీఎంగా పనిచేసిన ఎ.లలితను మార్చివేయాలని ఎమ్మెల్యే కలమట పట్టుబట్టడంతో ఆమె స్థానంలో త్రినాథమ్మను నియమించారు. అయితే కొద్దిరోజులకే త్రినాథమ్మ బదిలీపై శ్రీకాకుళం వెళ్లిపోయారు. మళ్లీ లలితను ఐటీడీఏ పీవో శివశంకర్ నియమించారు. ఈ ఏపీఎం మాకొద్దంటూ మళ్లీ



ఐకేపీ కార్యాలయం

పీవోపై ఒత్తిడి తీసుకురావడంతో ఆమెను మందస బదిలీచేసి రఘును నియమించారు. సీసీలు దూర ప్రాంతాల నుంచి ఇక్కడకు చుట్టంచూపుగా వచ్చి విధులు నిర్వహిస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. దీంతో సంఘాల్లో ఏమి జరుగుతుందో ఐకేపీ సిబ్బందికే తెలియని పరిస్థితి.

గిరిజనోత్సవాల నిర్వాహణకు సన్నాహాలు



గిరిజనోత్సవాల ఏర్పాట్లను పరిశీలిస్తున్న పీవో శివశంకర్

పాతపట్నం: ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం నిర్వహించనున్న గిరిజనోత్సవ వేడుకలకు ఐటీడీఏ పీవో ఎల్.శివశంకర్ సారథ్యంలో ఏర్పాట్లు చేశారు. స్థానిక ఏఎంసీ మార్డులో చేసిన ఏర్పాట్లను పీవో పరిశీలించారు. అలాగే కళా ప్రదర్శనల బాధ్యతను శాఖల వారీగా అధికారులకు అప్పగించారు. ఈ పరిశీలనలో ఎంపీడీవో బి.చిన్నమ్ముడు, మండల వ్యవయాధికారి ఎల్.వి.మధు, తహసీల్దార్ జె.చలమయ్య, శివాజీ పాణిగ్రాహి తదితరులు పాల్గొన్నారు.

భోజన ప్లేట్లు పంపిణీ



భోజన ప్లేట్లు అందజేస్తున్న ఎంపీపీ

కొత్తూరు: పాఠశాల విద్యార్థులకు ప్రభుత్వం అందజేస్తున్న భోజన ప్లేట్లు సక్రమంగా అందజేయాలని ఎంపీపీ ఆరిక రాజేశ్వరి అన్నారు. మంగళవారం స్థానిక ఎంఆర్‌సీలో మండలానికి మంజూరైన భోజన ప్లేట్లను అందజేసి మాట్లాడారు. మధ్యాహ్న భోజన సమయంలో విద్యార్థులు వినియోగించుకునేందుకు ప్రభుత్వం వీటిని ఉచితంగా అందజేసినట్లు చెప్పారు. ఈ ప్లేట్లను ప్రతి హెచ్‌ఎం బాధ్యత వహించి జాగ్రత్త పరచాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో రాజేశ్వరరావు, వైస్ ఎంపీపీ భైరాగినాయుడు, ఎంపీటీసీ సభ్యుడు తలసీవరప్రసాద్, ఉపాధ్యాయుడు అప్పలస్వామి తదితరులు పాల్గొన్నారు.

'గిరిజన గ్రామాలను ఐదో షెడ్యూలో చేర్చాలి'

పాతపట్నం: జిల్లాలోని గిరిజన గ్రామాలన్నీ ఐదో షెడ్యూలులో చేర్చాలని అఖిల భారత రైతు కూలీ సంఘం డిమాండ్ చేసింది. మంగళవారం సీఐటీయూ కార్యాలయంలో జరిగిన సంఘ మండల శాఖ సమావేశంలో జిల్లా కార్యదర్శి వంకల మాధవరావు మాట్లాడారు. గిరిజనేతరుల ఆక్రమణల్లో ఉన్న నకిలీ భూముల పట్టాలను వెంటనే రద్దుచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో భైరి కూర్మారావు తదితరులు పాల్గొన్నారు.

'రూ.40.96 కోట్లతో రహదారుల విస్తరణ'

మెళియాపుట్టి: పాతపట్నం నియోజకవర్గంలో గ్రామీణ రహదారులకు రూ.40.96 కోట్లు మంజూరైనట్లు ఎమ్మెల్యే కలమట వెంకటరమణమూర్తి తెలిపారు. మంగళవారం ఆయన స్థానిక విలేఖరులతో మాట్లాడారు. నాయుడుపోలూరు-పువలసార, కరజాడ-టకోయి, కేపీరోడ్డు-పదానపురం, పీపీఎంరోడ్డు-మాకనాపల్లి, ఎన్‌ఎంరోడ్డు-సవరకుడ్డబ, నేలబొంతు-పెంగువాడ, జాడుపల్లి-బాణాపురం, గొప్పిలి-కొలిగాం, టీకేరోడ్డు-సవరజగ్రిభద్ర రోడ్లకు నిధులు మంజూరయ్యాయని చెప్పారు. అలాగే పాతపట్నం మండలానికి పది, హిరమండలానికి మూడు, ఎల్.ఎన్.పేటకు నాలుగు, కొత్తూరుకు ఆరు రోడ్లు మంజూరైనట్లు తెలిపారు. ఈ నిధులు గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి లోకేష్ మంజూరు చేసినట్లు పేర్కొన్నారు. ముఖ్యంగా పంచాయతీ కేంద్రాల నుంచి హ్యాబిటేషన్ గ్రామాలకు నిధులు మంజూరైనట్లు తెలిపారు. దీంతో



విలేఖరులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కలమట

పాతపట్నం నియోజకవర్గంలో చాలా రహదారులకు మోక్షం కలుగుతుందన్నారు. ఆయన వెంట టీడీపీ నేతలు మాతల గాంధీ, చిట్టి, అనపాన రాజశేఖరరెడ్డి, భాస్కర్‌గౌడో, సంతోష్ మల్లికో తదితరులు ఉన్నారు.

'అందరి సహకారంతో పాఠశాలల అభివృద్ధి'



మాట్లాడుతున్న ఎంఈవో రాంబాబు

హిరమండలం: పాఠశాలల అభివృద్ధికి స్కూల్ కాంపెక్స్ ఛైర్మన్లు సహకరించాలని ఎంఈవో రాంబాబు విజ్ఞప్తి చేశారు. మంగళవారం ఆయన స్థానిక ఎంఆర్‌సీలో స్కూల్ కాంప్లెక్స్ ఛైర్మన్లు, సీఆర్‌పీలు, కేజీబీవీ ప్రత్యేకాధికారితో నిర్వహించిన సమీక్ష సమావేశంలో మాట్లాడారు. ఛైర్మన్లు, సీఆర్‌పీలతో కలిసి తరచూ పాఠశాలలను సందర్శించి విద్యా ప్రామాణాలను పెంచేందుకు సహకరించాన్నారు. కనీసం నెలలో ఒక కాంప్లెక్స్ పరిధిలోనైనా సమావేశం నిర్వహించాలని కోరారు. ఛైల్డ్‌ఇన్‌ఫో వెంటనే పూర్తి చేయాలన్నారు. ఈ సమావేశంలో సీఆర్‌పీలు శ్రీదేవి, చంద్రరావు, సౌజన్య, తదితరులు పాల్గొన్నారు.

కల్లటలో పారిశుధ్య పనులు

హిరమండలం: మండలంలోని కల్లట పంచాయతీ పరిధిలో మంగళవారం పారిశుధ్య పనులు చేపట్టారు. ఈ పనులను ఎంపీడీవో కాశీవిశ్వనాథరావు, ఈఓపీఆర్‌డీ విజయలక్ష్మి పరిశీలించారు. గ్రామంలో క్లోరినేషన్ చేయించాలని సూచించారు. ప్రతి ఒక్కరు పారిశుధ్య నిర్వహణకు సహకరించాలని అధికారులు కోరారు

పిల్లల ఆరోగ్యంపై శ్రద్ధ వహించరా?

● కేజీబీవీ ప్రత్యేకాధికారిని నిలదీసిన తల్లిదండ్రులు

ఎల్.ఎన్.పేట: విద్యార్థినులకు నాణ్యమైన భోజనం పెట్టకపోవడంతో వారు తరచూ అనారోగ్యం పాలవుతున్నారని, అయినా పట్టించుకోకపోతే ఎలాగని పలువురు తల్లిదండ్రులు ప్రశ్నించారు. మంగళవారం వంజరాపు వెంకటరమణ, కె.రమణ స్థానిక కేజీబీవీకి వచ్చి ఈ విషయమై ప్రత్యేకాధికారి ఎస్.లలితకుమారిని నిలదీశారు. పాఠశాలలో పారిశుధ్యం బాగోలేకపోవడంతో విద్యార్థినులు పలు వ్యాధులకు గురవుతున్నారని చెప్పారు. పిల్లల ఆరోగ్యం, చదువు పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ఎలాగని ప్రశ్నించారు. ప్రభుత్వం బాలికల చదువుపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తుంటే అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆరోపించారు. పాఠశాల అభివృద్ధిపై శ్రద్ధ వహించకపోవడంపై ఆవేదన వ్యక్తం చేశారు. ఇదే పరిస్థితి కొనసాగితే ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామని చెప్పారు. దీనిపై ప్రత్యేకాధికారి స్పందిస్తూ బాలికల విద్యాభివృద్ధికి కృషి చేస్తున్నట్లు చెప్పారు. వీరి వెంట ఎం.సూర్యనారాయణ, జనార్దనరావు తదితరులు ఉన్నారు.



ప్రత్యేకాధికారిని నిలదీస్తున్న దృశ్యం

'చెత్తతో పంచాయతీలకు సంపాదన'

మెళియాపుట్టి: చెత్త సేకరించి దాన్ని చెత్త కుండీల్లో వేస్తే దాని ద్వారా పంచాయతీలు సంపద పెంచుకోవచ్చునని డెప్యూటీ సీఈవో బి.లక్ష్మీపతి తెలిపారు. మంగళవారం ఆయన మెళియాపుట్టి చెత్త సేకరణ కేంద్రాన్ని పరిశీలించారు. రెండు, మూడు రోజుల్లో పనులు పూర్తిచేయాలని ఆదేశించారు. ప్రజల్లో చెత్త సేకరణపై అవగాహన కల్పించాలని సూచించారు. ప్రతి ఒక్కరిలో చైతన్యం వస్తే పారిశుధ్య లోపాన్ని నిర్మూలించగలుగుతామని తెలిపారు. అంతకుముందు వైస్ ఎంపీపీ బైరిసింగి దినకరరావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు సీనియర్ సహాయకుడు కె.నారాయణరావుపై దర్యాప్తు నిర్వహించారు. ఆయన వెంట జిల్లాపరిషత్ సూపరింటెండెంట్ శ్యామసుందరరావు, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాసరావు, ఎంపీడీవో ఎన్.రమేష్‌నాయుడు, ఈవోపీఆర్‌డీ ప్రసాద్‌పండా తదితరులు ఉన్నారు.



చెత్త సేకరణ కేంద్రాన్ని పరిశీలిస్తున్న లక్ష్మీపతి

సమాచారమ్

నేడు అన్ని పంచాయతీల్లో టీడీపీ సమావేశాలు

మెళియాపుట్టి: మండలంలోని అన్ని పంచాయతీల్లో బుధవారం గ్రామస్థాయి కమిటీ సమావేశాలు నిర్వహించాలని టీడీపీ మండల శాఖ అధ్యక్షుడు అనపాన రాజశేఖరరెడ్డి తెలిపారు. గ్రామకమిటీలు చేసిన తీర్మానాలను మండల కమిటీ ద్వారా మంత్రి, ఎమ్మెల్యేలకు పంపించనున్నట్లు చెప్పారు.

రేపు కార్పొరేషన్ రుణాలకు ఇంటర్వ్యూలు

మెళియాపుట్టి: ఈనెల 10న ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో బీసీ, ఎస్సీ, ఎస్టీ, కాపు కార్పొరేషన్ రుణాలకు దరఖాస్తులు చేసుకున్న వారికి ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో ఎన్.రమేష్‌నాయుడు తెలిపారు. ఈ ఏడాది దరఖాస్తు చేసుకున్న వారితో పాటు గత ఏడాది దరఖాస్తు చేసుకొని రుణాలురాని వారు సైతం ఇంటర్వ్యూలకు హాజరుకావచ్చని పేర్కొన్నారు. కార్యదర్శుల ద్వారా ఇప్పటికే నోటీసులు పంపించామని, ఎవరికైనా అందకపోయినా దరఖాస్తు చేసుకన్నట్లయితే దరఖాస్తు, ధ్రువపత్రాలు తీసుకురావాలని సూచించారు.

పాతపట్నంలో సినిమాలు

ఉమామహల్: నక్షత్రం

హిరమండలంలో..

వరలక్ష్మి : నక్షత్రం

కొత్తూరులో..

గౌరీశంకర : ఫిదా

ఉమాశంకర: గౌతమ్‌నంద

భారీ వాహనంతో ట్రాఫిక్‌కు అంతరాయం

రాజాంరూరల్: పట్టణంలో మంగళవారం రాత్రి ఏడు గంటల సమయంలో భారీ వాహనం ప్రవేశించడంతో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడింది.. దీంతో పట్టణ ప్రజలు ఇబ్బందులు పడ్డారు. గతంలో రాత్రి ఎనిమిది గంటల వరకు పట్టణంలోకి భారీ వాహనాల అనుమతి ఉండేది కాదు.. ఇటీవల కాలంలో వాహనదారులు సమయ పాలన పాటించకపోవడం వల్ల తరచూ ట్రాఫిక్‌కు అంతరాయం కలుగుతోందని పలువురు పట్టణ వాసులు చెబుతున్నారు.


ప్రధాన మార్గంలో నిలిచిన వాహనం

భవనాల నిర్మాణంపై నీలినీడలు

- శిలాఫలకాలకే పరిమితం
- ఆర్థిక లావాదేవీలకు ఇబ్బంది
- వెలుగు కార్యాలయ నిర్వహణకు ఇక్కట్లు
- వెనక్కు మళ్లిన లక్షలాది నిధులు
- స్త్రీనిధి భవనాల నిర్మాణం శూన్యం
- అధికారుల నిర్లక్ష్యమేనంటున్న ఎస్‌హెచ్‌జీ సభ్యులు

మండల కేంద్రాల్లో మహిళా స్వయం శక్తి సంఘాల సభ్యులు బ్యాంకు లావాదేవీలు నిర్వ హించుకునేందుకు వీలుగా కాంగ్రెస్ హయాంలో స్త్రీనిధి బ్యాంకులను ఏర్పాటు చేయాలని నిర్ణయించి నిధులను మంజూరు చేసింది.. నిధులు విడుదల చేసినా అధికారుల నిర్లక్ష్యంతో భవనాల నిర్మాణం శిలా ఫలకాలకే పరిమితమైంది.. దీంతో బ్యాంకు కార్యకలాపాలకు, మహిళల సమా వేశాలకు, వెలుగు కార్యాలయ నిర్వహణకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి.. నియోజకవర్గంలో సంతకవిటి మినహా మిగిలిన మూడు మండలాల్లో భవనాల నిర్మాణం చేపట్టలేదు.. దీనిపై 'ఆంధ్రజ్యోతి' కథనం...

రేగిడి: బ్యాంకుల మాదిరిగా మహిళా స్వయంశక్తి సంఘాలకు అందించే రుణాలు, రికవరీ, సంఘాల సమావేశాలు, వెలుగు కార్యాలయ నిర్వహణలన్నీ ఒకేచోట ఉండాలన్న ఆకాంక్షతో స్త్రీనిధి బ్యాంకులను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం భావించింది.. కాంగ్రెస్ హయాంలో 2011లో అన్ని మండల కేంద్రాల్లో భారత్ నిర్మాణ రాజీవ్‌గాంధీ సేవా కేంద్రం పేరుతో భవన సముదాయాన్ని నిర్మించాలని, దీనికి ఉపాధి హామీ ద్వారా ఒక్కో భవనం నిర్మాణానికి రూ.25 లక్షల వంతున నిధులను మంజూరు చేశారు.. వెంటనే శంకుస్థాపనలు చేసి శిలా ఫలకాలను ఆవిష్కరించారు.. అయితే ఆ తరువాత ప్రభుత్వం మారిపోవడం, అధికారుల నిర్లక్ష్యం కారణంగా నిధులు మురిగిపోయి వెనక్కు మళ్లి పోయాయి.. దీంతో భవనాల నిర్మాణం బాలారిష్టాలను దాట లేదు.. సంతకవిటిలో మాత్రం భవన నిర్మాణం పూర్తయింది.. మిగిలిన రేగిడి, వంగర, రాజాం మండలాల్లో మాత్రం నిర్మాణాలు జరగలేదు.. దీంతో స్త్రీనిధి బ్యాంకు ఏర్పాటుపై నీలినీడలు అలముకోగా ఎస్‌హెచ్‌జీలు సమావేశాలకు ఇబ్బంది ఎదురవుతోంది..


శిలాఫలకానికే పరిమితమైన స్త్రీశక్తి భవనం

ఏ మండలంలో ఎన్నెన్ని సంఘాలు..

రాజాం నియోజకవర్గంలో 120 గ్రామపంచాయతీలుండగా 4,249 మహిళా స్వయంశక్తి సంఘాల్లో 48,501 సభ్యులు ఉన్నారు. ఈ సంఘాల్లో 3,181 సంఘాలకు రూ.220 కోట్లకు పైగా స్త్రీనిధి బ్యాంకు ద్వారా రుణాలందించారు. ఈ ఏడాది లక్ష్యాలకు మించి రుణాలు అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది.. రేగిడి మండలంలో 1,239 మహిళా సంఘాల్లో 13,673 మంది సభ్యులున్నారు. 906 సంఘాలకు రూ.35 కోట్లు రుణాలిచ్చారు. సంతకవిటిలో 1,203 సంఘాల్లో 13,853 మంది సభ్యులున్నారు. స్త్రీనిధి బ్యాంకు ద్వారా 765 సంఘాలకు రూ.25 కోట్లు అందజేశారు. వంగరలో 758 సంఘాల్లో 8,944 సభ్యులున్నారు. 640 సంఘాలకు రూ.20 కోట్లురుణాలు అందజేశారు. ఇక్కడ భవనం ఉంది. రాజాంలో 1,049 సంఘాల్లో 1,231 సభ్యులుండగా 870 సంఘాలకు రూ.53 కోట్లు స్త్రీనిధి బ్యాంకు ద్వారా రుణాలిచ్చారు. అయితే మిగిలిన బ్యాంకుల్లో ఈ లావాదేవీ లు నిర్వహించుకోవాల్సి ఉండగా ఎస్‌హెచ్‌జీ మహిళలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి భవనాల నిర్మాణం చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని పలు సంఘాల ప్రతినిధులు కోరుతున్నారు.

భవనాలు నిర్మిస్తే ప్రయోజనం



మండలానికి ఒక స్త్రీశక్తి భవనం నిర్మిస్తే బ్యాంకు లావాదేవీలు సులువుగా ఉంటాయి. అన్ని సంఘాలు ఒకేచోట బ్యాంకు కార్యకలాపాలు చేసుకోవచ్చు.

అదారి జానకమ్మ, డ్వాక్రా మహిళ, సంకిలి

నిధులు మంజూరుచేయాలి



స్త్రీశక్తి భవనాల నిర్మాణం ప్రారంభించ లేదు. గతంలో మంజూరైన నిధులు వెనక్కి మళ్లిపోయాయట. అందువల్ల కొత్తగా నిధులు మంజూరు చేసి భవనాల నిర్మాణం చేపట్టాలి.

-రుంకు కల్యాణి, ఆర్.ఆమదాలవలస

నిధులు మరలిపోయాయి..



2011లో నాలుగు స్త్రీనిధి భవనాలకు రూ. 25 లక్షల చొప్పున నిధులు మంజూరయ్యాయి. సంతకవిటిలో భవనం పూర్తయింది. రేగిడిలో వివిధ కారణాలతో నిర్మాణం జరగలేదు.

-బి.గోవిందరావు, ఏపీఎం, వెలుగు

ఈ భవనం ఎందుకు నిర్మించారో..?


ప్రారంభానికి నోచుకోని భవనం

రాజాం అర్బన్: శ్రీకాకుళం రోడ్డులో రూ.3 కోట్లతో ప్రభుత్వ కళాశాల బాలుర వసతి గృహం ఏర్పాటుకు భవనాన్ని నిర్మించారు.. సుమారు మూడేళ్లవుతున్నా నేటికీ ప్రారంభించలేదు.. దీంతో ఈ భవనాన్ని ఎందుకు నిర్మించారో అర్థం కావడం లేదని పలువురు వాపోతున్నారు.. దీంతో భవనం నిరుపయోగంగా తయారైందన్న వాదనలు వినిపిస్తున్నాయి.. ఈ భవనం ప్రారంభం కాకపోవడంతో డోలపేటలో ఉన్న పాత వసతిగృహంలోనే విద్యార్థులు ఉండాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది.. కొత్త భవనం చుట్టూ ఆవరణ లోతట్టు ప్రాంతం కావడంతో వర్షపునీరు నిలిచిపోతోంది.. దీంతో భవనం పాడయ్యే పరిస్థితి ఉందని, తక్షణం అధికారులు స్పందించి ఆవరణను ఎత్తు చేయడంతో పాటు భవనాన్ని వినియోగంలోకి తీసుకురావాలని పలువురు విద్యార్థులు కోరుతున్నారు.


భవనం చుట్టూ నిలిచిన వర్షపు నీరు

ఉల్లాసంగా.. ఉత్సాహంగా!


రాజాంలో కబడ్డీ...


రేగిడిలో ఖోఖో..

రేగిడి: స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని పలు పాఠశాలల్లో విద్యార్థులకు వివిధ పోటీలను నిర్వహిస్తున్నారు. ఖోఖో, కబడ్డీ, డిస్క్‌త్రో, షార్ట్‌పుట్, 100, 200 మీటర్ల పరుగుపందెం, వాలీబాల్, కుర్చీల ఆటలు నిర్వహిస్తుండడంతో విద్యార్థినీ విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ క్రీడా ప్రతిభను బయటకు తీస్తున్నారు. విజేతలకు స్వాతంత్ర్య దినోత్సవం రోజున బహుమతులు ప్రదానం చేసేందుకు చర్యలు చేపడుతున్నారు.

క్రీడా స్ఫూర్తికి...

అంతకాపల్లి(రాజాంఅర్బన్): విద్యార్థుల్లో క్రీడా స్ఫూర్తి కలిగించేందుకు క్రీడలు దోహదం చేస్తాయని అంతకాపల్లి ప్రాథమికోన్నత పాఠశాల హెచ్‌ఎం ఎస్.విజయశ్రీ అన్నారు. స్వాతంత్రదినోత్సవం పురస్కరించుకుని మంగళవారం విద్యార్థినీ విద్యార్థులకు వివిధ పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు కె.మధుసూదనరావు, రెడ్డి ఉమామహేశ్వరరావు, బలరాంమూర్తి, బి.అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

వాలీబాల్ క్రీడాకారులకు అభినందన

మందరాడ(సంతకవిటి): మందరాడ జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలో పాల్గొని ప్రతిభను కనబరిచినందుకు ఇన్‌చార్జి హెచ్‌ఎం శివరామకృష్ణ, పీడీ రాజ్యలక్ష్మి, ఉపాధ్యాయుడు ఆదినారాయణ అభినందించారు.


వాలీబాల్...

నెల్లూరు జిల్లా ఉజ్వలిలో జరిగిన రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీల్లో పాల్గొని ప్రతిభ కనబరిచారు.


విద్యార్థులను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

టీకా వేసుకో.. పెన్ను తీసుకో..

- రోటరీక్లబ్ వినూత్న ప్రయత్నం

శ్రీకాకుళం సిటీ: ఎంఆర్ టీకాలు వేయించుకున్న పిల్లలకు పెన్ను, చాక్లెట్ బహుమతిగా ఇచ్చి వినూత్నంగా కార్యక్రమాన్ని చేపడుతున్న రోటరీ క్లబ్‌ను డీఎంహెచ్‌వో సనపల తిరుపతిరావు అభినందించారు. రోటరీ క్లబ్ అధ్యక్షుడు నటుకుల మోహన్ ఆధ్వర్యంలో నగరంలోని చంపాగల్లివీధి నగరపాలక సంస్థ పాఠశాలలో విద్యార్థులకు మంగళవారం ఎంఆర్ టీకాలు వేశారు. డీఎంహెచ్‌వోతో పాటు డీఐవో బి.జగన్నాథరావు, మెండ ప్రవీణ్ స్వయంగా పిల్లలకు టీకాలు వేశారు. కార్యక్రమంలో వైద్యఆరోగ్యశాఖ సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.


టీకాలను పరిశీలిస్తున్న వైద్యులు

డ్రమ్‌సీడర్‌తో మంచి దిగుబడి


రైతులకు సూచిస్తున్న సిబ్బంది

బొద్దాం (రాజాంరూరల్): డ్రమ్‌సీడర్ విధానంతో సాగు చేయడం ద్వారా సాగు చేయడం ద్వారా మంచి దిగుబడులు సాధించవచ్చని వ్యవసాయాధికారి ఎం.విజయలక్ష్మి తదితరులు అన్నారు. మంగళవారం 'పొలం పిలుస్తోంది' నిర్వహించారు. రసాయన ఎరువులు తగ్గించి సేంద్రియ ఎరువులు వినియోగించడం వల్ల భూసారం పెరిగి పంట దిగుబడికి ఆస్కారం కలుగుతుందన్నారు. ఎంపీఈవో హేమ, రైతులు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూ

గ్రామాల్లో గాలికుంటు వ్యాధి నివారణా టీకాలు

బి.శ్రీనివాసరావు, పశువైద్యాధికారి, పొగిరి



రాజాంఅర్బన్: పశువులకు గాలికుంటు వ్యాధి సోకకుండా ముందు జాగ్రత్తగా ఈ నెల 15 నుంచి టీకాలు వేయనున్నట్లు పొగిరి పశువైద్యాధికారి బస్వా శ్రీనివాసరావు తెలిపారు. ఆయన 'ఆంధ్రజ్యోతి'తో మాట్లాడుతూ పలు అంశాలు వివరించారు.

ప్రశ్న: పొగిరి పశువైద్య కేంద్రం పరిధిలో పశువులకు వ్యాధులు సోకకుండా తీసుకుంటున్న ముందు జాగ్రత్తలేమిటి ?

జవాబు: పశువులకు గాలికుంటు వ్యాధి సోకకుండా ఈనెల 15 నుంచి 13వ విడత గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను గ్రామాల్లోకి వెళ్లి పశువులకు వేసేందుకు చర్యలు తీసుకుంటున్నాం.

ప్ర: ఎన్ని ఎకరాల్లో పశుగ్రాసం పెంచుతున్నారు?

జ: పొగిరి పశుకేంద్ర పరిధిలో తొమ్మిది ఎకరాల్లో పశుగ్రాసం పెంచడం జరుగుతుంది. డీఆర్ఎన్‌వలస, అంతకాపల్లిల్లో ఎకరా చొప్పున, కంచరాంలో రెండెకరాలు, పొగిరిలో ఐదెకరాల్లో పశుగ్రాస క్షేత్రాలను పెంచుతున్నాం.

ప్ర: మిగతా పంచాయతీల్లో రైతులకు అవగాహన కల్పిస్తున్నారా?

జ: రైతులకు అవగాహన కల్పిస్తున్నాం. ప్రభుత్వం అందించే సహకారం, పశుగ్రాస క్షేత్రం పెంపకం వల్ల కలిగే లాభాలు వివరిస్తున్నాం.

ప్ర: పశుబీమా పథకం అమలవుతుందా?

జ: పశుబీమా పథకం గురించి ప్రభుత్వం ఎటువంటి ఆదేశాలు లేకపోవడంతో పశుబీమా ప్రీమియంను చెల్లించాలని రైతులకు సూచించలేకపోతున్నాం.

ప్ర: పశుగణన కార్యక్రమం ప్రారంభమైందా?

జ: దేశవ్యాప్తంగా పశుగణన కార్యక్రమం ప్రారంభం కావాల్సి ఉండగా వివిధ కారణాల దృష్ట్యా ప్రస్తుతం జరగడం లేదు.

గ్యాస్ సమాచారం

లక్ష్మీ గ్యాస్ ఏజెన్సీ పరిధిలో ఉన్న వినియోగదారులు ఈనెల 8 వరకు ఆన్‌లైన్‌లో బుక్ చేసుకున్న వారికి బుధవారం గ్యాస్ సరఫరా చేస్తామని నిర్వాహకుడు సాయి ప్రశాంత్‌కుమార్ తెలిపారు. ఏదైనా గ్యాస్ సమస్యలుంటే 08941- 251016, 251160, 94905 96519 నెంబర్లలో సంప్రదించాలని కోరారు.

సినిమాలు

రాజాం

అప్సర (ఎ.సి)- ఫిదా

సీతారామా (ఎ.సి)- నక్షత్రం

సీతారామా (మినీ)- గౌతమ్ నంద

రాజాం అభివృద్ధికి సహకరించండి

● రహదారి విస్తరణపై కలెక్టర్‌తో మాట్లాడిన ప్రతిభాభారతి


కలెక్టర్‌తో చర్చిస్తున్న మాజీ ఎమ్మెల్సీ ప్రతిభాభారతి

రాజాంఅర్బన్: రాజాం నియోజకవర్గ అభివృద్ధికి సహకరించాలని మాజీ ఎమ్మెల్సీ, నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి కావలి ప్రతిభాభారతి కోరారు కలెక్టర్ కె.ధనుంజయరెడ్డిని కలెక్టర్ కార్యాలయంలో మంగళవారం కలిసి రోడ్ల విస్తరణ. తదితర అంశాలపై చర్చించారు. రోడ్ల విస్తరణ త్వరితగతిన చేపట్టాలని కోరగా దీనిపై కలెక్టర్ స్పందిస్తూ.. నిధులు మంజూరుకు ఆర్థిక శాఖ మంత్రితో మాట్లాడాల్సి ఉన్నందున దీనిపై మీరే చొరవ చూపాలని ఆమెకు సూచించారు. గత కలెక్టర్ హయాంలో రోడ్డు విస్తరణ ప్రక్రియ ప్రారంభమైనప్పటికీ అనంతరం జరిగిన జాప్యం వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఈ విషయమై ప్రత్యేక దృష్టి సారించాలని ఆమె కోరారు. అదే విధంగా వంగర మండలంలో పలు సమస్యలను పరిష్కరించేందుకు కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లారు. ఆమెతో పాటు సామాజిక ఆసుపత్రి అభివృద్ధి కమిటీ ఛైర్‌పర్సన్ కావలి గ్రీష్మాప్రసాద్ తదితరులున్నారు.

నంద్యాల ఉప ఎన్నికలో టీడీపీదే విజయం

● టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యురాలు ప్రతిభాభారతి



రాజాంఅర్బన్: నంద్యాల ఉప ఎన్నికలో టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి విజయం ఖాయమని పొలిట్ బ్యూరో సభ్యురాలు, మాజీ స్పీకర్ కావలి ప్రతిభాభారతి అన్నారు. తన క్యాంపు కార్యాలయంలో మంగళవారం విలేఖరులతో మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను దృష్టిలో ఉంచుకొని అక్కడ ఓటర్లు టీడీపీ అభ్యర్థికి పట్టం కడతారన్నారు. భూమా కుటుంబ సభ్యులకు ఆ ప్రాంతంలో ఉన్న ఆదరణ కూడా విజయానికి దోహదపడుతుందన్నారు. రాష్ట్ర విభజన అనంతరం ఆర్థిక పరమైన లోటు ఉన్నా తన పరిపాలన దక్షతతో అన్ని వర్గాల అభ్యున్నతికి వివిధ పథకాలను అమలు చేస్తున్నారన్నారు. కాపు, బ్రాహ్మణ కార్పొరేషన్ల ద్వారా ఆయా వర్గాలకు, రైతులకు, డ్వాక్రా మహిళలకు రుణ మాఫీ ద్వారా ఆదుకున్నారని గుర్తుచేశారు. నిరుద్యోగ యువతకు త్వరలో భృతిని అందించేందుకు ఇప్పటికే దృష్టి సారించారని చెప్పారు.

తిమ్మయ్యపేట అభివృద్ధికి కృషి చేస్తా



వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

తిమ్మయ్యపేట(రాజాంఅర్బన్): నగరపంచాయతీ పరిధి తిమ్మయ్యపేట అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని సామాజిక ఆసుపత్రి అభివృద్ధి కమిటీ ఛైర్‌పర్సన్ కావలి గ్రీష్మాప్రసాద్ అన్నారు. ప్రభావతి జాగృతి ట్రస్టు ఆధ్వర్యంలో గ్రామంలో మంగళవారం ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా స్థానిక గిరిజనులకు జీఎంఆర్ వరలక్ష్మీ కేర్ ఆసుపత్రి వైద్యులు వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గ్రామంలో యువజన సంఘంగా ఏర్పాటై సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. అనంతరం వివిధ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు టంకాల వెంకటేశం, గురవాన నారాయణరావు, కాలనీ పెద్దలు, యువజన సంఘం ప్రతినిధులు, కేర్ ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

తెరపైకి మళ్లీ తమరాం ఇసుక రేవు

తమరాం(సంతకవిటి): రాష్ట్ర ప్రభుత్వం ఇసుక పాలసీ పెట్టిన తరువాత మండలంలో ఏకైక ఇసుక రేవుగా తమరాం గ్రామం వద్ద నాగావళి నదిలో రేవును మంజూరు చేశారు. ఐకేపీ ఆధ్వర్యంలో 16 నెలల పాటు రేవును నిర్వహించిన అధికారులు వాహన రాకపోకలవల్ల ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని స్థానికులు తిరుగుబాటు చేయడంతో అప్పట్లో రేవునుంచి ఇసుక తరలింపును నిలిపివేశారు.

ఆ తరువాత మూడు, నాలుగు పర్యాయాలు మళ్లీ రేవును మంజూరు చేసేందుకు మైనిం గ్, రెవెన్యూ, ఆర్‌డబ్ల్యూఎస్, జియాలజిస్టు అధికారులు రేవును పరిశీలించి నాలుగు పర్యాయాలు నివేదికలు పం పించారు. అయినా రేవు తెరుచుకోలేదు. మరలా సోమవారం మైన్స్ ఆర్ఐ అన్నపూర్ణ, రెవెన్యూ, ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు రేవును సందర్శించి కలెక్టర్‌కు నివేదికలు పంపించినట్లు సమాచారం. కలెక్టర్ ఆదేశాల మేరకే తమరాం వద్ద ఇసుక రేవును మళ్లీ తెరిపించేందుకు అధికారులు ప్రయత్నాలు సాగించారు.

రేవు మంజూరు చేస్తే అక్రమ రవాణాకు అడ్డుకట్టే...

తమరాం వద్ద నాగావళి నదిలో ఇసుక రేవును మంజూరు చేస్తే మండలంలో పలు రేవుల నుంచి అక్రమంగా ఇసుక తరలింపునకు అడ్డుకట్ట పడే అవకాశాలున్నాయని పలువురు అభిప్రాయపడుతున్నారు.

మండలంలోని ఇసుక ఉన్నప్పటికీ అధికారికంగా రేవులు లేకపోవడంతో కేఆర్‌పురం, తమరాం, హొంజరాం, పోడలి, చిత్తారిపురం, వాల్తేరు, కావలి, జావాం తదితర ప్రాంతాల నుంచి ఇసుక అక్రమ రవాణా యథేచ్ఛగా జరుగుతోందని, అధికారికంగా ఇసుక రేవును మంజూరు చేస్తే ఇసుక అక్రమ రవాణాకు అడ్డుకట్ట పడినట్లేనని పేర్కొంటున్నారు.

సమాచారమ్

● టెలీ కాన్ఫరెన్స్ వాయిదా

వంగర: మండలంలోని అన్ని కాంప్లెక్స్‌ల పరిధిలో 9, 10, 11 వ తేదీల్లో జరగనున్న టెలీ కాన్ఫరెన్స్ వాయిదా పడినట్లు ఎంఈవో వై.దుర్గారావు తెలిపారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు వాయిదా వేశామన్నారు. మరల ఎప్పుడు నిర్వహించేది తెలియజేస్తామని పేర్కొన్నారు.

● రేపు రాయితీ రుణాలకు ఇంటర్వ్యూలు

సంతకవిటి: బీసీ, ఎస్సీ, ఎస్టీ, కాపు కార్పొరేషన్‌ల ద్వారా నిరుద్యోగ యువతీ, యువకులకు ప్రభుత్వం రాయితీపై అందించే వివిధ రుణాలకు ఈనెల 10న ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు ఇన్‌చార్జి ఎంపీడీవో వేణుగోపాలనాయుడు తెలిపారు. మంగళవారం ఆయన విలేఖరులతో మాట్లాడుతూ.. దరఖాస్తులు చేసుకున్న నిరుద్యోగ యువత ఈనెల 10 ఉదయం 10 గంటల నుంచి 5 గంటల్లోగా ఎంపీడీవో కార్యాలయానికి చేరుకొని స్క్రీనింగ్ బృంద సభ్యులతో ధ్రువీకరణ పత్రాలు పరిశీలన చేసుకుని ఇంటర్వ్యూలకు హాజరుకావాలన్నారు.

● 11న రుణ లబ్ధిదారుల ఎంపికకు..

రాజాంరూరల్: మండల పరిషత్ కార్యాలయంలో ఈ నెల 11న ఉదయం 11 గంటలకు ఎస్సీ, ఎస్టీ, బీసీ, కాపు కార్పొరేషన్‌లకు సంబంధించి రుణ లబ్ధిదారుల ఎంపిక జరుగుతుందని ఎంపీడీవో బి.వెంకటేశ్వరరావు తెలిపారు. ఆన్‌లైన్‌లో మండల పరిషత్, నగరపంచాయతీకి సంబంధించి అన్ని కులాలకు చెందిన వారు 800 మంది వరకు దరఖాస్తులు చేసుకున్నారన్నారు. ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసిన వారు మూడు సెట్ల దరఖాస్తులు, ఆధార్, రేషన్‌కార్డు జిరాక్స్ పత్రాలతో మండల పరిషత్ కార్యాలయంలో హాజరుకావాలని కోరారు.

● ప్రమాణ స్వీకారానికి తరలిరండి

వంగర: మాజీ ఎంపీపీ పైల వెంకటరమణ రాజాం మార్కెట్ యార్డు ఛైర్మన్‌గా ఎంపికై 12న ప్రమాణ స్వీకారం చేయనున్నందున ఆ కార్యక్రమానికి పార్టీ క్యాడర్ హాజరై విజయవంతం చేయాలని టీడీపీ మండల అధ్యక్షుడు బి.త్రినాథ తెలిపారు. మంగళవారం ఎంపీడీవో కార్యాలయంలో కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ప్రమాణ స్వీకారోత్సవానికి మంత్రి కళావెంకటరావు, నియోజకవర్గ ఇన్‌చార్జి ప్రతిభాభారతి, కావలి గ్రీష్మాప్రసాద్ హాజరవుతారన్నారు.

మొక్కలు నాటి సంరక్షించండి


సమావేశంలో మాట్లాడుతున్న ఏపీఎం దదికుమార్

సంతకవిటి: ప్రధాన, లింకు రోడ్లకు ఇరువైపులా మొక్కలు నాటి వాటిని సంరక్షించాల్సిన బాధ్యత మహిళా స్వయం శక్తి సంఘాల సభ్యులపై ఉందని ఏపీఎం దదికుమార్ అన్నారు. మంగళవారం ఎంఎంఎస్ సభ్యులు, వీవోలు, సీఏఫ్‌లు, సీసీలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పూలు, పండ్ల మొక్కలు నాటి సంరక్షించి వాటి ద్వారా వచ్చే ఫలసాయాన్ని వారే పొందే అవకాశం ఉందన్నారు. మూడేళ్ల పాటు మొక్కల పెంపకం దారులకు మొక్కలు నాటేందుకు, ట్రీ గార్డులు ఏర్పాటుకు నిధులను ప్రభుత్వం మంజూరు చేస్తుందన్నారు.

171 రోజులకు చేరుకున్న రిలే దీక్షలు

వాల్తేరు(సంతకవిటి): వాల్తేరు- ఇసుకలపేట మధ్య నాగావళి నదిపై వంతెన నిర్మించాలని కోరుతూ చేస్తున్న రిలే దీక్షలు మంగళవారం నాటికి 171 రోజులకు చేరుకున్నాయి. ఈసందర్భంగా వంతెన పోరాట సాధన కమిటీ కన్వీనర్ జి.నారాయణరావుస్వామి మాట్లాడుతూ ఆగస్టు నెలాఖరు వరకు ఆందోళనలు శాంతియుతంగా నిర్వహిస్తామన్నారు. సీఎం నిర్ణయం, అధికారుల అభిప్రాయం నిమిత్తం నిరీక్షిస్తున్నామన్నారు.


రిలే దీక్షలో పాల్గొన్న గ్రామస్థులు

14న ఉట్టికొట్టే పోటీలు

పాతశ్రీకాకుళం : కృష్ణాష్టమిని పురస్కరించుకొని 14న ధర్మశాస్త్ర ఆలయంలో ఉట్టుకొట్టే కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు ఆలయ ధర్మకర్త మిమిక్రి శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలిపారు. 3 నుంచి 5 సంవత్సరాలు వయసు మధ్య ఉన్న చిన్నారులు పాల్గొనవచ్చన్నారు. 6 నుంచి 8 సంవత్సరాలు వయసు ఉన్న చిన్నారులు చల్లకంబాలు (ఉట్టుకొట్టడం) పోటీల్లో పాల్గొనడానికి అర్హులన్నారు. 12లోగా పేర్లను నమోదు చేసుకోవాలన్నారు. బాలకృష్ణుడు వేషధారణ పోటీలు ఉంటాయని చెప్పారు. ఎల్.నందికేశ్వరరావు,బీఎంఎస్ పట్నాయక్,ఆర్‌డీవీ ప్రసాద్, మూర్తి, ఏ.శ్రీనివాస్ పోటీలను పర్యవేక్షిస్తారన్నారు. 9441072761, 9441072762 నంబర్లకు సంప్రదించాలని కోరారు.



నగరంలోని పొట్టి శ్రీరాములు కూడలిలో వాహనాల రద్దీ

అవసరం కనిపించదా?

● నగరంలో కానరాని సెంటర్ డివైడర్లు

● తరచూ ప్రమాదాలు

(కలెక్టరేట్)

నగరంలో విచిత్ర పరిస్థితులు నెలకొన్నాయి. రహదారులు కొన్ని ప్రాంతాల్లో ఇరుకుగా ఉండగా... మరికొన్ని ప్రాంతాల్లో విశాలంగా ఉన్నాయి. ఇరుకుగా ఉన్న రోడ్లలో వాహన చోదకులు తీవ్ర అసౌకర్యానికి గురవుతుండగా...విశాలంగా ఉన్న ప్రాంతాల్లో ఇష్టారాజ్యంగా వేగంగా ప్రయాణిస్తున్నారు. దీంతో ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. నగరం విస్తరిస్తోంది. వాహనాల సంఖ్య పెరిగింది. నగరంలో రాకపోకలు గణనీయంగా పెరిగాయి. ఈ నేపథ్యంలో ట్రాఫిక్ సమస్య రోజురోజుకు జఠిలమవుతోంది. దీనిని అధిగమించేందుకు పోలీస్ శాఖ శ్రమిస్తున్నా ఫలితం కనిపించడం లేదు. పలు రహదారులపై సెంటర్ డివైడర్ల నిర్మాణం చేయాల్సి ఉంది. అయితే నగరపాలక సంస్థ అధికారులు కొన్నిచోట్ల మాత్రమే డివైడర్లు నిర్మాణం చేశారు. అదీ కూడా ఇరుకుగా ఉండే రహదారులపై డివైడర్లు నిర్మించి...అవసరమున్న విశాలమైన రోడ్లపై విస్మరించారు. ఇరుకుగా ఉండే ఏడురోడ్ల కూడలి నుంచి డేఅండ్‌నైట్ జంక్షన్ వరకూ డివైడర్లు నిర్మించి మధ్యలో మొక్కలు నాటారు. డేఅండ్‌నైట్ జంక్షన్ నుంచి రామలక్ష్మణ కూడలి వరకూ...ఆర్టీసీ కాంప్లెక్స్ నుంచి బలగ వరకూ...జీటీ రోడ్డు నుంచి సూర్యమహల్ మీదుగా రామలక్ష్మణ్ కూడలి వరకూ సెంటర్ డివైడర్ల నిర్మాణం నోచుకోలేదు. కొత్తబ్రిడ్జి రోడ్డు, కళింగ్ రోడ్డులో తాత్కాలిక డివైడర్లు నిర్మించి అధికారులు చేతులు దులుపుకున్నారు.

● తాత్కాలిక డివైడర్లతో మమ

నగరపాలక సంస్థ అవసరమున్నచోట సెంటర్ డివైడర్ల నిర్మించకుండా అవసరం లేనిచోట ఏర్పాటు చేయడంతో ట్రాఫిక్ సమస్య తలెత్తుతోంది. వాహన చోదకులు నిబంధనలు పాటించకుండా ఇష్టారాజ్యంగా ప్రయాణిస్తుండడంతో ప్రమాదాలు జరుగుతున్నాయి. ట్రాఫిక్ సమస్య తీవ్రంగా ఉన్న ప్రాంతాల్లో పోలీసులు తాత్కాలిక డివైడర్ల రూపంలో పలుచోట్ల హోర్డింగ్‌లు ఏర్పాటుచేసి.. ట్రాఫిక్ మల్లించే విధంగా చర్యలు తీసుకున్నారు.



ట్రాఫిక్ మల్లింపునకు తాత్కాలిక ఏర్పాట్లు

● జీటీ రోడ్డులో సెంట్రల్ పార్కింగ్ అమలవుతున్నా...

నగరంలోని రద్దీగా ఉండే జీటీ రోడ్డులో సెంట్రల్ పార్కింగ్ విధానాన్ని ప్రవేశపెట్టారు. దీనిపై నగరవాసుల నుంచి మిశ్రమ స్పందన లభిస్తోంది. గతంలో ఒకసారి సెంట్రల్ పార్కింగ్‌ను పోలీస్‌శాఖ అమలు చేసింది. అయితే పలు కారణాల వల్ల విఫలమయ్యింది. దీంతో దాన్ని రద్దు చేశారు. ప్రస్తుతం జీటీరోడ్డులో ఎక్కడపడితే అక్కడ వాహనాలను నిలిపివేయడంతో దీని పరిష్కారానికి ఎస్పీ త్రివిక్రమవర్మ సెంట్రల్ పార్కింగ్ అమలుచేయాలని ట్రాఫిక్ విభాగాన్ని ఆదేశించారు.కేవలం ద్విచక్రవాహనాలే కాకుండా ఆటోలు, కార్లు పార్క్ చేయడంతో విశాలమైన జీటీరోడ్డు ఇరుకుగా మారిపోయింది. దీంతో ఏడురోడ్ల జంక్షన్ నుంచి సూర్యమహల్ జంక్షన్ వరకు వివిధ పనులపై వెళ్లేవారు సెంట్రల్ పార్కింగ్ కారణంగా ఇబ్బందులు పడుతున్నారు. ఆరంభంలో ఎదురైన సమస్యలను గుర్తించి వాటిని పరిష్కరించి సెంట్రల్ పార్కింగ్ విధానం విజయవంతంగా అమలు చేయాల్సి ఉంది.







బలగ రోడ్డులో డివైడర్ల కోసం మార్కింగ్ చేసిన దృశ్యం

సైకిల్‌షాపు వర్కర్స్‌ను ఆదుకోవాలి

కలెక్టరేట్ : సైకిల్ షాపు వర్కర్లను ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకోవాలని సైకిల్ షాపు వర్కర్స్ జిల్లా కార్యదర్శి సీహెచ్ గోవిందరావు కోరారు. సైకిళ్లను బాగుచేసుకోని జీవనం సాగిస్తున్న వారు పని గిట్టుబాటు కాక దయనీయంగా గడుపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాయితీపై రుణాలందించడంతో పాటు ఇళ్లస్థలాలు కేటాయించాలని కోరారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను వర్తింపజేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం ప్రత్యేకంగా దృష్టిసారించి సమస్యలు పరిష్కరించాలని కోరారు.

శ్రీకాకుళం రైతుబజార్ ధరలు

కూరగాయలు	ధర(కిలో) రూ...
టమోటా	రూ. 46
వంకాయలు	రూ. 33
బెండకాయలు	రూ. 32
పచ్చిమిర్చి	రూ. 55-62
బీరకాయలు	రూ. 26
కాలీఫ్లవర్	రూ. 35
క్యాబేజీ	రూ. 16
క్యారెట్	రూ. 26
దొండకాయలు	రూ. 30
పచ్చిబఠాని	రూ. 32
ఉల్లి	రూ. 20
బీన్స్	రూ. 45
గోరుచిక్కుడు	రూ. 34
బంగాళదుంప	రూ. 12
అరటికాయ(జత)	రూ. 18
చామదుంప	రావడం లేదు
ఎర్రదుంపలు	రూ. 25
నూల్‌కోల్ దుంప	రూ.20
బీట్‌రూట్	రూ. 29
కీర	రూ. 25
ఫ్రెంచ్‌బీన్స్	రూ. 40
కాకరకాయలు	రూ. 28
అల్లం	రూ. 50
గోల్కొండచిక్కుల్లు	రూ. 34-42
స్వీట్‌పొటాటో	రూ. 16
వెల్లులి	రూ. 55
క్యాప్సికం	రూ. 50

హరహరేశ్వరుడికి పుష్పాభిషేకం

1001 గులాబీలతో స్వామివారికి అలంకరణ



వంశధార నదీ తీరంలో గుజరాతీపేట హరహరేశ్వర ఆలయంలో మంగళవారం 1001 సహస్ర నామార్చన పూజలు ఘనంగా నిర్వహించారు. 1001 గులాబీలతో స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించారు. ఈ సందర్భంగా ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించారు. నగరం నలుమూలల నుంచి భక్తులు హాజరయ్యారు. పవన్‌కల్యాణ్‌శర్మ భక్తుల గోత్ర నామాలతో పూజలు జరిపారు.

-పాత శ్రీకాకుళం

ఉన్నత పాఠశాలల్లో ఉపాధి నిధులతో క్రీడా కోర్టులు

పొందూరు: ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో ఉపాధి నిధులతో క్రీడా కోర్టుల నిర్మాణం చేపడు తున్నట్లు ఎన్‌ఆర్‌ఈజీఎస్ ఏపీవో శోభాదేవి తెలిపా రు. ఈమేరకు ప్రభుత్వం నుంచి ఆదేశాలు వచ్చా యన్నారు. దీనిలో భాగంగా కింతలి, కనిమెట్ట గ్రామంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో క్రీడా కోర్టు నిర్మాణానికి అవసరమైన కొలతలను మంగళవారం సేకరించారు. పాఠశాలల్లో కబడ్డీ, వాలీబాల్, కోకో వంటి కోర్టుల నిర్మాణానికి రూ.4లక్షలు కేటాయి స్తామని తెలిపారు. కార్యక్రమంలో కింతలి సర్పంచ్ గణపతి, ఉపాధి సిబ్బంది ఉన్నారు.



కోర్టుకు కొలతలు తీస్తున్న అధికారులు

నగరపాలక సంస్థ అధికారుల ఫోన్ నంబర్లు

పీఏ శోభ ఐఏఎస్ - కమిషనర్ - 9849905787
నూకేశ్వరరావు - సహాయ కమిషనర్ -9849908099
డి.భాస్కరరావు- ప్రజారోగ్య అధికారి -9849906972
జి.వేంకటేశ్వరరావు - ఇంజనీర్ -9000902338
దేవకుమార్ - సహాయ సిటీ ప్లానర్ - 9949996081
కిశోర్‌కుమార్- ప్రణాళిక అధికారి - 8897626999
జగన్మోహనరావు-మెప్మా అధికారి - 9701385743
అప్పలస్వామి - పట్టణ సర్వేయర్ -9849906967
డి.గణేష్- శానిటరీ ఇన్‌స్పెక్టర్ - 8919228847
ప్రకాష్- శానిటరీ ఇన్‌స్పెక్టర్ - 9849908966

పోస్టల్ ఫ్రాంచైజ్ అవుట్‌లెట్‌కు దరఖాస్తుల ఆహ్వానం

కలెక్టరేట్ : పలాస-కాశీబుగ్గలో తపాలా శాఖ ద్వారా సేవలందించేందుకు ఫ్రాంచైజ్ అవుట్‌లెట్ ఏర్పాటుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్టు పోస్టల్ జిల్లా సూపరింటిండెంట్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజల సౌకర్యార్థం స్టాంపులు, కవర్లు అమ్మడానికి... రిజిస్ట్రేషన్ లెటర్లు, మనీఆర్డర్లు, స్పీడ్‌పోస్ట్ తదితర సేవలందించాల్సి ఉంటుందన్నారు. 18 సంవత్సరాలు నిండిన పదోతరగతి ఉత్తీర్ణత సాధించే వారు అర్హులని చెప్పారు. కంప్యూటర్ పరిజ్ఞానం ఉన్నవారికి ప్రాధాన్యమిస్తామన్నారు. ఎంపికైన అభ్యర్థులు సెక్యూరిటీ డిపాజిట్ కింద రూ.5 వేలు కట్టాల్సి ఉంటుందన్నారు. ఆసక్తి ఉన్న అభ్యర్థులు అభ్యర్థులు ఈనెల 15లోగా కార్యాలయానికి సంప్రదించాలని సూచించారు.

హెల్త్‌కార్డుల నిరాకరణపై కలెక్టర్‌కు ఫిర్యాదు

● తీవ్ర ఇబ్బంది పడుతున్నామని ఎన్జీవోల వినతి

కలెక్టరేట్: నగరంలో ఎన్టీఆర్ వైద్యసేవ పథకం కింద గుర్తింపు పొందిన ఆసుపత్రుల్లో హెల్త్‌కార్డులను నిరాకరిస్తున్నారని ఎన్జీవో సంఘం నాయకులు మంగళవారం కలెక్టర్ ధనుంజయరెడ్డికి ఫిర్యాదు చేశారు. రీయింబర్స్‌మెంట్ పథకం ప్రకారం వైద్యచికిత్స అందించాల్సి ఉండగా..అందుకు కార్పొరేట్ ఆసుపత్రులు నిరాకరిస్తున్నాయని కలెక్టర్ దృష్టికి తీసుకొచ్చారు. దీనిపై కలెక్టర్ స్పందిస్తూ త్వరలో కార్పొరేట్ యాజమాన్యాలు, ఎన్జీవోలతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయనున్నట్టు తెలిపారు. మెడికల్ రీయింబర్స్‌మెంట్‌కు సంబంధించి ప్రభుత్వ ఉద్యోగులు ముందుగా వైద్యానికి సంబంధించిన ఖర్చులు చేయాల్సి ఉంటుందని... అనంతరం మూడో వంతు ఖర్చులు అందించడం జరుగుతుందని తెలిపారు. పంచాయతీ కార్యదర్శులపై పనిభారం తగ్గించాలని కోరారు. కలెక్టర్‌ను కలిసిన వారిలో రాష్ట్ర ఎన్జీవో సంఘం సహాధ్యక్షులు చౌదరి పురుషోత్తమనాయుడు, జిల్లా సంఘం అధ్యక్షులు హనుమంతు సాయిరాం, కార్యదర్శి చల్లా శ్రీనివాసరావు, సహాధ్యక్షులు బమ్మిడి హరిక్రిష్ణ, కోశాధికారి కె. శ్రీనివాసరావు, పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు ఎల్. జగన్మోహనరావు, ఆర్.వేణుగోపాల్, రాధాక్రిష్ణ, రవీంద్ర, వైఎస్ కిరణ్ కుమార్ తదితరులు ఉన్నారు.



కలెక్టర్‌కు సమస్యలు వివరిస్తున్న ఎన్జీవో నేతలు

జీఎన్‌ఎంలో ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానం

కలెక్టరేట్ : జీఎన్ఎం మూడున్నర సంవత్సరాల కోర్సులు ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్న ట్లు డీఎంహెచ్‌వో ఎస్.తిరుపతిరావు ఒక ప్రకటనలో తెలిపారు. అడ్మిషన్లు పొందే అభ్యర్థులు ఈ ఏడాది డిసెంబర్ 31 నాటికి 17 సంవత్సరాలు నిండి, ఇంటర్ ఉత్తీర్ణులై ఉండాలని పేర్కొన్నారు .సెప్టెంబర్ ఒకటో తేదీలోగా రిజిస్టేషన్ ఫీజు చెల్లించాలని, ఈనెల మూడో తేదీ నుంచి సెప్టెంబర్ ఒకటో తేదీలోగా ఆన్‌లైన్ చేసుకోవాలని పేర్కొన్నారు. ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకుని డౌన్‌లోడ్ కాపీని సెప్టెంబర్ రెండో తేదీ సాయంత్రం ఐదుగంటల్లోగా జిల్లా వైద్య శాఖా కార్యాలయానికి అందజేయాలని, మరిన్ని వివరాలకు హెచ్‌టీటీపీ://డీఎంఈ.ఏపీ.ఎన్ఐసీ.ఇన్ పరిశీలించాలని కోరారు.

నేడు ఆదిత్యుని హుండీ లెక్కింపు

అరసవల్లి: అరసవల్లి సూర్యనారాయణస్వామి దేవస్థానంలో బుధవారం హుండీలను లెక్కించనున్నట్టు సహాయ కమిషనర్, ఇన్‌చార్జి ఈవో శ్యామలాదేవి తెలిపారు.బుధవారం ఉదయం 9గంటలకు ఆలయంలోని అనివెట్టి మండపంలో హుండీల లెక్కింపు ప్రారంభమవుతుందన్నారు. స్దానిక పెద్దలు, పోలీసు సిబ్బంది సమక్షంలో కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు చెప్పారు.




స్వామివారి తీర్థప్రసాదాలను అందిస్తున్న దృశ్యం

రాఘవేంద్రస్వామి ఆరాధనోత్సవాలు ప్రారంభం

బలగ(పాతశ్రీకాకుళం) : శ్రావణమాస శుద్ధ విదియ సందర్భంగా బలగలో ఉన్న గురురాఘవేంద్ర స్వామి ఆలయంలో 346వ ఆరాధన మహోత్సవాలు ప్రారంభమయ్యాయి. ఉదయం 6గంటలకు సుప్రభాతసేవతో ప్రారంభమైన పూజా కార్యక్రమాల్లో భాగంగా పంచామృతాభిషేకం, వస్త్రాధరణ పూజలు, పూలంకరణ, మహాహారతి, సాయంత్రం భజన కార్యక్రమాలు, పూర్వారాధన కార్యక్రమాలు నిర్వహించారు. మధ్యాహ్నం మహా అన్నప్రసాదవితరణ కార్యక్రమం నిర్వహించారు. ఆలయ వ్యవస్థాపకులు బరాటం కామేశ్వరరావు భక్తులకు ఎటుంటి ఇబ్బందులు కలుగకుండా ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో ఏవీటీ అప్పారావు, షాలిని, నర్శింగరావు తదితరులు పాల్గొన్నారు.

ఏకీకృత సర్వీస్ రూల్స్‌ను అమలుచేయండి

ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం నేత సామల



కలెక్టరేట్: ఉపాధ్యాయ ఏకీకృత సర్వీసు రూల్స్ ప్రభుత్వం తక్షణమే అమలు చేయాలని రాష్ట్ర ఏస్సీ, ఏస్టీ ఉపాధ్యాయ సంఘ అధ్యక్షులు సామల సింహాచలం డిమాండ్ చేశారు. ఉపాధ్యాయ దినోత్సవం నాటికి అమలు చేసి పదోన్నతులు కల్పించాలని కోరారు. రెండు దశాబ్దాలుగా పెండింగులో ఉన్న ఏకీకృత సర్వీసు రూల్స్ సమస్య జూన్ 22 నాటికి రాష్ట్రపతి ఉత్తర్వులు జారీతో పరిష్కరమైందని గుర్తుచేశారు. ఉత్తర్వు లకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం జూలై 4న జీవో 81,82 విడుదల చేసిందన్నారు. ఇది జరిగిన నెలరోజులు కావస్తున్నా ప్రభుత్వం పదోన్నతలు కల్పించేందుకు అవసరమైన విధి విధానాల, మార్గదర్శ కాలు ఇంతవరకు రూపొందించకపోవటంపై ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.

అభివృద్ధి, సంక్షేమమే గుండ కుటుంబ ధ్యేయం

శ్రీకాకుళం సిటీ: అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా గుండ కుటుంబం ముందుకెళ్తుందని టీడీపీ నాయకులు పేర్కొన్నారు. మాజీమంత్రి గుండ అప్పలసూర్యనారాయణ, ఎమ్మెల్యే గుండ లక్ష్మీదేవి 41వ వివాహ వార్షికోత్సవం వేడకలు నగర టీడీపీ అధ్వర్యంలో వివిధచోట్ల నిర్వహించారు. నగరంలోని ఎచ్చెర్ల వీధిలోని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు మిఠాయిలు, పెన్నులు అందజేశారు. ఈ సందర్భంగా నగర పార్టీ అధ్యక్షుడు మాదారపు వెంకటేష్ మాట్లాడుతూ రాజకీయాలకతీతంగా శ్రీకాకుళం నియోజకవర్గాన్ని అభివృద్ధి లో నడిపించిన ఘనత గుండ కుటుంబానికే చెందిందన్నారు. పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఎప్పుడు అండగా ఉంటుందన్నారు.

టీకా వేసుకో.. పెన్ను తీసుకో..

● రోటరీక్లబ్ వినూత్న ప్రయత్నం

శ్రీకాకుళం సిటీ: ఎంఆర్ టీకాలు వేయించుకున్న పిల్లలకు పెన్ను, చాక్లెట్ బహుమతిగా ఇచ్చి వినూత్నంగా కార్యక్రమాన్ని చేపడుతున్న రోటరీ క్లబ్‌ను డీఎంహెచ్‌వో సనపల తిరుపతిరావు అభినందించారు. రోటరీ క్లబ్ అధ్యక్షుడు నటుకుల మోహన్ ఆధ్వర్యంలో నగరంలోని చంపాగల్లవీధిలో ఉన్న నగరపాలక సంస్థ పాఠశాలలో విద్యార్థులకు మంగళవారం ఎంఆర్ టీకాలు వేశారు. డీఎంహెచ్‌వోతో పాటు డీఐవో బి.జగన్నాథరావు, మెండ ప్రవీణ్ స్వయంగా పిల్లలకు టీకాలు వేశారు. డీఎంహెచ్‌వో మాట్లాడుతూ ఎంఆర్ వ్యాక్సిన్ టీకాలు చిన్నారుల ఆరోగ్యానికి రక్ష అన్నారు. స్వచ్ఛంద సంస్థలు ఎంఆర్ టీకాలు శతశాతం వేసేందుకు తమకు సహకరిస్తున్నాయన్నారు. కార్యక్రమంలో వైద్యఆరోగ్యశాఖ సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



చిన్నారికి పెన్ను అందిస్తున్న దృశ్యం

పేద విద్యార్థికి ఈవో శ్యామలాదేవి సాయం

అరసవల్లి: పేద విద్యార్థి చదవు నిమిత్తం అవసరమైన వస్తువులు అందించి ఉదారతను చాటుకున్నారు దేవాదాయ శాఖ సహాయ కమిషనర్ శ్యామలాదేవి. నగరంలోని నిరుపేద కుటుంబానికి చెందిన కోదండరామ్ దాస్ డిప్లమో చదువుతున్నాడు. నిరుపేద కుటుంబం కావడంతో ఆయన చదువుకు ఇబ్బందులు ఎదురయ్యాయి. విషయం తెలుసుకున్న శ్యామలాదేవి చలించిపోయారు. సాయమందించారు. మంచి లక్ష్యాన్ని అలవరచుకొని చదువుకోవాలని సూచించారు. కార్యక్రమంలో దేవాదాయశాఖ ఏసీ కార్యాలయ సూపరింటిండెంట్ ప్రసాద్, ఈవో సన్యాసిరావు తదితరులు ఉన్నారు.



పుస్తకాలు అందజేస్తున్న శ్యామలాదేవి

నగరంలో విజయవంతంగా ఎంఆర్ వ్యాక్సినేషన్

శ్రీకాకుళం సిటీ: నగరంలో మీజిల్స్, రుబెల్లా వ్యాక్సినేషన్ కార్యక్రమం విజయవంతంగా జరుగుతోందని నగర టీడీపీ అధ్యక్షుడు మాదారపు వెంకటేష్ పేర్కొన్నారు. మంగళవారం కార్పొరేషన్ పరిధిలోని 40, 41 డివిజన్ల పరిధిలోని వివిధ పాఠశాలల్లో ఎంఆర్ వ్యాక్సిన్ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వెంకటేష్ మాట్లాడుతూ ఆర్హత ఉన్న ప్రతిఒక్కరికీ వ్యాక్సిన్ వేసేలా తెలుగుదేశం కార్యకర్తలు కృషిచేయాలని కోరారు. ఆయనతోపాటు డివిజన్ ఇన్‌చార్జ్‌లు బి.కిరణ్, మైలపల్లి రాజు, వారాది సూర్యనారాయణ, పి.భాగీచంద్ర, పాఠశాల హెచ్ఎం శాంతిప్రియ, వైద్యఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.



వ్యాక్సిన్ వేయిస్తున్న టీడీపీ నేతలు

రిమ్స్ ఆస్పత్రి సమాచారం

రూమ్ నంబర్	అందే సేవలు
1 1ఏ 1బీ	ఓపీ , అత్యవసర వైద్యం, ప్రాథమిక తనిఖీ
2	ఫిజియోథెరపీ
3	ఎముకల విభాగం
4	శస్త్రచికిత్స విభాగం
5	కట్లు కట్టు విభాగం
6	ఇంజక్షన్లు ఇచ్చే విభాగం
7	ప్రసూతి, స్త్రీ వైద్యం
8	కుటుంబ సంక్షేమ విభాగం
9	అల్ట్రా సౌండ్ విభాగం
10	ఎక్స్‌రే విభాగం
11	నేత్ర విభాగం
12	మందులు ఇచ్చే విభాగం
13	జనరల్ మెడిసిన్
14 14ఏ	టీబీ, కెళ్ల పరీక్ష విభాగం
15 15బీ 15ఏ	పిల్లల విభాగం, పౌష్టికాహార పునరావస కేంద్రం
16	చర్మ వ్యాధుల విభాగం
17	మానసిక వైద్య విభాగం
18	రక్త పరీక్షలు (ల్యాబ్)
19	రక్తనిధి (బ్లడ్ బ్యాంక్)
20	చెవి, ముక్కు, గొంతు..
21	దంత వైద్య విభాగం
22 23	హెచ్ఐవీ,వీసీటీసీ,పీపీటీసీటీ
24	ఆరోగ్యసేవలు
25	డయాలసిస్
26	సిటీస్కాన్, అత్యవసర చికిత్స
27	ట్రామాకేర్

సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు

క్యాజువాలిటీ---08942-279161

రిమ్స్ డైరెక్టర్---9701501067

సూపరింటిండెంట్--9701501070

మెడికల్ ఆఫీసర్--9440550558

ఇంజినీరింగ్ తుది విడత సీట్ల కేటాయింపు

ఎచ్చెర్ల:ఎంసెట్ ఇంజనీరింగ్ తుది విడత సీట్ల కేటాయింపు వివరాలను కన్వీనర్ మంగళవారం ప్రకటించారు. జిల్లాలోని ఉన్న ఇంజనీరింగ్ కళాశాలల్లో కన్వీనర్ కోటాలో 1953 సీట్లు ఉండగా.. 1496 సీట్లు కేటాయించారు. 76.60 శాతం సీట్లు భర్తీ అయ్యాయి. జీఎంఆర్ ఐటీకి సంబంధించి 609 సీట్లు ఉండగా... 590 భర్తీ అయ్యాయి. ఆదిత్య (ఐతం)లో 588 సీట్లకుగాను 519, వెంకటేశ్వరలో 252 సీట్లకుగాను 186, శివానీలో 315కుగాను 136, శారద ఇంజనీరింగ్ కాలేజీలో 189 సీట్లకు 65 భర్తీ అయ్యాయి.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు

మెళియాపుట్టి:మండల కేంద్రలో మంగళవారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో పెద్దమడి కాలనీకి చెందిన సవర డానియల్‌కు బలమైన గాయాలయ్యాయి. డానియల్ తూముకొండ నుంచి టిఫిన్ కోసం టీకేఆర్‌పురం వస్తుండగా గొడియా కొత్తూరు గ్రామానికి చెందిన సవర చిరంజీవులు ద్విచక్రవాహనంపై వస్తూ ఢీకొట్టాడు. వెంటనే డానియల్‌ను చికిత్స కోసం టెక్కలి ఏరియా ఆసుపత్రికి తీసుకువచ్చారు. పరిస్థితి విషమించడంతో విశాఖపట్నం తరలించారు. హెచ్‌సీ నర్శింగరావు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

'గిరిజన గ్రామాలను ఐదో షెడ్యూలో చేర్చాలి'

పాతపట్నం:జిల్లాలోని గిరిజన గ్రామాలన్నీ ఐదో షెడ్యూలులో చేర్చాలని అఖిల భారత రైతు కూలీ సంఘం డిమాండ్ చేసింది.మంగళవారం సీఐటీయూ కార్యాలయంలో జరిగిన సంఘ మండల శాఖ సమావేశంలో జిల్లా కార్యదర్శి వంకల మాధవరావు మాట్లాడారు. గిరిజనేతరుల ఆక్రమణల్లో ఉన్న నకిలీ భూముల పట్టాలను వెంటనే రద్దుచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బైరి కూర్మారావు తదితరులు పాల్గొన్నారు.

171 రోజులకు చేరుకున్న రిలే దీక్షలు

వాల్తేరు(సంతకవిటి): వాల్తేరు-ఇసుక లపేట మధ్య నాగావళి నదిపై వంతెన నిర్మించాలని కోరుతూ చేస్తున్న రిలే దీక్షలు మంగళవారం నాటికి 171 రోజులకు చేరుకున్నాయి. ఈసందర్భంగా వంతెనపోరాట సాధన కమిటీ కన్వీనర్ జి.నారాయరావుస్వామి మాట్లాడుతూ ఆగస్టు నెలాఖరు వరకు ఆందోళనలు శాంతియుతంగా నిర్వహిస్తామన్నారు. సీఎం నిర్ణయం, అధికారుల అభిప్రాయం నిమిత్తం నిరీక్షిస్తున్నామన్నారు. ప్రభుత్వం మొండిగా వ్యవహరిస్తే ఆందోళనను ఉధృతం చేస్తామన్నారు. ప్రజలు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని త్వరగా స్పందించాలని కోరారు.

పిల్లల ఆరోగ్యంపై శ్రద్ధ వహించరా?

● కేజీబీవీ ప్రత్యేకాధికారిని నిలదీసిన తల్లిదండ్రులు


ప్రత్యేకాధికారిని నిలదీస్తున్న దృశ్యం

ఎల్.ఎన్.పేట: విద్యార్థినులకు నాణ్యమైన భోజనం పెట్టకపోవడంతో వారు తరచూ అనారోగ్యం పాలవుతున్నారని, అయినా పట్టించుకోకపోతే ఎలాగని పలువురు తల్లిదండ్రులు ప్రశ్నించారు. మంగళవారం వంజరాపు వెంకటరమణ, కె.రమణ స్థానిక కేజీబీవీకి వచ్చి ఈ విషయమై ప్రత్యేకాధికారి ఎస్.లలితకుమారిని నిలదీశారు. పాఠశాలలో పారిశుధ్యం బాగోలేకపోవడంతో విద్యార్థినులు పలు వ్యాధులకు గురవుతున్నారని చెప్పారు. పిల్లల ఆరోగ్యం, చదువు పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ఎలాగని ప్రశ్నించారు. ప్రభుత్వం బాలికల చదువుపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తుంటే అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆరోపించారు. పాఠశాల అభివృద్ధిపై శ్రద్ధ వహించకపోవడంపై ఆవేదన వ్యక్తం చేశారు. ఇదే పరిస్థితి కొనసాగితే ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామని చెప్పారు. దీనిపై ప్రత్యేకాధికారి స్పందిస్తూ బాలికల విద్యాభివృద్ధికి కృషి చేస్తున్నట్లు చెప్పారు. వీరి వెంట ఎం.సూర్యనారాయణ, జనార్దనరావు తదితరులు ఉన్నారు.

'రూ.40.96 కోట్లతో రహదారుల విస్తరణ'

ఎమ్మెల్యే కలమట వెంకటరమణమూర్తి


విలేఖర్ల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

మెళియాపుట్టి: పాతపట్నం నియోజకవర్గంలో గ్రామీణ రహదారులకు రూ.40.96 కోట్లు మంజూరైనట్లు ఎమ్మెల్యే కలమట వెంకటరమణమూర్తి తెలిపారు. మంగళవారం ఆయన స్థానిక విలేఖరులతో మాట్లాడారు. నా యుడుపోలూరు-పువలసార, కరజాడ-టకోయి, కేపీరోడ్డు-పదానపురం, పీపీఎంరోడ్డు-మాకనాపల్లి, ఎన్ఎంరోడ్డు-సవరకుడ్డబ, నేలబొంతు-పెంగువాడ, జాడుపల్లి-బాణాపురం, గొప్పిలి-కొలిగాం, టీకేరోడ్డు-సవరజగ్రిభద్ర రోడ్లకు నిధులు మంజూరయ్యాయని చెప్పారు. అలాగే పాతపట్నం మండలానికి పది, హిరమండలానికి మూడు, ఎల్.ఎన్.పేటకు నాలుగు, కొత్తూరుకు ఆరు రోడ్లు మంజూరైనట్లు తెలిపారు.ఈ నిధులు గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి లోకేష్ మంజూరు చేసినట్లు పేర్కొన్నారు. ముఖ్యంగా పంచాయతీ కేంద్రాల నుంచి హ్యాబిటేషన్ గ్రామాలకు నిధులు మంజూరైనట్లు తెలిపారు. దీంతో పాతపట్నం నియోజకవర్గంలో చాలా రహదారులకు మోక్షం కలుగుతుందన్నారు. ఆయన వెంట టీడీపీ నేతలు మాతల గాంధీ, చిట్టి, అనపాన రాజశేఖరరెడ్డి, భాస్కర్‌గౌడో, సంతోష్ మల్లికో ఉన్నారు.

రాజాం అభివృద్ధికి సహకరించండి

రాజాంఅర్బన్: రాజాం నియోజకవర్గ అభివృద్ధికి సహకరించాలని మాజీ ఎమ్మెల్సీ, నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి కావలి ప్రతిభాభారతి కోరారు కలెక్టర్ కె.ధనుంజయరెడ్డిని కలెక్టర్ కార్యాలయంలో మంగళవారం కలిసి రోడ్ల విస్తరణ. తదితర అంశాలపై చర్చించారు. రోడ్ల విస్తరణ త్వరితగతిన చేపట్టాలని కోరగా దీనిపై కలెక్టర్ స్పందిస్తూ.. నిధులు మంజూరుకు ఆర్థిక శాఖ మంత్రి తో మాట్లాడాల్సి ఉన్నందున దీనిపై మీరే చొరవ చూపాలని ఆమెకు సూచించారు. గత కలెక్టర్ హయాంలో రోడ్డు విస్తరణ ప్రక్రియ ప్రారంభమైనప్పటికీ అనంతరం జరిగిన జాప్యం వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఈ విషయమై ప్రత్యేక దృష్టి సారించాలని ఆమె కోరారు. అదే విధంగా వంగర మండలంలో పలు సమస్యలను పరిష్కరించేందుకు కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లారు. ఆమెతో పాటు సామాజిక ఆసుపత్రి అభివృద్ధి కమిటీ ఛైర్‌పర్సన్ కావలి గ్రీష్మాప్రసాద్ తదితరులున్నారు.

గిరిజనోత్సవాల నిర్వహణకు సన్నాహాలు

ఏర్పాట్లను పరిశీలించిన ఐటీడీఏ పీవో

పాతపట్నం: ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం నిర్వహించనున్న గిరిజనోత్సవ వేడుకలకు ఐటీడీఏ పీవో ఎల్.శివశంకర్ సారథ్యంలో ఏర్పాట్లు చేశారు. స్థానిక ఏఎంసీ మార్డులో చేసిన ఏర్పాట్లను పీవో పరిశీలించారు. అలాగే కళా ప్రదర్శనల బాధ్య తను శాఖల వారీగా అధికారులకు అప్పగించారు. ఈ పరిశీలనలో ఎం పీడీవో బి.చిన్నమ్ముడు, మండల వ్యవయాధికారి ఎల్.వి.మధు, తహ సీల్దార్ జె.చలమయ్య, శివాజీ పాణిగ్రాహి తదితరులు పాల్గొన్నారు.


సూచనలిస్తున్న పీవో శివశంకర్

గార మండల అధికారుల ఫోన్ నంబర్లు

ఎ.సింహాచలం	తహసీల్దారు	8499886055
పక్కి కాంతారావు	ఎంపీడీవో	8790007906
బి.గణేష్	సబ్ ఇన్‌స్పెక్టర్	9440795821
పైల నవీన్	వ్యవసాయాధికారి	8886612700
రామ్మోహనరావు	ఈవోపీఆర్డీ	8978914770
జి.శ్రీధర్	వెలుగు ఏపీఎం	8008803885
సీహెచ్ నారాయణరావు	ఏపీవో	8790007882
ఎం.భాస్కరరావు	ఎంఈవో	9502599890
ఫణీంద్రకుమార్	ట్రాన్స్‌కో ఏఈ	9440812431
శంకరరావు	హౌసింగ్ ఏఈ	7093930244
పి.గోవిందరావు	మండల ఇంజనీర్	9441478870
సీహెచ్ గోవిందరావు	ఆర్అండ్‌బీ ఏఈ	9440416921
కె.నారాయణమూర్తి	పశు వైద్యాధికారి	9985109363
డాక్టర్ పి.జగదీష్	ఆయుష్ వైద్యులు	9493764553

ఏపీఎస్ ఆర్టీసీ సర్వీసు వేళలు



శ్రీకాకుళం ఆర్టీసీ కాంప్లెక్స్ నుంచి తెలుగు రాష్ట్రాల్లోని ప్రధాన నగరాలకు వెళ్లే ఆర్టీసీ సర్వీసుల వివవరాలు సమగ్రంగా మీకోసం

శ్రీకాకుళం నుంచి విజయవాడ వైపు...

బస్సు నంబర్	సమయం	బస్సు	ఊరు
2971	ఉ.5.00	సూపర్‌లగ్జరీ	విజయవాడ
2955	ఉ.6.00	సూపర్‌లగ్జరీ	విజయవాడ
3090	ఉ.7.15	అల్ట్రాడీలక్స్	విజయవాడ
3079	ఉ.8.15	అల్ట్రాడీలక్స్	విజయవాడ
3048	ఉ.11.45	అల్ట్రాడీలక్స్	విజయవాడ
2974	సా.4.00	సూపర్‌లగ్జరీ	హైదరాబాద్
3088	రా.9.15	అల్ట్రాడీలక్స్	విజయవాడ
3074	రా.9.30	సూపర్‌లగ్జరీ	విజయవాడ
3055	రా.7.30	అల్ట్రాడీలక్స్	విజయవాడ
2924	రా.7.00	సూపర్‌లగ్జరీ	ఒంగోలు
2983	రా.8.00	సూపర్‌లగ్జరీ	విజయవాడ
3050	రా.8.30	సూపర్‌లగ్జరీ	విజయవాడ
2969	రా.9.00	సూపర్‌లగ్జరీ	విజయవాడ
రాజమండ్రి వైపు వెళ్లే సర్వీసులు			
27068	ఉ.8.15	మెట్రో ఏసీ	రాజమండ్రి
2806	ఉ.8.45	ఆల్ట్రాడీలక్స్	రాజమండ్రి
3105	ఉ.9.45	ఆల్ట్రాడీలక్స్	రాజమండ్రి
3094	ఉ.10.40	ఆల్ట్రాడీలక్స్	రాజమండ్రి
27070	ఉ.11.45	మెట్రో ఏసీ	రాజమండ్రి
3092	మ.12.30	ఆల్ట్రాడీలక్స్	రాజమండ్రి
3107	రా.10.30	ఆల్ట్రాడీలక్స్	రాజమండ్రి
27074	సా.4.45	మెట్రో ఏసీ	రాజమండ్రి
3098	రా.10.30	ఆల్ట్రాడీలక్స్	రాజమండ్రి
2808	రా.10.00	ఆల్ట్రాడీలక్స్	రాజమండ్రి
3077	సా.6.39	ఆల్ట్రాడీలక్స్	భద్రాచలం
36542	సా.4.00	డీలక్స్	భద్రాచలం
కాకినాడ వైపు వెళ్లే సర్వీసులు			
3083	ఉ.7.00	ఆల్ట్రాడీలక్స్	రావులపాలెం
3103	ఉ.9.00	ఆల్ట్రాడీలక్స్	అమలాపురం
3085	ఉ.10.15	ఆల్ట్రాడీలక్స్	రావులపాలెం
27082	ఉ.10.55	మెట్రోఏసీ	కాకినాడ
2862	రా.8.15	ఆల్ట్రాడీలక్స్	ఆర్‌సీపీఎం
3096	రా.9.45	ఆల్ట్రాడీలక్స్	అమలాపురం
3109	రా.10.30	ఆల్ట్రాడీలక్స్	అమలాపురం
2808	రా.11.00	ఆల్ట్రాడీలక్స్	ఆర్‌సీపీఎం
రాజధాని ప్రాంతాలకు వెళ్లే సర్వీసులు			
3355	సా.4.00	అమరావతి ఏసీ	హైదరాబాద్
3363	సా.6.30	గరుడప్లస్ ఏసీ	హైదరాబాద్
2930	రా.7.30	ఇంద్ర ఏసీ	గుంటూరు

విచారణ కేంద్రం : 08942-223188

ప్రజా సంబంధాల అధికారి : 8341092999

డిప్యూటీ సీటీఎం : 9959225605

రోడ్డుపై చెత్తవేస్తే జరిమానా

టెక్కలిటౌన్: మేజర్ పంచాయతీ టెక్కలిలోని దుకాణదారులు, ఇళ్ల సముదాయాల వారు ఈనెల 10 నుంచి రోడ్డుపై చెత్తవేస్తే వెయ్యి రూపాయి జరిమానా విధిస్తామని పంచాయతీ కార్యదర్శి వాణీకుమారి బెహరా తెలిపారు. పారిశుధ్య లోపాన్ని పారద్రోలేందుకు ప్రతిఒక్కరు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. దుకాణదారులే కాకుండా పండ్లబళ్లు, కూరగాయల దుకాణాల వారు కూడా ఎక్కడబడితే అక్కడ చెత్త వేస్తున్నారని, వారు కూడా చెత్తను దూరప్రాంతాలకు తరలించాలన్నారు. లేదంటే వారికి కూడా జరీమానా తప్పదని హెచ్చరించారు.

రోడ్ల విస్తరణతో తీరనున్న ట్రాఫిక్ సమస్య

సంతబొమ్మాళి: మండలంలోని పలు రహదారులకు మహర్దశ పట్టనుంది. సింగిల్ రోడ్డుతో ట్రాఫిక్ కష్టాలు ఎదుర్కొంటున్న వాహనచోదకులకు రోడ్లు విస్తరణ జరుగుతుందన్న ప్రకటన తీపి కబురే. మండలంలో చాలారోడ్లు సింగిల్ రోడ్లుగా ఉండగా వాటిలో ట్రాఫిక్ పెరిగిపోవడంతో నిత్యం వాహనచోదకులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇరుకు రోడ్లలో ఎదురెదురుగా వచ్చే వాహనాలు తప్పించుకునేందుకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఈ నేపథ్యంలో మండలంలోని వడ్డితాండ్ర-డీపీఎన్ రోడ్డు నుంచి రావివలస వరకు రూ.10 కోట్లతో, బోరుభద్ర నుంచి తీరప్రాంత పాతమేఘవరానికి రూ.15 కోట్లతో, తీరప్రాంతం ఉమిలాడ నుంచి జాతీయ రహదారి హరిశ్చంద్రపురం జంక్షన్ వరకు రూ.10 కోట్లతో రోడ్ల విస్తరణకు ప్రతిపాదనలు పంపించారు. మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు రోడ్ల విస్తరణపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడంతో ప్రతిపాదనలు ముందుకు కదులుతున్నాయి. ఇప్పటికే సంతబొమ్మాళి నుంచి కొత్తపేట వరకు రూ.12 కోట్లతో రోడ్డు విస్తరణ పనులు జరుగుతున్నాయి. అలాగే పాలేశ్వరస్వామి ఆలయం నుంచి నౌపడ మూడు రోడ్ల కూడలి వరకు, రెయ్యిపేట నుంచి ఎన్‌హెచ్-16 చాకిపల్లి కొత్తూరు వరకు రోడ్డు విస్తరణకు నిధులు మంజూరయ్యాయి. నిత్యం వాహనదారులతో కిటకిటలాడే ఈ రహదారులు విస్తరణ పూర్తయితే అటు టెక్కలికి, ఇటు నరసన్నపేట, కోటబొమ్మాళి ప్రాంతాలకు ఈ ప్రాంత ప్రయాణికులు వేగంగా చేరుకునే అవకాశముంటుంది. దీనికితోడు ట్రాఫిక్ ఇబ్బందులు తొలగుతాయి. ఈ రోడ్ల విస్తరణ యుద్ధప్రాతిపదికన పూర్తిచేయడానికి ఇప్పటికే మంత్రి అచ్చెన్నాయుడు ఆర్‌అండ్‌బీ అధికారులతో సమీక్షలు జరిపారు. ఈ రోడ్లు శతశాతం విస్తరణ పూర్తయితే మండలంలో రవాణా సౌకర్యాలు గణనీయంగా మెరుగుపడతాయి.


విస్తరణ జరగనున్న బోరుభద్ర రహదారి

పాఠశాలల్లో ఆటల సందడి


ఖోఖో ఆడుతున్న విద్యార్థులు

టెక్కలిటౌన్: పంద్రాగస్టు సందర్భంగా మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలల్లో క్రీడా సందడి నెలకొంది. ప్రతి ఏడాది విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహిస్తున్నారు. ఈనెల 12 నుంచి పాఠశాలలకు వరుస సెలవులు కావడంతో ముందుగానే ఆటలు ప్రారంభించారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థుకు స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలే ప్రధానం కావడంతో విద్యార్థులు కూడా క్రీడల్లో ఆసక్తిగా పాల్గొంటున్నారు. ప్రతి పాఠశాలలో ఆటల హడావుడి నెలకొంది.

200 మందికి వైద్య పరీక్షలు

వాండ్రాడ(కోటబొమ్మాళి): జెమ్స్ ఆధ్వర్యంలో వాండ్రాడలో మంగళవారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరంలో 200 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. రోగులకు అవసరమైన మందులు ఉచితంగా పంపిణీ చేశారు. శస్త్రచికిత్సలకు అవసరమైన వారిని జెమ్స్ ఆసుపత్రికి రిఫర్ చేసినట్లు క్యాంపు కో-ఆర్డినేటర్ అప్పన్న, చిన్నారావు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామపెద్ద చల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ ఇటువంటి వైద్య శిబిరాలను గ్రామాల్లో ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఆలయాలకు భక్తుల తాకిడి


అగస్తేశ్వర ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న భక్తులు

నందిగాం: మండలంలోని పలు ఆలయాల్లో మంగళవారం భక్తుల తాకిడి కనిపించింది. మకరరాశి, శ్రవణం నక్షత్రంతో సోమవారం రాత్రి పాక్షిక చంద్రగ్రహణం పడడంతో ఆయా రాశి, నక్షత్రాల జాతకదార్లు గ్రహణదోష నివారణార్థం ఆలయాలను దర్శించుకొని అభిషేకాలు జరిపారు. నందిగాం, పెంటూరు, పెద్దతామరాపల్లి, కాపుతెంబూరు, కవిటిఅగ్రహారం, నర్సిపురం, హరిదాసుపురం తదితర గ్రామాల్లోని శివాలయాలకు భక్తులు ఉదయానే తరలివెళ్లి పూజలు చేశారు.

'బూత్ కమిటీల బలోపేతానికి కృషి'

నందిగాం: వైసీపీ బూత్ కమిటీల బలోపేతానికి కృషిచేద్దామని మండల కమిటీ తీర్మానించింది. మంగళవారం నందిగాం వైసీపీ కార్యాలయంలో మండల కన్వీనర్ బొమ్మాళి లక్ష్మీనారాయణ అధ్యక్షతన కమిటీ సమావేశమైంది. ఈ సందర్భంగా సభ్యులు మాట్లాడుతూ బూత్ కమిటీల ద్వారా పార్టీ అధినేత జగన్ రూపొందించిన నవరత్నాలపై ఇంటింటా ప్రచారం జరిపేందుకు ప్రణాళికలు చేయాలని తీర్మానించారు. సమావేశంలో యర్ర చక్రవర్తి, ఎన్.శ్రీరామమూర్తి, ఎం.సంజీవరావు, జె.జయరాం, పి.సత్యం, బి.మధు, టి.రాజు తదితరులు పాల్గొన్నారు.

'ప్రతి కాలువ పరిశుభ్రంగా ఉండాలి'

నడసంద్ర(మెళియాపుట్టి): ప్రతి కాలువ పరిశుభ్రంగా ఉండాలని ఎంపీడీవో ఎన్.రమేష్‌నాయుడు అన్నారు. మంగళవారం ఆయన నడసంద్రలో పారిశుధ్య పనులను పరిశీలించారు. వసుంధర, నడసంద్రకు మధ్యలో కాలువల్లో మురుగునీటి నిల్వ ఉంటోందని, వీటిని పరిశుభ్రం చేయాల్సిన బాధ్యత సర్పంచ్‌లు, కార్యదర్శులపై ఉందని చెప్పారు. నీరు నిల్వవుంటే దోమలు పెరుగుతాయని, అందువల్ల వాటిని శుభ్రం చేయాలన్నారు. పారిశుధ్య పనులకు నిధుల కొరత లేదని, సర్పంచ్‌లు పనులు చేసుకొని వినియోగించుకోవచ్చునని తెలిపారు. ఆయన వెంట ఈవోపీఆర్‌డీ ప్రసాద్‌పండా, కార్యదర్శి శివాజీ తదితరులు ఉన్నారు.

ఎట్టకేలకు మురుగు తొలగింపు

టెక్కలిటౌన్: స్థానిక వెంకటేశ్వర కాలనీలో ఓ ఇంటి ఖాళీ స్థలంలో నిల్వ ఉన్న మురుగునీటిని పంచాయతీ యంత్రాంగం మంగళవారం తొలగించింది. ఈనెల 7న 'ఆంధ్రజ్యోతి'లో 'మంత్రి ఆదేశలు బేఖాతర్' శీర్షికన కథనం ప్రచురితం కావడంతో స్పందించిన పంచాయతీ కార్యదర్శి వాణీకుమారి బెహరా పారిశుధ్య కార్మికులతో మురుగునీటిని తొలగించే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ స్థలాన్ని ఎత్తుచేయకపోతే ప్రభుత్వ స్థలంగా నోటీసు బోర్డు పెడతామని ఆమె తెలిపారు.


వెంకటేశ్వర కాలనీలో రోడ్డుపక్కన మురుగునీరు తొలగించిన అనంతరం పరిస్థితి

వ్యక్తిపై కత్తితో దాడి


గాయపడిన రవికుమార్

నందిగాం: స్థానిక బజారు ఆవరణలో మంగళవారం రాత్రి కత్తితో చేసిన దాడిలో ఓ వ్యక్తికి గాయాలయ్యాయి. సుభద్రాపురం గ్రామానికి చెందిన యర్రా రవికుమార్, బోనెల హరీష్ బైక్‌పై వస్తుండగా నందిగాం ఎస్సీ కాలనీకి చెందిన రౌడీ షీటర్ మదనగౌడో కూడా బైక్‌పై అక్కడకు వెళ్లాడు. బైక్‌లు ఆపిన విషయమై వారి మధ్య మాటల యుద్ధం జరిగి అది చివరకు కత్తితో దాడి చేసే వరకూ వెళ్లింది. రవికుమార్ ఎడమ చంక దిగువ భాగంలో మదన్ కత్తితో పొడిచి గాయపర్చాడు. వెంటనే రవిని చికిత్స నిమిత్తం నందిగాం 108 వాహనంలో టెక్కలి ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఈ సంఘటనలో హరీష్‌కు కూడా స్వల్ప గాయాలయ్యాయి. దాడి విషయమై స్థానిక పోలీస్ స్టేషన్ రైటర్‌ను ప్రశ్నించగా దాడి జరిగినట్లు సమాచారం అందిందిగానీ ఎవరూ ఫిర్యాదు చేయలేదన్నారు. ఫిర్యాదు అందితే కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడతామని చెప్పారు.

'మాన్సాస్' బోర్డులతో రైతుల్లో ఆందోళన

ఎల్.ఎన్.పేట: మండలంలోని కొన్ని పొలాల్లో విజయనగరానికి చెందిన మాన్సాస్ సంస్థ హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయడంతో రైతుల్లో ఆందోళన మొదలైంది. ఎల్.ఎన్.పేటకు చెందిన కొంతమంది రైతులు మిరియాపల్లి రెవెన్యూ పరిధిలోని భూములను సాగుచేసుకుంటున్నారు. చాలాకాలంగా ఈ భూములు వారి ఆధీనంలోనే ఉన్నాయి. అయితే సర్వే నెంబరు 80బై1 నుంచి 80బై9-1 వరకు సుమారు ఎనిమిది ఎకరాల భూమి మాన్సాస్‌కు చెందినట్లుగా బోర్డులపై రాసి ఉంది. దీంతో ఆ పొలాలు సాగుచేస్తున్న రైతుల్లో ఆందోళన నెలకొంది. ఈ భూములను మూడు తరాల నుంచి సాగుచేస్తున్నామని రైతులు కె.దాలయ్య, వై.సూరప్పడు, సిమ్మయ్య, తదితరులు చెబుతున్నారు. ఇన్నేళ్లుగా ఎవరూ ఈ భూములపై ఎలాంటి అభ్యంతరం పెట్టలేదని చెప్పారు. పట్టాదార్ పాసుపుస్తకాలు, టైటిల్ డీడ్స్, అడంగల్ అన్నీ తమ పేరునే ఉన్నాయని, రెవెన్యూ రికార్డులన్నీ రైతుల పేరు మీదనే ఉన్నందున ఈ భూములకు సంబంధించిన సర్వ హక్కులు తమకే చెందతాయని రైతులు అంటున్నారు. హెచ్చరిక బోర్డులు పెట్టిన వారిని అడిగితే మాన్సాస్ సంస్థను సంప్రదించాలని సూచించారు.


మాన్సాస్ సంస్థ ఏర్పాటు చేసిన బోర్డు

ప్రతి చిన్నారికి ఎంఆర్ వ్యాక్సిన్

మెట్టూరు(కొత్తూరు): గ్రామాల్లో ఎంఆర్ వ్యాక్సిన్ ప్రతి చిన్నారికి వేసేలా చర్యలు తీసుకుంటున్నామని వైద్య సిబ్బంది బుచ్చిబాబు తెలిపారు. మంగళవారం మెట్టూరు, కొత్తూరు ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు ఎంఆర్ టీకా వేసి మాట్లాడారు. తొమ్మిది నెలల నుంచి 15 ఏళ్లలోపు పిల్లలకు ఈ వ్యాక్సిన్ వేస్తున్నట్టు చెప్పారు. ఈ టీకాలను వేయించేందుకు తల్లిదండ్రులు సహకరించాలని కోరారు. ఆయన వెంట రామకృష్ణ, విజయలక్ష్మి తదితరులు ఉన్నారు.

'చంద్రన్న బీమాను సద్వినియోగం చేసుకోండి'

ఓంద్రుజోల(కొత్తూరు): పేద ప్రజలకు అండగా నిలిచేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన చంద్రన్న బీమా పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని మండల పరిషత్ ఉపాధ్యక్షుడు బైరాగినాయుడు అన్నారు. ఓంద్రుజోలలో ఇటీవల అవలంగి రామజోగులు మృతి చెందడంతో ఆయన కుటుంబానికి మంజూరైన చంద్రన్న బీమా చెక్కు రూ.5 వేలు అందజేశారు. ఈ కార్యక్రమంలో నిమ్మగెడ్డ కృష్ణ, బీమామిత్ర చిన్నమ్మి, సీసీ చిన్నారావు తదితరులు పాల్గొన్నారు.


బీమా చెక్కును అందజేస్తున్న దృశ్యం

'ఫిజియోథెరపీతో ఆరోగ్యం మెరుగు'

ఎల్.ఎన్.పేట: ఫిజియోథెరపీతో వికలాంగుల ఆరోగ్యం మెరుగుపడుతుందని ఫిజియోథెరపిస్ట్ ఎన్.శోభారాణి తెలిపారు. మంగళవారం ఆమో భవిత భవనంలో 12 మందికి ఫిజియోథెరపీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నిరంతరం ఫిజియోథెరపీ చేయడం వలన వ్యాధి తగ్గుముఖం పట్టడమే కాకుండా వారి కృత్యాలు స్వతహాగా నిర్వర్తించుకుంటారని చెప్పారు. ఈమె వెంట ఐ.ఇ.ఆర్.టి. ఉపాధ్యాయులు ఎస్.సురేష్‌కుమార్, కె.వెంకటలక్ష్మి ఉన్నారు.

11న కార్పొరేషన్ రుణాలకు ఇంటర్వ్యూలు

టెక్కలి: వివిధ కార్పొరేషన్ రుణాలకు లబ్ధిదారుల ఎంపికకు ఈ నెల 11న ఉదయం 10 గంటలకు మండల పరిషత్ కార్యాలయంలో ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో వై.రవీంద్రకుమార్ తెలిపారు. మంగళవారం ఆయన స్థానిక విలేఖర్లతో మాట్లాడుతూ ఈ ఆర్థిక సంవత్సరంలో బీసీ కార్పొరేషన్ ద్వారా రుణ లక్ష్యం 206 కాగా 1,213 దరఖాస్తులు వచ్చాయని చెప్పారు. అలాగే ఎస్సీ కార్పొరేషన్‌కు సంబంధించి 56 లక్ష్యం కాగా 455, ట్రైకార్‌కు సంబంధించి 12 లక్ష్యం కాగా 78, కాపు కార్పొరేషన్‌కు సంబంధించి 20 లక్ష్యం కాగా 43, క్రిష్టియన్ మైనార్టీకి రెండు లక్ష్యం కాగా, నాలుగు దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. దరఖాస్తుదారులంతా అన్ని ధ్రువీకరణ పత్రాలతో హాజరుకావాలని సూచించారు.

తవ్వారు... వదిలేశారు

పాలవలస(నందిగాం): సుభద్రాపురం ఎత్తిపోతల పథకంనకు సంబంధించి పైపులైన్ల నిమిత్తం గోతులు తవ్వి వదిలేయడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పథకం ఏర్పాటులో భాగంగా నరేంద్రపురం పంచాయతీ పాలసవల గ్రామ పరిధిలోని పొలాల్లో పైపులు ఏర్పర్చేందుకు ఇటీవలే జేసీబీతో తవ్వకాలు చేపట్టారు. అయితే పనులు పూర్తయిన వెంటనే వాటిని సంబంధిత కాంట్రాక్టర్ పూడ్చలేదు. ప్రస్తుతం వ్యవసాయ పనులు సాగుతుండడంతో ఈ గోతులు రైతుల రాకపోకలకు ఆటంకంగా మారాయి. దీనికితోడు తవ్విన వాటిలో నీరు చేరి దమ్ము చేసేందుకు వాహనాలు కూడా వెళ్లడం లేదని రైతులు వాపోయారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి సంబంధిత కాంట్రాక్టర్‌తో గోతులు పూడ్పించి ఇబ్బందులు తొలగించాలని రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు.


ఎత్తిపోతల పథకం తవ్వకాలతో నిలిచిన నీరు

టెక్కలిలో చిరుజల్లులు


చినుకులకు గొడుగులతో కళాశాలకు వెళ్తున్న విద్యార్థులు

టెక్కలి: అల్పపీడన ప్రభావంతో టెక్కలిలో మంగళవారం వేకువజాము నుంచి చిరుజల్లులు కురిశాయి. సంతబొమ్మాళి 17.4 మిల్లీ మీటర్లు, ఇచ్ఛాపురంలో 7.4, కవిటిలో 5.2, వజ్రపుకొత్తూరులో 4.2, టెక్కలిలో 1.2 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. ఈ చిరుజల్లులు రైతాంగానికి కొంతమేర ఉపశమనం కలిగించాయి.

'ఒకే టీకాతో రెండు వ్యాధులు దూరం'


విద్యార్థులకు టీకాలు వేస్తున్న దృశ్యం

టెక్కలి: తట్టు, రుబెల్లా వ్యాక్సినేషన్‌ను మంగళవారం నౌపడఆర్ ఎస్ ఎట్ తలగాం, రావివలస పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు ఎం.జగన్నాథరావు, బి.మాధురి నేతృత్వంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఒకే టీకాతో పిల్లలను తట్టు, రుబెల్లా వ్యాధుల నుంచి దూరం చేయవచ్చునని చెప్పారు. ప్రతి విద్యార్థికీ ఈ టీకా తప్పనిసరిగా వేయాల్సిన అవసరం ఉందని అన్నారు. అలాగే రావివలస సర్పంచ్ బడే జగదీష్, పీహెచ్‌సీ సిబ్బంది సిహెచ్.ధనలక్ష్మి, ఎన్.అనీల్‌కుమార్, పద్మనాభరావు, అలివేణి, నారాయణమూర్తి, భాస్కరరావు, మోహిని, త్రినాథరావు, కమలకుమారి, నౌపడఆర్ఎస్ ఎట్ తలగాంలో వైద్య సిబ్బంది సుమతి, నిర్మల, అమ్మాయమ్మ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రేపు విద్యా సంస్థల బంద్


విద్యా సంస్థల బంద్ గోడపత్రికను ఆవిష్కరిస్తున్న దృశ్యం

టెక్కలి: విద్యారంగ సమస్యల పరిష్కారానికి ఈనెల 10న విద్యార్థి సంఘాల ఐక్య కార్యాచరణ సమితి ఆధ్వర్యంలో విద్యా సంస్థల బంద్ పాటించనున్నట్లు పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు దుక్క ధనుంజయ, ఏఐఎస్ఎఫ్ నాయకుడు యుగంధర్ తెలిపారు. మంగళవారం వారు టెక్కలిలో బంద్ గోడపత్రికను ఆవిష్కరించి మాట్లాడారు. విద్యా రంగాన్ని ప్రభుత్వం కార్పొరేట్ శక్తుల చేతుల్లో పెట్టిందని, బడ్జెట్‌లో విద్యారంగానికి నిధుల కేటాయింపు తగ్గించారని అన్నారు. గుర్తింపులేని ప్రైమరీ పాఠశాలలు మూసివేయాలని, ప్రైవేట్ విద్యాలయాల్లో ఫీజుల నియంత్రణ చట్టం తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో కృష్ణ, జయరాం, మనోజ్, సింహాచలం తదితరులు పాల్గొన్నారు.

తప్పుడు ప్రచారం చేస్తే సోషల్ మీడియాపైనా చర్యలు

● **మేజిస్ట్రేట్ ఖాసిం సాహెబ్**

కోటబొమ్మాళి: తప్పుడు ప్రచారం చేస్తే సోషల్ మీడియాపైనా చర్యలు తీవ్రంగా ఉంటాయని స్థానిక మున్సిఫ్ మేజిస్ట్రేట్ సివిల్ జడ్జి కోర్టు మెజిస్ట్రేట్ షేఖ్‌మీరా ఖాసిం సాహెబ్ చెప్పారు. చైనా వస్తువులు అమ్మినవారికి రూ.2,500, కొనుగోలు చేసినవారికి రూ.1,500 జరీమానా విధిస్తున్నట్లు కోటబొమ్మాళి మున్సిఫ్ మెజిస్ట్రేట్ కోర్టు సంచలన తీర్పు ఇచ్చినట్లు మంగళవారం సోషల్ మీడియాలో వచ్చిన సమాచారం సరికాదని చెప్పారు. దీన్ని తాను తీవ్రంగా ఖండిస్తున్నానని తెలిపారు. ఇటువంటి తప్పుడు సమాచారాన్ని మీడియాలో ప్రచురించినా, ప్రచారం చేసినా అటువంటి సంస్థలపై కూడా చర్యలు తీవ్రంగా ఉంటాయని స్పష్టం చేశారు. ఇది మంచిపద్ధతికాదని, న్యాయస్థానాలతోనే ఆటలాడుకోవాలనుకోవడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. తాను ఇటువంటి వాటిపై ఏమాత్రం తీర్పునివ్వలేదని, అనవసరంగా వాట్సప్‌లో ఇటువంటి ప్రచారాలు చేయడం సరికాదన్నారు. ఆయన వెంట స్థానిక బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎండ వెంకట్రావు, మాజీ అధ్యక్షుడు లఖినేని శ్రీనివాసులు తదితరులు ఉన్నారు.


విలేఖరులతో మాట్లాడుతున్న మేజిస్ట్రేట్ ఖాసిం సాహెబ్

ప్రమాద సూచికలకు తప్పని ప్రమాదం

హరిశ్చంద్రపురంకూడలి(కోటబొమ్మాళి): రోడ్డు ప్రమాదాల నివారణ కోసం మండలంలో పలు కూడళ్లలో పోలీసులు పాత ఆటోలను ప్రమాద సూచికలుగా ఏర్పాటుచేశారు. అయితే వాటికీ ప్రమాదాలు తప్పడం లేదు. హరిశ్చంద్రపురం జంక్షన్ వద్ద ఏర్పాటుచేసిన ప్రమాద సూచికను ఇటీవల ఓ వాహనం ఢీకొట్టడంతో అది రోడ్డు సెంటర్‌పైకి తుళ్లిపడింది. కొంతమంది ఆటోడ్రైవర్లు దానిని గమనించి పోలీసులకు సమాచారం ఇవ్వడంతో ఆటోడ్రైవర్లు, పోలీసులు దాన్ని మళ్లీ యథాస్థానానికి మార్చారు. ఇటువంటి సంఘటనలు తరచూ జరుగుతునే ఉన్నారు. పోలీసులు ఎన్ని ప్రయోగాలు చేసినా జాతీయ రహదారిలో ప్రమాదాలు మాత్రం రోజురోజుకు పెరిగిపోతున్నాయని, ఎటువంటి బోర్డులు, ప్రమాద సూచికలు వాటిని ఆపలేకపోతున్నాయని, పోలీస్ ప్రయోగాలు బెడిసికొడుతున్నాయని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. రోడ్డుకు ఇరువైపులా గుబురుగా పెరుగుతున్న చెట్లు, పిచ్చిమొక్కలను తొలగించాలని, గ్రామీణ ప్రాంతాల నుంచి జాతీయ రహదారి సెంటర్‌కు వచ్చేవరకు ఇరువైపులా ఏమి వస్తున్నాయో తెలియని పరిస్థితిలో చెట్లు కొమ్మలు రోడ్డుపైకి గుబురుగా పెరగడం వలన ప్రమాదాలకు కారణమవుతున్నామని, వీటి తొలగింపులో కూడా చొరవ చూపాలని కోరుతున్నారు. అలాచేస్తే కొంతవరకైనా ప్రమాదాలను నివారించగలమని అంటున్నారు.


హరిశ్చంద్రపురం జంక్షన్ వద్ద రోడ్డుపైకి వచ్చేసిన ప్రమాద సూచిక ఆటో(ఫైల్)

ప్రశాంతంగా కార్పొరేషన్ రుణాల ఇంటర్వ్యూలు

నందిగాం: మండలానికి 2017-18 ఆర్థిక సంవత్సరానికి వివిధ కార్పొరేషన్ల ద్వారా రుణాలు అందించేందుకు మంగళవారం ఇంటర్వ్యూలు నిర్వహించారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో పి.రాంబాబు ఆధ్వర్యంలో స్క్రీనింగ్ కమిటీ సభ్యులైన ఎంపీపీ యర్ర విశ్వశాంతిచక్రవర్తి, ఎంపీటీసీ సభ్యులు కె.జగదీశ్వరరావు, ఎస్.జానకిరాం, సర్పంచ్‌లు ఎం.సింహాచలం, ఎన్.తిరుపతిరావు, ఎ.సుభద్ర, టి.హేమసుందరరావు నేతృత్వంలో దరఖాస్తులు పరిశీలించారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, కాపు కార్పొరేషన్ రుణాలకు సంబంధించి మొత్తం 1,431 దరఖాస్తులందగా 1,060 మంది ఇంటర్వ్యూకు హాజరయ్యారు. కార్పొరేషన్లు, బ్యాంకుల వారీగా కౌంటర్లు ఏర్పాటు చేసి కార్యదర్శులు, ఉపాధి సిబ్బందితో పరిశీలన చేయించారు. ఈ కార్యక్రమంలో బీసీ, ఎస్సీ కార్పొరేషన్ ఏఈవోలు, నందిగాం, పెద్ద తామరాపల్లి, పూండి బ్యాంకు అధికారులు పాల్గొన్నారు.


దరఖాస్తుల్ని పరిశీలిస్తున్న స్క్రీనింగ్ కమిటీ సభ్యులు

'గర్భిణులకు నాణ్యమైన పౌష్టికాహారం అందించాలి'

మరువాడ(సంతబొమ్మాళి): అంగన్‌వాడీ కేంద్రాల్లో నాణ్యమైన పౌష్టికాహారం అందించాలని సంతబొమ్మాళి మండల ఉపాధ్యక్షుడు సూరాడ భీమారావు అన్నారు. మంగళవారం నౌపడ సెక్టార్ పరిధిలోని అంగన్‌వాడీ కార్యకర్త మరువాడలో తల్లిపాల వారోత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా గర్భిణులు, బాలింతలకు పౌష్టికాహారం అందించాలన్న లక్ష్యంతో ప్రభుత్వం కోట్లాది రూపాయలు ఖర్చుపెడుతోందన్నారు. అన్న అమృతహస్తం పథకం ద్వారా గుడ్డు, పాలతో పాటు ఆకుకూరలతో కూడిన ఆహారాన్ని అందిస్తున్నామన్నారు. నౌపడ సెక్టార్ ఐసీడీఎస్ సూపర్‌వైజర్ జలజాక్షి మాట్లాడుతూ తల్లిపాలు బిడ్డకు ఎంతో ఔషధమని, వాటిలో ఎన్నో పోషకాలు ఉంటాయన్నారు. తల్లిపాల ఆవశ్యకతపై అంగన్‌వాడీల ద్వారా గర్భిణులకు అవగాహన కల్పిస్తున్నామని చెప్పారు. ఈ సమావేశంలో అంగన్‌వాడీ కార్యకర్తలు సమత, జయకుమారి, పద్మ, సిబ్బంది పాల్గొన్నారు.


జ్యోతి ప్రజ్వలన చేస్తున్న దృశ్యం

ముమ్మరంగా పారిశుధ్య పనులు

గొల్లూరు(నందిగాం): నందిగాం మండలం గొల్లూరు పంచాయతీలో ప్రత్యేక డ్రైవ్‌లో భాగంగా పారిశుధ్య మంగళవారం చేపట్టారు. సర్పంచ్ ముదిలి సింహాచలం, కార్యదర్శి కె.అనీల్‌ప్రభాస్ నేతృత్వంలో పారిశుధ్య కార్మికులతో డ్రైనేజీల శుభ్రతతో పాటు క్లోరినేషన్, దోమల నివారణ మందు పిచికారీ, రహదారికి ఇరువైపులా జంగిల్‌క్లియరెన్స్ వంటి కార్యక్రమాలు చేపట్టారు. శనివారం వరకు ఈ కార్యక్రమం నిర్వహించనున్నారు. అలాగే నందిగాం, సుభద్రాపురం పంచాయతీల్లో కూడా పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టారు.

గొల్లూరులో పూడిక తీస్తున్న సిబ్బంది



టెక్కలిలో సినిమాలు

సుదర్శన్	: గౌతమ్‌నంద
భవాని	: ఫిదా

కోటబొమ్మాళిలో..

శివకృష్ణ	: నక్షత్రం
అనుపమ	: గౌతమ్‌నంద